బుధవారం
17•1•2018
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 220
• పేజీలు : 16 + (20/16) + 8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

భూ రికార్డుల విప్లవం

మార్చి 11న ఒకే రోజు పాస్‌పుస్తకాల పంపిణీ.. కోర్ బ్యాంకింగ్ తరహాలో భూ క్రయవిక్రయాలు

మార్చి 12 నుంచి అమలులోకి కొత్త విధానం.. సాదాబైనామాల దరఖాస్తుల స్వీకరణ ఉండదు

బ్యాంకు రుణాల కోసం పాస్‌పుస్తకాల తనఖాకు చెల్లుచీటీ

పంట పెట్టుబడి పథకాన్ని ప్రధాని ప్రశంసించారు.. 2020కల్లా కోటి ఎకరాలకు సాగునీరిస్తాం

ఫిబ్రవరి చివరి నుంచి జిల్లాకు ఒకే రెవెన్యూ కోర్టు.. అసైన్డ్ భూములపై మానవీయకోణంలో పరిశీలన

ఎస్సీ, ఎస్టీ కుటుంబాల స్థితిగతుల కంప్యూటరీకరణ

గ్రామాల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు.. గ్రామం స్థాయిని బట్టి నిధుల కేటాయింపు

స్థానిక తక్షణ అవసరాలకు జిల్లా పరిమాణాన్ని బట్టి.. కోటి, కోటిన్నర చొప్పున జిల్లా కలెక్టర్లకు నిధులు



మంగళవారం ప్రగతిభవన్‌లో జరిగిన కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

రాష్ట్రంలో మరో 4 వేల గ్రామ పంచాయతీలు!

లిటిగేషన్లకు తావులేకుండా ఏర్పాటుచేస్తాం

బిల్లులో పంచాయతీ ఎన్నికల విధివిధానాలు

బిల్లు ఆమోదానికి ఫిబ్రవరి మొదటివారంలో అసెంబ్లీ ప్రత్యేక భేటీ

ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు!

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

మార్చి 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించిన రాష్ట్ర ప్రభుత్వం, సవరించిన రికార్డుల మేరకు రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందించేందుకు రంగం సిద్ధంచేసింది. మార్చి 11వ తేదీన ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు అందించాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బ్యాంకులు రైతులకు రుణాలిచ్చేందుకు ఇకపై పట్టాదార్ పాస్‌పుస్తకాలు తనఖా పెట్టుకోరాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పలు కార్యక్రమాలు, ఇటీవల పూర్తయిన భూ రికార్డుల ప్రక్షాళన, పంచాయతీరాజ్ కొత్త చట్టం, పంచాయతీలకు ఎన్నికలు తదితరాలపై మంగళవారం ప్రగతిభవన్‌లో ఏర్పాటుచేసిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. పట్టుబట్టి పనిచేస్తే పరిశుభ్రమైన, అభివృద్ధికరమైన గ్రామీణ తెలంగాణను సాధించుకోగలమని సీఎం ఉద్బోధించారు. అసాధారణమైన పనులుచేసే శక్తియుక్తులు, దేన్నైనా సాధించే పట్టుదల రాష్ట్రానికి ఉందన్న సీఎం.. ఒకే రోజులో సమగ్ర కుటుంబ సర్వే, తక్కువకాలంలో కరంటు కష్టాలను అధిగమించడం, తాగునీటి సమస్యకు పరిష్కారం కనుగొనడంవంటి కార్యక్రమాలను ఉదహరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా చేపడుతున్న పంటల పెట్టుబడి పథకాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్న సీఎం.. సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షమా? పరోక్షమా? అనే విషయంలో సమాలోచనలు చేస్తున్నట్టు చెప్పారు. కొత్త పంచాయతీరాజ్

› మిగతా 2వ పేజీలో



దక్షిణ కొరియా పర్యటనలో ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ కార్పొరేషన్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు నామ్ గుహ్నెతో మంత్రి కేటీఆర్. చిత్రంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్, పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ కూడా ఉన్నారు.

పెట్టుబడులతో తెలంగాణకు రండి

- దక్షిణకొరియా సంస్థలకు మంత్రి కేటీఆర్ ఆహ్వానం
- టెక్స్‌టైల్, ఆటోమొబైల్ పరిశ్రమల సీఈవోలు, చైర్మన్లతో భేటీ
- వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు హ్యోసంగ్‌కు విజ్ఞప్తి
- ఆటోమొబైల్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని 'హ్యుందాయ్'ని కోరిన మంత్రి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:


తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక అనుకూల విధానాలను అనుసరిస్తున్నందున వివిధ రంగాలకు చెందిన సంస్థలు పెట్టుబడులకు ముందుకురావాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు దక్షిణకొరియా కంపెనీలను కోరారు. మంత్రి నేతృత్వంలోని ప్రతినిధిబృందం సోమ, మంగళవారాల్లో దక్షిణకొరియాలోని పలు ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో సమావేశమయింది. రాష్ట్రంలోని వనరులు, నూతన పారిశ్రామిక విధానం గురించి మంత్రి వివరించి.. తమ రాష్ట్రంలో వ్యాపారాలకు, పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఫార్మా, ఐటీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ కార్పొరేషన్

› మిగతా 3వ పేజీలో



పెట్రో మంటలు

రికార్డుస్థాయికి డీజిల్ రేటు.. మూడేండ్ల గరిష్ఠానికి పెట్రోల్ ధర 13



నన్ను చంపాలని చూస్తున్నారు!

రాజస్థాన్, గుజరాత్ పోలీసులు నన్ను టార్గెట్ చేశారు

మీడియా సమావేశంలో కంటనీరు పెట్టుకున్న వీహెచ్‌పీ నేత తొగాడియా 5

హజ్ సబ్సిడీ రద్దు

కేంద్రం సంచలన నిర్ణయం ▪ సుప్రీంకోర్టు తీర్పు మేరకే ఈ నిర్ణయం: కేంద్ర మంత్రి నఖ్వీ



తెలంగాణలో నాలుగున్నర వేల మంది హజ్ యాత్రికులపై ప్రభావం!



మిగతా సబ్సిడీలు ఇలాగే రద్దు చేస్తారా?

కేంద్రానికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్న

న్యూఢిల్లీ, జనవరి 16:

ప్రతి ఏడాది ముస్లింలు జరిపే పవిత్ర హజ్‌యాత్రకు ఇస్తున్న సబ్సిడీని రద్దు చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాది హజ్ వెళ్లే యాత్రికులు ప్రభుత్వ సబ్సిడీ లేకుండా సొంత చార్జీలపైనే వెళ్లాల్సి ఉంటుంది. మైనారిటీలకు సాధికారత కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ తెలిపారు. హజ్ యాత్రికులకిచ్చే సబ్సిడీని రద్దు చేయడం ద్వారా ప్రభుత్వానికి రూ.700 కోట్లు ఆదా అవుతుందని, ఆ డబ్బును మైనారిటీ వర్గాలకు చెందిన బాలికల విద్యకు ఉపయోగిస్తామని చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఏడాది 1.75 లక్షల మంది ముస్లింలు భారత్ నుంచి హజ్ వెళ్లనున్నారని చెప్పారు. సౌదీ అరేబియాకు ముస్లింలు జరిపే హజ్ యాత్ర కోసం ప్రభుత్వం గత ఏడాది రూ.250 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రభుత్వం హజ్ యాత్రకిస్తున్న సబ్సిడీని రద్దు చేయాలని సుప్రీంకోర్టు 2012లో ఇచ్చిన ఆదేశాల మేరకే సబ్సిడీరద్దు నిర్ణయం తీసుకున్నామని మంత్రి చెప్పారు. హజ్ సబ్సిడీని క్రమంగా తగ్గిస్తూ, 2022 నాటికి పూర్తిగా రద్దుచేయాలని సుప్రీంకోర్టు తన తీర్పులో సూచించింది. హజ్ సబ్సిడీని రద్దుచేయాలని బీజేపీ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. సబ్సిడీ రద్దు వల్ల పేద ముస్లింలకు హజ్ యాత్ర భారంగా మారుతుంది కదా అన్న ప్రశ్నకు మంత్రి నఖ్వీ బదులిస్తూ.. యాత్ర

› మిగతా 6వ పేజీలో



ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో మంగళవారం రాత్రి నాగోబా మహాపూజలకు ముందు పుట్టవద్ద పూజలు నిర్వహించి ప్రణమిల్లుతున్న మెస్రం వంశీయులు 14



మంగళవారం ప్రగతిభవన్‌లో జిల్లా కలెక్టర్లతో సమావేశమైన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, టీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావు, మంత్రులు లక్ష్మారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్, పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, జోగు రామన్న, జగదీశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సీఎస్ ఎస్పీసింగ్ తదితరులు

భూ రికార్డుల విప్లవం

మొదటిపేజీ తరువాయి...

చట్టాన్ని ఆమోదించుకునేందుకు ఫిబ్రవరి మొదటివారంలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తున్నట్టుతెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే..

ప్రతి గ్రామానికి నోడల్ అధికారి

'పాస్‌పుస్తకాల పంపిణీ పద్ధతి ప్రకారం జరుగడానికి ప్రతి గ్రామానికి నోడల్ అధికారిని నియమించాలి. పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదలచేస్తుంది. ప్రతి గ్రామానికి ఆ గ్రామ రైతుల పాస్ పుస్తకాలు ఒక రోజు ముందు లేదా అదేరోజు ఉదయానికి చేర్చాలి. ఇందుకు ప్రతి గ్రామానికి ప్రత్యేక వాహనం ఏర్పాటుచేయాలి. పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి చైర్మన్, వైస్ చైర్మన్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, మండలాధ్యక్షులతోపాటు అన్నిస్థాయిల ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లను భాగస్వాములను చేయాలి' అని సీఎం చెప్పారు.

ఫిబ్రవరి చివరి నుంచి జిల్లా మొత్తానికి ఒకే రెవెన్యూ కోర్టు

'భూరికార్డుల ప్రక్షాళనలో 93% భూమి, 92% ఖాతాలు వివాదరహితమైనవని తేలింది. ఇక మిగిలింది చాలా తక్కువ. ఫిబ్రవరి చివరికల్లా ఆర్డీవో, జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు నిర్వహించే రెవెన్యూ కోర్టుల స్థానంలో జిల్లా మొత్తానికి ఒకే ఒక రెవెన్యూ కోర్టు ఉండాలి. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో మార్చి 12నుంచి విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. ఇంతవరకు ఈ దిశగా జరిగినదంతా స్థిరపడాలి. ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ల శాఖ ఉండాల్సిన అవసరం లేదు. మొత్తం రాష్ట్రంలో రోజువారీగా జరిగే రిజిస్ట్రేషన్లు రెండున్నర వేల నుంచి నాలుగు వేల వరకు ఉంటాయి. ఇందులో 60% పట్టణ ప్రాంతాల్లో, 40% గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. ఇక ముందు ఇప్పుడున్న 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా 443 మండల కార్యాలయాలు కూడా రిజిస్ట్రేషన్ వ్యవహారాలు చూస్తుంటాయి. మొత్తం 584 మండలాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలుంటాయి. రిజిస్ట్రేషన్ తర్వాత మ్యుటేషన్‌కు నెలల కొద్దీ సమయం పట్టాల్సిన అవసరం ఇక ముందు ఉండదు. మార్చి 12 నుంచి 'కోర్ బ్యాంకింగ్ నెట్‌వర్క్' తరహా విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. కొనుగోలుదారు, అమ్మకందారు పాస్ పుస్తకాల్లో తక్షణమే ఎంట్రీలు, మార్పులు, చేర్పులు నమోదవుతాయి. దీని కోసం ఎక్కువ సామర్థ్యంకల కంప్యూటర్లు, సర్వర్లు ఏర్పాటుచేస్తున్నాం. ఇద్దరికీ పాస్ పుస్తకాలు కొరియర్‌ద్వారా వారి ఇండ్లకే పంపుతాం. 'ధరణి' వెబ్‌సైట్‌లో వెంటనే అప్‌డేట్ అవుతుంది. ధరణి వెబ్‌సైట్‌ను ప్రపంచంలో ఏ మూలనుంచైనా చూడవచ్చు. భూరికార్డుల ప్రక్షాళన పూర్తయిన నాటి నుంచి మార్చి 12 వరకు చోటు చేసుకుంటున్న క్రయవిక్రయాల వివరాలను కలెక్టర్లు అప్‌డేట్ చేసి 'ధరణి'లో అప్‌లోడ్‌చేయాలి. మార్చి 12 నుంచి కోర్ బ్యాంకింగ్ విధానం మొదలవుతుంది. పహాణీ కాలమ్స్ కూడా తగ్గించాం. పహాణీలో మరాఠీ పదాలను తీసేసి సరళమైన తెలుగు పదాలను ఉపయోగిస్తాం. కలెక్టర్ వ్యవస్థ ఇంకా బలోపేతం కావడానికి చర్యలు తీసుకుంటున్నాం' అని సీఎం తెలిపారు.

ఈ స్ఫూర్తి ఇలాగే కొనసాగించాలి

భూరికార్డుల ప్రక్షాళనను విజయవంతంగా పూర్తిచేసినందుకు రెవెన్యూశాఖ మంత్రి, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రక్షాళన కార్యక్రమ ప్రత్యేక అధికారి, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లందరినీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సమావేశం ప్రారంభంలో ప్రత్యేకంగా అభినందించారు. వారికి తన హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ 'మనం ఎన్నో పనులుచేస్తుంటాం కానీ, ఇంత గొప్పగా చేయలేం. చాలా పనులు వాయిదావేస్తాం కానీ ఇది సాహసంతో చేశాం. దేశమంతా మనల్ని అభినందిస్తున్నది. మనది కొత్త రాష్ట్రమయినా దేశానికి ఆదర్శమయ్యాం. చాలామందికి మన మీద ఉన్న అనుమానాలు పటాపంచలయ్యాయి. ఈ స్ఫూర్తి ఇలానే కొనసాగాలి. మున్ముందు కూడా పూర్తిగా అవినీతిరహితంగా జరుగాలి' అని సీఎం చెప్పారు.

దేన్నైనా సాధించే పట్టుదల రాష్ర్టానికి ఉంది

అసాధారణమైన పనులుచేసే శక్తియుక్తులు, దేన్నైనా సాధించే పట్టుదల రాష్ర్టానికి ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం చేపట్టి అమలుపరుస్తున్న అనేక కార్యక్రమాల గురించి, సాధించిన విజయాల గురించి ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'సమగ్ర కుటుంబ సర్వే ఒక్క రోజులో చేయగలిగాం. విద్యుత్ సమస్యను పూర్తిగా అధిగమించి ఇప్పుడు వ్యవసాయానికి కూడా 24 గంటలు కరంటు ఇస్తున్నాం. తాగునీటి సమస్యకు అతి తక్కువకాలంలో పరిష్కారం కనుగొన్నాం. భూరికార్డుల ప్రక్షాళన కేవలం వందరోజుల్లో విజయవంతంగా పూర్తిచేయగలిగాం. దీనికి ప్రజలు వందశాతం తృప్తిగా ఉన్నారు. ప్రభుత్వమే తమ ముంగిటకు వచ్చి, లంచాలు లేకుండా, భూమికి రక్షణ కల్పించిందని వారంటున్నారు. గొర్రెల పంపిణీ విషయంలో చాలామంది ఎన్నో అనుమానాలు వ్యక్తంచేసినా, 35 లక్షల గొర్రెలను పంచాం' అని సీఎం వివరించారు. గొర్రెల పంపిణీ పథకం పకడ్బందీగా అమలవుతున్నందుకు కలెక్టర్లు, సంబంధిత అధికారులను సీఎం అభినందించారు. 'ఇప్పటికే 38,28,987 గొర్రెలను పంపిణీ చేస్తే.. వీటికి అదనంగా 14,56,376 గొర్రెపిల్లలు పుట్టాయి. మొత్తంగా ప్రస్తుతం రాష్ట్రంలో 52,79,363 గొర్రెలు అదనంగా చేరాయి. ఇది పెద్ద కార్యక్రమం. ఇదొక సంచార బ్యాంకులాంటిది. రాబోయే రోజుల్లో ఇతర రాష్ర్టాలకు మాంసం ఎగుమతిచేసే స్థాయికి తెలంగాణ చేరుకుంటుంది. గొర్రెలకు అవసరమైన దాణాగడ్డిని కూడా పెంచాలి. జిల్లాల్లో ఉన్నపండ్ల తోటల వివరాలు సేకరించి అక్కడ గడ్డిపెంచే ఆస్కారం ఎంతవరకు ఉందో పరిశీలించాలి' అని సీఎం చెప్పారు.

71.75లక్షల మంది రైతుల సమస్యలను పట్టించుకుంటాం

'రైతుల కష్టాలు తొలిగించడానికి చాలా చర్యలు చేపట్టాం. కల్తీవిత్తనాలు లేకుండాచేశాం. కల్తీ ఎరువులు, నకిలీ పురుగు మందుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. రైతుకు పంట పెట్టుబడి కింద ఏడాదికి ఎకరానికి రూ.8000 ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. ప్రధాని మోదీ మన పథకాన్ని ప్రశంసించారు. రైతులకు మద్దతు ధర విషయంలో రైతు సమన్వయ సమితులను ఏర్పాటుచేశాం. ప్రస్తుతం వాటిని గ్రామ, మండలస్థాయిలో ఏర్పాటుచేశాం. రైతులు ఒక సంఘటిత వ్యవస్థగా ప్రస్తుతం లేనందున వారు పండించిన పంట మార్కెట్‌లోకి తేవడానికి, అమ్మడానికి ఈ సమితులు ఎంతగానో ఉపయోగపడుతాయి. సమన్వయ సమితుల ద్వారా పంటల కాలనీల విధానం తీసుకురాగలం. 2600కు పైగా మండల వ్యవసాయాధికారు (ఏఈవో)లను నియమించాం. మండల ఏఈవోలకు అగ్రానమిస్టులుగా శిక్షణ ఇస్తున్నాం. ఎక్కువ ఉత్పత్తి సాధించే పంటలు పండిస్తాం. మార్కెట్‌కు పంట వచ్చే ముందర లైసెన్సు కొనుగోలుదారు, లేదా కమిషన్ ఏజెంట్‌తో సమన్వయ సమితి సభ్యులు మాట్లాడి ధర నిర్ణయిస్తారు. కనీస మద్దతు ధర రాబట్టుకునే ప్రయత్నంచేస్తారు. రైతులందరూ ఒకేరోజు మార్కెట్‌కు రాకుండా వంతుల చొప్పున రోజుకు కొందరు వచ్చే ఏర్పాటుచేసి, వారు పంటను సులువుగా అమ్ముకొని డబ్బులు తీసుకునే ఏర్పాటుచేస్తారు. 71,75,096 మంది రైతు ఖాతాదారుల సమస్యలను ప్రభుత్వం సమర్థవంతంగా పట్టించుకుంటుంది' అని సీఎం చెప్పారు.

లిటిగేషన్లకు తావులేకుండా కొత్త గ్రామపంచాయతీలు

'**పంచాయతీ** ఎన్నికలు తప్పకుండా నిర్వహించాలి. గ్రామ పంచాయతీల ఏర్పాటుకు జిల్లా పంచాయతీ శాఖ అధికారులు పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా భౌగోళిక హద్దులు ఏర్పాటుచేయాలి. రాజ్యాంగం అదే చెప్తున్నది. కోర్టు లిటిగేషన్‌కు తావులేకుండా గ్రామ పంచాయతీలు ఏర్పాటుకావాలి. దీన్ని శాసనప్రక్రియద్వారా చేయబోతున్నాం. ఇప్పుడు 8,684 గ్రామ పంచాయతీలున్నాయి. మరో 4 వేలు కొత్తగా ఏర్పాటు కావచ్చు' అని సీఎం తెలిపారు. 'మనం చాలా విషయాల్లో విజయం సాధించాం, కానీ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోలేకపోయాం. దీని మీద ఎన్నో విమర్శలు వచ్చాయి. ఇది అవసరమా? 'పనిచేసే పంచాయితీరాజ్ వ్యవస్థ'ను ఏర్పాటు చేసుకోవాలి. దీనికోసం ఎన్నోరకాల చర్చలు జరిపాం. ఇంకా జరుపుతున్నాం. సర్పంచ్ ఎన్నిక ప్రత్యక్షమా? పరోక్షమా? అనేదీ చర్చిస్తున్నాం. సర్పంచ్‌ను పనిచేసే సర్పంచ్‌గా ఎలా చేయగలగాలి? అని ఆలోచిస్తున్నాం. ఒకప్పుడు జిల్లా కలెక్టరుకు పంచాయతీల మీద ఎన్నో అధికారాలుండేవి. ఇప్పుడు నియంత్రణ లేకుండా పోయింది. ఈ నిస్సహాయ స్థితి నుంచి బయటపడాలి. పంచాయతీరాజ్ వ్యవస్థ గొప్పగా రూపొందించిన మహత్తరఉద్యమం. అదిప్పుడు అంతరించి పోయింది. ఏ గ్రామానికి పోయినా పెంటకుప్పలుగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీకి ఏమేం పనులు అప్పచెప్పాలో ఆలోచించాలి. ఈ సందర్భంగా మున్సిపల్ చట్టాన్ని సవరించే ఆలోచన కూడా చేస్తున్నాం' అని సీఎం తెలిపారు.

కలెక్టర్ల సమావేశంలో నిర్ణయాలు.. సీఎం సూచనలు

- షెడ్యూల్డ్, ప్లెయిన్ ఏరియాల్లో సాదాబైనామాలు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నంతవరకు పూర్తిచేయాలి.
- ఆర్వోఎఫ్ఆర్ ప్రతిపాదనలు జిల్లాలవారీగా పంపిస్తే, పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.
- జిల్లాలవారీగా భూప్రక్షాళనకు సంబంధించి ఇంకేమన్నా సమస్యలుంటే ప్రభుత్వానికి పంపాలి.
- మార్చి 12తర్వాత సాదాబైనామా దరఖాస్తుల స్వీకరణ ఉండదు. భూ బదలాయింపులన్నీ రిజిస్ట్రేషన్ ద్వారా కానీ, వారసత్వహక్కుగాకానీ మ్యుటేషన్ జరుగాలి.
- కొత్తగా సబ్‌రిజిస్ట్రార్ల బాధ్యతలప్పగిస్తున్న 443 మంది తహసీల్దార్లకు, ప్రస్తుత 141 మంది సబ్‌రిజిస్ట్రార్లకు రిజిస్ట్రేషన్ కొత్త విధానంలో, ఐటీ అప్లికేషన్లలో శిక్షణ.
- మార్చి12 తర్వాత బ్యాంకు రుణాల కోసం పట్టాదార్ పాస్‌పుస్తకాలు తాకట్టుపెట్టుకోకూడదు. ధరణి వెబ్‌సైట్‌లో వివరాలు చూసుకోవాలి.
- భూ సంబంధ సమస్యలు చాలా ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పుడు ఆ చిక్కులన్నీ తొలిగిపోవాలి. ఈ సమస్యల్లో ప్రధానమైంది అసైన్డ్‌భూములు. ఈ ప్రక్రియ గతంలో చాలా అశాస్త్రీయంగా జరిగింది. చాలామంది నుంచి ధనవంతులు కూడా కొనుగోలుచేశారు. చాలా అవకతవకలు చోటుచేసుకున్నాయి. ఈ విషయంలో ఏంచేయాలో రెవెన్యూశాఖ గైడ్‌లైన్స్ రూపొందించాలి. వీటికి అనుగుణంగా కలెక్టర్లు, జేసీలు తమ జిల్లాల్లో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలి. అసైన్డ్ భూముల విషయంలో మానవీయకోణంలో ఆలోచించాలి.
- కొత్తగా ఏర్పాటు చేసే గ్రామపంచాయతీల భౌగోళిక సరిహద్దులు (పరిధి) నిర్ణయించి జనవరి 25కల్లా ప్రభుత్వానికి కలెక్టర్లు వివరాలు పంపాలి. కొత్త పంచాయతీల ఏర్పాటుకు కనీస జనాభా 500 ఉండాలి. విడిపోతున్న గ్రామపంచాయతీకి కొత్త పంచాయతీకి మధ్య కనీసం 1.5–2 కి.మీ. దూరం ఉండాలి.
- గ్రామాలు బాగుపడటానికి పంచాయతీ వ్యవస్థ ఎలా ఉండాలో కలెక్టర్లు తమ సూచనలు, సలహాలను పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శికి పంపాలి. సర్పంచ్‌ల నుంచి పని రాబట్టుకోవటానికి ఏంచేయాలో జిల్లా పంచాయతీ అధికారులు సూచనలివ్వాలి. అలాగే పంచాయతీలను సరిగ్గా పనిచేయించి సత్ఫలితాలను సాధించడానికి ఏంచేయాలో సూచనలు, సలహాలు ఇవ్వాలి.
- ఈ సూచనలు, సలహాల ఆధారంగా కొత్త పంచాయతీ రాజ్ ముసాయిదా బిల్లును ఫిబ్రవరి మొదటివారంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలి.
- రాబోయే ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచ్‌లకు వారు పదవీ బాధ్యతలు చేపట్టేలోపు శిక్షణ ఇవ్వాలి.
- గ్రామపంచాయతీస్థాయిలో సక్రమంగా పని జరుగకపోతే గ్రామం అభివృద్ధి సరిగ్గా ఉండదు.
- చాలా జిల్లాలకు 2–4 లక్షల జనాభానే ఉంది. ప్రతి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాల స్థితిగతులు కంప్యూటరీకరించాలి. వాటి ఆధారంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఉపయోగపడేలా చూడాలి.
- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఇవి ముఖ్యంగా ఆరోగ్య,వైద్యరంగంలో ఉంటాయి.
- 2020 కల్లా తప్పకుండా కోటి ఎకరాలకు సాగునీరు. డిసెంబర్ చివరికే చాలావరకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి.
- స్థానిక తక్షణ అవసరాల కోసం పెద్ద జిల్లాల కలెక్టర్లకు రూ.1.5 కోట్లు, చిన్న జిల్లాల కలెక్టర్లకు రూ.1 కోటి కేటాయింపు.



మంగళవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు

మార్చి 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

'**రాష్ట్రస్థాయి** ఆర్థిక కమిషన్ ఏర్పాటుచేశాం. బడ్జెట్‌లో గ్రామాలకు రెండువేల కోట్లు కేటాయిస్తాం. ఫిబ్రవరిలో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు పరిశీలిస్తున్నాం. ఎన్నికల విధివిధానాలను బిల్లులో పొందుపరుస్తాం. మార్చి 12నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తాం. చిన్న గ్రామ పంచాయతీకి (500వరకు జనాభా) రూ.5 లక్షలు, తర్వాతస్థాయి పంచాయతీకి రూ.10 లక్షలు.. అలా స్థాయినిబట్టి 15 లక్షలు, 20 లక్షలు, 25 లక్షలు సమకూరుస్తాం. ప్రభుత్వం వందశాతం పన్నులు వసూలు చేయిస్తుంది.జాతీయస్థాయి ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించుకుంటాం. ఉపాధిహామీ నిధులతో గ్రామాల్లో ఆస్తులను సమకూర్చుకుంటాం. ప్రతిగ్రామానికీ ఇలా ఇంతపెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకుంటాం. ఎమ్మెల్యే, ఎంపీ, నిధులు కూడా వినియోగిస్తాం. మనం పట్టుబడితే పరిశుభ్రమైన, అభివృద్ధికర గ్రామీణ తెలంగాణను సాధించుకోగలం' అని సీఎం అన్నారు. సమావేశంలో డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, మంత్రులు ఈటలరాజేందర్, జూపల్లి కృష్ణారావు, నాయిని నర్సింహారెడ్డి, జోగు రామన్న, తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, పద్మారావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, ఎంపీ కే కేశవరావు, సీఎస్ ఎస్పీసింగ్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సీనియర్ ఐఏఎస్ అధికారులు, జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీగా బాన్సువాడ?

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బాన్సువాడ నగర పంచాయతీ గ్రేడ్–3 మున్సిపాలిటీగా మారనున్నట్టు తెలిసింది. బాన్సువాడను ఇటీవల నగర పంచాయతీగా గుర్తిస్తూ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. నాగపూర్ జాతీయ రహదారిపై ఉన్న బాన్సువాడ.. అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండటంతో మున్సిపాలిటీగా ప్రకటించనున్నట్టు సమాచారం.

ముహూర్తం

సూర్యోదయం: 6.53 గంటలకు

సూర్యాస్తమయం: 5.59 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర రుతువు, మాఘమాసం, అమావాస్య ఉదయం 7.49 వరకు, తదుపరి శుక్లపక్షం పాడ్యమి, నక్షత్రం: ఉత్తరాషాఢ రాత్రి 10.19 వరకు, అమృతఘడియలు: మధ్యాహ్నం 3.08 నుంచి 4.44 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 12.26 నుంచి 1.49 వరకు, దుర్ముహూర్తం: మధ్యాహ్నం 12.04 నుంచి 12.48 వరకు, వర్జ్యం: తె. 4.22 నుంచి 5.58 వరకు.

2020 నాటికి అద్భుత తెలంగాణ

- జూలై-ఆగస్టుకల్లా మధ్య మానేరు నింపాలి
- అనంతగిరి, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల పనులు వేగవంతం చేయండి
- మల్లన్నసాగర్-సింగూరు గ్రావిటీ కాల్వ ద్వారా ఎక్కువ సాగు
- రాష్ట్రంలోని ఉపనదులపై చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టాలి
- రిజర్వాయర్లున్నచోట 20-30 ఎకరాల్లో అతిథిగృహాలు నిర్మించాలి
- కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష



సోమవారం ప్రగతిభవన్‌లో కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావు, ఈఎన్సీ మురళీధర్‌రావు, చీఫ్ ఇంజినీర్ హరిరాం, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ శేరి సుభాశ్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సలీం, సీఎంవో అధికారి భూపాల్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ర్టానికి శాశ్వత ప్రయోజనం కలిగే రీతిలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నదని, 2020కల్లా మనం అనుకున్న తెలంగాణ సాక్షాత్కారం అవుతుందని, అంతా అద్భుతంగా ఉండబోతుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆశాభావం వ్యక్తంచేశారు. అదే తరహాలో కాల్వలు, చెక్‌డ్యాంల నిర్మాణం జరుగాలని, చెరువులను నింపుకోవాలని నీటిపారుదలశాఖ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా అధ్యయనం చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ కోసం ఒక ఉజ్వలమైన భవిష్యత్తు రూపకల్పనలో భాగంగానే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతున్నదన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన రిజర్వాయర్లు, కాల్వలు, పంపుహౌజ్‌లు, టన్నెల్స్, చెక్‌డ్యాంల నిర్మాణం వచ్చే ప్రదేశాల్లో వసతిగృహాల నిర్మాణం జరుగాలన్నారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మధ్యాహ్నం ప్రగతిభవన్‌లో సమీక్ష నిర్వహించారు. నీటిపారుదలశాఖ మంత్రి టీ హరీశ్‌రావుతోపాటు ఈఎన్సీ మురళీధర్‌రావు, చీఫ్ ఇంజినీర్ హరిరాం, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సలీం, సీఎంవో అధికారి భూపాల్‌రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎగువమానేరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండిపోయే అవకాశం లేదని, ఎగువమానేరు నుంచి దిగువమానేరు ఒక జీవధారలాంటిదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు చేపట్టిన పనుల పురోగతి కొనసాగుతున్నకొద్దీ కరీంనగర్ జిల్లా దక్షిణ ప్రాంతం ఎప్పుడూ లైవ్‌గా ఉంటుందని చెప్పారు. కాకతీయ కాల్వ మరో జీవధార అని, గోదావరి మీద కడుతున్న బ్యారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ కూడా ఒక జీవధారలాగా అవుతుందన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే వివిధ రకాలుగా సాగునీరు అందనున్నందున నాలుగు జీవధారలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. దీనివల్ల నిత్యం పచ్చదనం వెల్లివిరుస్తుందని, హరితహారానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. సింగూరు ఒక్కసారి నిండితే ఐదేండ్ల దాకా డోకా ఉండదని, సింగూరు నుంచి కొండపోచమ్మ, మల్లన్నసాగర్ వరకు కూడా జీవధారనేనని చెప్పారు. తద్వారా మెదక్ జిల్లాకున్న మెతుకుసీమ అనే పేరు సార్థకమవుతుందన్నారు. ఈ ఏడాది జూలై – ఆగస్టు నాటికల్లా మధ్య మానేరు నింపడం సాధ్యమవుతుందని అధికారులు సీఎంకు చెప్పారు. ఎస్సారెస్పీ ఎప్పటికీ నీళ్లతో నిండి ఉండాల్సిన అవసరం ఉందని, దానిపైనే మిషన్ భగీరథ ఆధారపడి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మధ్యమానేరులో నీళ్లు వచ్చేసరికల్లా బ్యారేజీలన్నీ పూర్తికావాలని ఆదేశించారు. మధ్యమానేరు నుంచి అనంతగిరి వరకు ఓపెన్ చానల్ అయిపోయిందని, మిగిలిన టన్నెల్ పనులు కూడా త్వరగా పూర్తిచేయాలని అధికారులకు చెప్పారు. అనంతగిరి, రంగనాయక్‌సాగర్ రిజర్వాయర్ల పనులు కూడా వేగవంతం చేయాలన్నారు.

చెరువులు నింపడం తప్పనిసరి

కరువుప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా సాగునీరు ఇవ్వాలని, వచ్చిన నీళ్లు వచ్చినట్లే చెరువులు నింపుకొంటూ పోవాలని సీఎం కేసీఆర్ సూచించారు. వచ్చే వర్షాకాలంనాటికి పూర్తి ఉపయోగంలోకి రావాలంటే చెరువులు నింపడం తప్పనిసరి అని పునరుద్ఘాటించారు. మధ్యమానేరు నుంచి నీళ్లతో చెరువులు, చెక్‌డ్యాంలు నింపాలని, అనంతగిరి, రంగనాయకసాగర్‌లోకి ఎత్తిపోసే పంపుహౌస్ పనులు వేగవంతం చేయాలని చెప్పారు. మల్లన్నసాగర్ కింద ఉండే కాల్వల పనులను సీఎం సమీక్షించారు. మల్లన్నసాగర్ నుంచి సింగూరుకు గ్రావిటీ ద్వారానే నీళ్లు పోవాలన్నారు. గ్రావిటీ మార్గంలో ఎక్కువ ప్రాంతం సాగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. జాతీయ రహదారి నుంచి మెదక్ పట్టణం వరకు.. అలాగే గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో ఒక్క కుంట భూమి కూడా మిగులకుండా సాగులోకి రావాలన్నారు.

చెక్‌డ్యాంలు.. వసతిగృహాలు

గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల పనుల పురోగతిని కూడా సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇవి ఎంత త్వరగా పూర్తయితే అంత త్వరగా ఫలితాలు ఉంటాయని చెప్పారు. గంధమల్ల, బస్వాపూర్ భూసేకరణ పురోగతిని సీఎం సమీక్షించారు. మొత్తం తెలంగాణలో ఉన్న మంజీరా, దుందుభి, కనగల్ వాగు, మూసీ, పాకాలలాంటి ఉపనదుల మీద చెక్‌డ్యాంల నిర్మాణం జరుగాలని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ లాంటి రిజర్వాయర్లున్నచోట అద్భుతమైన వసతిగృహాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మంత్రి హరీశ్‌రావుకు సూచించారు. ఈ వసతిగృహాలు మంచి ఎత్తయిన ప్రదేశాల్లో, సుమారు 20–30 ఎకరాల్లో నిర్మిస్తే బాగుంటుందన్నారు. ఘన్‌పూర్, మక్తల్ కింద, నిజామాబాద్ దగ్గర రెండు వాగుల మీద, బాల్కొండ నియోజకవర్గం రామడుగు దిగువన, మంజీర, సింగీతం మీద చెక్‌డ్యాంల నిర్మాణం జరుగాలని సీఎం చెప్పారు.



మంగళవారం ప్రగతిభవన్‌లో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి నేతృత్వంలో సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాలమూరు, రంగారెడ్డి జిల్లాల నేతలు. చిత్రంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు


కొడంగల్‌కు సీఎం కేసీఆర్ వరాలు

- రెండు జూనియర్ కళాశాలలు, బస్ డిపో, ఫైర్‌స్టేషన్ మంజూరు
- సీఎంను కలిసిన పాలమూరు, రంగారెడ్డి జిల్లాల నేతలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వరాలు ప్రకటించారు. మంగళవారం ప్రగతిభవన్‌లో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి సహా పలువురు నాయకులు సీఎంను కలిసి నియోజకవర్గాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కోస్గి మండలకేంద్రానికి బస్ డిపోను, కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఫైర్‌స్టేషన్‌ను, కోస్గిలో పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి హామీఇచ్చారు. వీటితోపాటుగా దౌల్తాబాద్, బోంరాస్‌పేట మండలకేంద్రాల్లో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు మార్గదర్శకాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

ఎస్సారెస్పీ టెయిలెండ్‌కు ఎల్లంపల్లి నీళ్లు

- 20వేల ఎకరాల నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయం
- సోమారపు సత్యనారాయణకు ఉత్తర్వుల కాపీని అందించిన సీఎం కేసీఆర్



ప్రగతిభవన్‌లో ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు ఉత్తర్వుల కాపీని అందజేస్తున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు చివరి భూములకు నీరందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాత కరీంనగర్ జిల్లా రామగుండం మండలంలోని ఎస్సారెస్పీ టెయిలెండ్ భూమి 20 వేల ఎకరాలకు సాఫీగా సాగునీరందించేందుకు రూ.75.74 కోట్లతో లిఫ్టు స్కీంకు పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. ఎల్లంపల్లి రిజర్వాయర్ ఫోర్‌షోర్‌లో ఏర్పాటు చేయనున్న ఈ లిఫ్టు ద్వారా ఎస్సారెస్పీ టెయిలెండ్‌లోని డి–83 కింద 17ఎల్, 27ఎల్ పరిధిలోని చెరువులను నింపుతారు. అక్కడి నుంచి ఎస్సారెస్పీ టెయిలెండ్ భూములకు సాగునీరు అందించనున్నారు. తన నియోజకవర్గ పరిధిలోని 20 వేల ఎకరాలకు సాగునీటి సమస్యను పరిష్కరించినందుకుగాను టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మంగళవారం ప్రగతిభవన్‌లో సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఉత్తర్వుల కాపీని ఆయనకు అందజేశారు.

నేడు సీఎం కేసీఆర్ గజ్వేల్ పర్యటన

- తూప్రాన్‌లో 50 పడకల దవాఖానకు ప్రారంభోత్సవం
- గజ్వేల్‌లో అభివృద్ధి పనుల పరిశీలన
- మర్కూక్ గ్రామంలో ప్రజలతో ముఖాముఖి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని తూప్రాన్, గజ్వేల్‌లలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. బుధవారం ఉదయం పది గంటలకు నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్‌ప్లాజాలో 102 వైద్య సర్వీసులను జెండా ఊపి ప్రారంభిస్తారు. అక్కడి నుంచి సీఎం కేసీఆర్ తూప్రాన్ వెళ్తారు. తూప్రాన్‌లో ఉదయం పదకొండున్నరకు 50 పడకల ప్రభుత్వ దవాఖానను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి నేరుగా గజ్వేల్ పట్టణానికి చేరుకొంటారు. మధ్యాహ్నం గం.12.20 నుంచి 1.50 వరకు గజ్వేల్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, సమీకృత కార్యాలయ భవన సముదాయం, ఆడిటోరియం, వెజ్-నాన్‌వెజ్ మార్కెట్, వంద పడకల దవాఖాన, ఎమ్మెల్యే కార్యాలయ భవనం, ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణాల పనులను సీఎం పరిశీలిస్తారు. ఆ తర్వాత గం.2.10కి మర్కూక్ గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు ఆయన వివరిస్తారు. ఆ తర్వాత గం.3.10కి ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి చేరుకొని, రాత్రి అక్కడే బసచేస్తారు.

నేడు 'ప్రాజెక్టు రెక్కలు' పథకం ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

6,500మంది ఎంపీహెచ్‌ఏలకు వాహనాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రాజెక్టు రెక్కలు' ప్రత్యేక పథకాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించనున్నారు. మహిళా మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు వాహన సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. నేషనల్ హెల్త్‌మిషన్ ద్వారా గ్రామీణ వైద్యసేవలు అందించే ఎంపీహెచ్‌ఏలకు ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేందుకు రూ.10 వేలు, జిల్లాస్థాయిలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తరపున రూ.5వేలు అందజేస్తారు. మిగిలిన మొత్తానికి వాహనడీలర్లు, బ్యాంకర్లు ఆఫర్ ధరతో ఎంపీహెచ్‌ఏలకు వాహనాన్ని అందజేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 6,500 మంది ఎంపీహెచ్‌ఏలకు వాహన సౌకర్యాన్ని కల్పించనున్నారు.



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో జన్వాడ ఎంపీటీసీ సభ్యుడిగా ఎన్నికైన మల్లేశ్‌గౌడ్ మంగళవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

686 పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీకి కసరత్తు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని పాలిటెక్నిక్ (డిప్లొమా) విద్యను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకోసం ఇప్పటికే ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల సంఖ్యను పెంచుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో 2013-14 నుంచి రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 14 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో 686 లెక్చరర్ పోస్టుల భర్తీకి సాంకేతిక విద్యాశాఖ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ప్రస్తుతం ఆయా పోస్టులలో కాంట్రాక్ట్ పద్ధతిలో లెక్చరర్లు పనిచేస్తున్నారు. నాణ్యమైన విద్యావిధానం కోసం 686 పోస్టులను రెగ్యులర్ పద్ధతిలో భర్తీచేసే అవకాశాలు ఉన్నాయని, ఆ మేరకు ఆ పోస్టులను ప్రభుత్వం కొత్తగా మంజూరు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆ శాఖ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ ఆమోదం తెలిపిన తర్వాత సబ్జెక్టులవారీగా సంబంధిత నియామక సంస్థ ద్వారా భర్తీకి చర్యలు తీసుకుంటామని వివరించారు.

తెలంగాణ గురుకులాలకు కేంద్రమంత్రి ప్రశంసలు

డిప్యూటీ సీఎం కడియం వెల్లడి • ఆర్థిక సహాయంపై జవదేకర్ సానుకూలం

క్యాబ్ సబ్-కమిటీ సిఫారసుల ముసాయిదా అందజేత



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విద్యాప్రమాణాల పెంపు, నాణ్యమైన విద్యావిధానం, బాలికల విద్యాభివృద్ధి కోసం తెలంగాణప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్ర మానవవనరులశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ అభినందించినట్టు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికోసం అన్నివిధాలుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ప్రత్యేకించి గురుకులాల అభివృద్ధికోసం ఆర్థికసాయం చేయడానికి సానుకూలత వ్యక్తం చేశారని చెప్పారు. కేంద్ర మానవవనరులశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో రెండు రోజులపాటు జరిగిన 65వ సెంట్రల్ అడ్వైజరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ (క్యాబ్) సబ్-కమిటీ సమావేశాలకు అధ్యక్ష హోదాలో హాజరైన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అనంతరం మీట్ ది ప్రెస్‌లో పాల్గొన్నారు. కీలక సిఫారసులతో తయారుచేసిన కమిటీ నివేదిక ముసాయిదా ప్రతిని కేంద్రమంత్రి జవదేకర్‌కు సబ్‌కమిటీ సమర్పించినట్టు ఆయన చెప్పారు. 'బాలికల విద్యను ప్రోత్సహించేందుకు అన్ని రాష్ట్రాలలో అమలవుతున్న మంచి అంశాలపై సబ్-కమిటీ అధ్యయనం చేసి, వాటిలో అమలుకు యోగ్యంగా ఉండే పది మంచి అంశాలను తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయబోతున్నది. దేశవ్యాప్తంగా బాలికల విద్యను ప్రోత్సహించాలంటే గురుకులాల ఏర్పాటే సరైన మార్గమని బలంగా ప్రతిపాదించింది. సబ్‌కమిటీ తన పూర్తిస్థాయి నివేదికను ఫిబ్రవరి చివరలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది' అని కడియం చెప్పారు. బాలికల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ సర్కారు చేసిన మంచి కార్యక్రమాలను కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్‌కు వివరించగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారని చెప్పారు. పదోతరగతి తర్వాత బాలికలు బడి మానేయకుండా ఉండాలంటే గురుకులాల ఏర్పాటు ఉత్తమ మార్గమమని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో కూడా సీఎం కేసీఆర్ 2014 నుంచి ఇప్పటివరకు కొత్తగా 470 గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కోసం కడియం పలు విజ్ఞప్తులు చేశారు. తెలంగాణలో ఒక ట్రిపుల్‌ఐటీ, గిరిజన యూనివర్సిటీని ఏర్పాటుచేయాలని కేంద్రమంత్రిని కోరారు. కొత్తజిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ప్రతిజిల్లాకు నవోదయ, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరగా అందుకు కేంద్రమంత్రి ప్రకాశ్‌జవదేకర్ సానుకూలంగా స్పందించారని కడియం చెప్పారు. సమావేశంలో అస్సాం, జార్ఖండ్ విద్యాశాఖ మంత్రులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన పెరుగాలి

- అధిక ఇంధన వినియోగంతో పెరుగుతున్న ఖర్చు, కాలుష్యం
- ఇంధన సంరక్షణ క్షమత మహోత్సవంలో మంత్రి ఈటల



మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఇంధన సంరక్షణ క్షమత మహోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశవ్యాప్తంగా ఇంధన వినియోగం ఏటా పెరుగుతున్నదని, ఇంధన పొదుపుపై సర్వత్రా అవగాహన పెరుగాలని రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో 'ఇంధన సంరక్షణ క్షమత మహోత్సవం 2018' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారితో ఇంధన పొదుపుపై మంత్రి ఈటల ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఏడాది 5 శాతం ఇంధనాన్ని అధికంగా వినియోగించినట్టు పేర్కొన్నారు. అధికంగా ఇంధనాన్ని వినియోగిస్తున్న ప్రపంచదేశాల్లో భారతదేశం మూడోస్థానంలో ఉందన్నారు. ప్రజలు ఇష్టానుసారంగా ఇంధనాన్ని వినియోగిస్తున్న కారణంగా రూ.4 లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని చెల్లించాల్సి వస్తున్నదని చెప్పారు. అడవులలో సహజ నీటివనరులు లేకుండా పోయాయని, అడవి జీవుల కొరకు ప్రత్యేక నీటి సంపును ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితిలో మనం బతుకాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో జీవులు అంతరించి పోతున్నాయని, ప్రజలు జాగరూకతతో వ్యవహరిస్తేనే గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టగలమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక జనరేటర్ల వాడకం లేకుండా పోయిందని, రాష్ట్రంలో కోతల్లేకుండా 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం పెరిగినపుడే గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టగలుగుతామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో.. బ్యాటరీ వాహనాల వినియోగం పెరుగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు స్థానికభాషలో సోషల్ మీడియాలో ప్రచారం చేయాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతిఒక్కరూ గుర్తించాలని మంత్రి ఈటల సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, రాష్ట్ర పెట్రోలియం ఉత్పత్తులశాఖ డిప్యూటీ కమిషనర్ బాదమ్ చంద్రప్రకాశ్, హెచ్‌పీసీఎల్ జీఎం సీహెచ్ శ్రీనివాస్, ఎస్‌సీజడ్ జీఎం నర్సింహ, టీపీపీఎస్‌వో ఈడీ రాహుల్ భరద్వాజ్, బీపీసీఎల్ రాష్ట్ర ప్రతినిధి ప్రభురాయ్, జీఏఐఎల్ సీజీఎం ఆర్కే శ్రీవాత్సవ, పీసీఆర్‌ఏ డిప్యూటీ డైరెక్టర్ బీ రాజేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: 'వికలాంగుల హక్కుల చట్టం- 2016' అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న మూడు శాతం రిజర్వేషన్‌ను ఐదు శాతానికి పెంచింది. ఈ మేరకు మంగళవారం మహిళాభివృద్ధి, శిశు, దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యదర్శి జగదీశ్వర్ ఉత్తర్వులు జారీచేశారు.

టీఎస్ సెట్ ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ: అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ - 2017 (టీఎస్ సెట్ 2017) ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం ప్రారంభమైంది. ఓయూలోని సెట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ధ్రువపత్రాల పరిశీలనకు మొదటిరోజు మేనేజ్‌మెంట్, కామర్స్, లా సబ్జెక్టులకు చెందిన అభ్యర్థులు హాజరయ్యారు.

హెల్త్‌కేర్ అడ్వాన్స్‌డ్ పీజీ దరఖాస్తుల గడువు పెంపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హెల్త్‌కేర్ అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా కోర్సు దరఖాస్తు స్వీకరణ గడువును ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించినట్టు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ పీజీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కిషన్ తెలిపారు. రూ. 200 అపరాధ రుసుంతో ఈ నెల 27వరకు దరఖాస్తు చేయవచ్చని చెప్పారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 29న తమ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. అనస్థీషియా, కార్డియాక్, కాథ్‌ల్యాబ్, డయాలసిస్, మెడికల్ ఇమేజింగ్, మెడికల్ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, స్పిరేటరీ థెరపీ, పర్‌ఫ్యూజన్, హెల్త్‌కేర్ టెక్నాలజీలతోపాటు, ఎమర్జెన్సీ కేర్, ఎమర్జెన్సీ మెడికల్ కేర్ తదితర 17 అంశాల్లో కోర్సులు ఉన్నాయని తెలిపారు.

ఆర్డీఎస్ ఆధునీకరణకు సహకరించండి

త్రైపాక్షిక సమావేశం తేదీలను సూచించండి • ఏపీ మంత్రి దేవినేనికి మంత్రి హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మూడు రాష్ట్రాల పరిధిలోని రైతుల శ్రేయస్సు దృష్ట్యా రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్డీఎస్) ఆధునీకరణ పనులకు సహకరించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును కోరారు. ఈ మేరకు దేవినేని ఉమకు లేఖ రాశారు. ఆర్డీఎస్ ఆనకట్ట ఆధునీకరణ, హెడ్ వర్క్స్ పనులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ నుంచి సహకారం లభించని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కర్ణాటక జలవనరులశాఖ మంత్రి పాటిల్‌తో ఇటీవల చర్చించిన మంత్రి హరీశ్‌రావు.. త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటుకు ఏపీ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. 'ఈనెల 4న కర్ణాటక జలవనరులశాఖ మంత్రి పాటిల్ తెలంగాణకు వచ్చిన దరిమిలా ఆర్డీఎస్ ఆధునీకరణ పనులపై ఆయనతో చర్చించాను. ఈ ఏడాది జూలై నాటికి పను లు పూర్తయ్యేలా కృషి చేస్తానని పాటిల్ హామీ ఇచ్చారు. అందుకు ఏపీ ప్రభుత్వ సహకారం కావాల్సి ఉందని పాటిల్ అభిప్రాయపడ్డారు. అపరిష్కృత అంశాల్ని పరిష్కరించుకునేందుకు తెలంగాణ-ఏపీ-కర్ణాటకతో త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తద్వారా ఈ ఏడాది జూలై నాటికి పనులు పూర్తవుతాయని పాటిల్ సూచించారు. ఆర్డీఎస్ ఆధునీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న ప్యాకేజీ-1 పనులకు సంబంధించి పలు అంశాలపై మాట్లాడేందుకు సమావేశతేదీని సూచించాల్సిందిగా గత ఆగస్టులోనే లేఖ రాశాను. అంశాల పరిష్కారానికి చీఫ్ ఇంజినీర్ల స్థాయిలోనూ అనేకసార్లు ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి ఫలితాలను ఇవ్వలేదు. పనుల పురోగతి వివరాలను కూడా లేఖ వెంట జతపరుస్తున్నాను. ఈ నేపథ్యంలో పెండింగ్ అంశాలపై చర్చించి.. పరిష్కరించుకునేందుకుగాను కర్ణాటకతో కలిసి హైదరాబాద్‌లో త్రైపాక్షిక సమావేశ నిర్వహణకు రెండు తేదీలను సూచించాల్సిందిగా కోరుతున్నాను' అని మంత్రి హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.



దక్షిణకొరియాలోని డైగు మెట్రోపాలిటన్ నగరంలో మంగళవారం ఆటోమోటివ్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ప్రభుత్వ సలహాదారు వివేక్, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్



మెయిబా సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పంద పత్రాలను చూపుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ప్రభుత్వ సలహాదారు వివేక్, ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్

పెట్టుబడులతో తెలంగాణకు రండి

మొదటిపేజీ తరువాయి...

కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు నామ్ గుహ్నోతో సమావేశం సందర్భంగా మంత్రి.. తెలంగాణలోని ఆటోమొబైల్ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. వరంగల్ రూరల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాల్సిందిగా దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ టెక్స్‌టైల్ సంస్థ హ్యుసంగ్ ఉపాధ్యక్షుడు జె జూంగ్ లీని కోరారు. పర్యటనలో భాగంగా టెక్స్‌టైల్ పరిశ్రమల సమాఖ్య కోఫోతి చైర్మన్ కిహుక్ సుంగ్, ఇతర కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కిహుక్ చైర్మన్‌గా ఉన్న యంగ్వాన్ సంస్థ ఇప్పటికే కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయించింది. ఈ సంస్థ నార్త్ ఫేస్ అనే బ్రాండ్ పేరుతో వస్త్రాలను తయారుచేస్తుంది. ఈ బ్రాండ్ రానున్న ఒలింపిక్స్ క్రీడలకు అధికారిక భాగస్వామిగా ఉంది. హ్యుసంగ్ సంస్థ ఉపాధ్యక్షుడు జె జూంగ్ లీతో సమావేశం అనంతరం మంత్రి కొరియా డైయింగ్ అండ్ ఫినిషింగ్ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్ (డైటెక్) ప్రతినిధులతో సమావేశమయ్యారు. మెగా టెక్స్‌టైల్ పార్కులో వాటర్ ట్రీట్‌మెంట్ మానవ వనరుల నిర్వహణ వంటి అంశాల్లో సాంకేతిక సహకారమందించాల్సిందిగా డైటెక్ అధ్యక్షుడు యూన్ నామ్ సిక్‌ను కోరారు. డైటెక్ పరిశ్రమలో మంత్రి బృందం పర్యటించింది. మరో ప్రముఖ టెక్స్‌టైల్ సంస్థ కోలాన్ గ్రూపుతో కేటీఆర్ భేటీ అయ్యారు. కొరియా టెక్స్‌టైల్ సిటీగా పేరొందిన డైగు మెట్రోపాలిటన్ నగరాన్ని మంత్రి కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ నగరం కొరియన్ టెక్స్‌టైల్, ఫ్యాషన్, హై టెక్నాలజీ పరిశ్రమలకు కేంద్రంగా ఉంది. నగర డిప్యూటీ మేయర్ కిమ్ యాన్ చాంగ్‌తో మంత్రి సమావేశమయ్యారు. టెక్స్‌టైల్ పరిశ్రమ, పారిశ్రామిక ప్రగతిపై చర్చించారు. డైగు నగర ఇన్నోవేషన్, ఆర్థికవిభాగ బృందంతో సమావేశమైన మంత్రి వారిని ఇమేజ్ టవర్ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని కోరారు.


టీఎస్‌ఐపాస్‌కు అభినందనలు

ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ కార్పొరేషన్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు నామ్ గుహ్నోతో సమావేశమైన సందర్భంగా.. తెలంగాణలోని ఆటోమొబైల్ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను మంత్రి కేటీఆర్ వివరించారు. టీఎస్‌ఐపాస్ ద్వారా సింగిల్ విండో అనుమతుల విధానంపై హ్యుందాయ్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. హ్యుందాయ్, గ్లోబల్ రైల్వే విభాగం డైరెక్టర్ కేకే యూన్‌తో కూడా కేటీఆర్ సమావేశమయ్యారు. గ్రీన్ ఎనర్జీలో అగ్రగామిగా ఉన్న ఓసీఐ సీఈవో వాహ్యుయెన్‌లీని కలుసుకున్న సందర్భంగా.. ఈ కంపెనీని తెలంగాణకు ఆహ్వానించారు. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. మొబైల్ ఇంటర్నెట్ బిజినెస్ అసోసియేషన్ (మెయిబా)తో మంత్రి ప్రతినిధి బృందం సమావేశమైంది. మెయిబా సీఈవో ఛో డాండ్ జిన్‌తో జరిగిన సమావేశంలో మంత్రి కేటీఆర్.. సంస్థ ప్రతినిధులను ఫిబ్రవరిలో తెలంగాణలో జరుగనున్న ప్రపంచ ఐటీ కాంగ్రెస్‌కు ఆహ్వానించారు. 500కు పైగా కంపెనీలు సభ్యులుగా ఉన్న ఈ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఒప్పందం మేరకు మెయిబా కొరియా మొబైల్ ఇంటర్నెట్ బిజినెస్ అసోసియేషన్.. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వర్చువల్ రియాలిటీ, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ వంటి అంశాల్లో కలిసి పనిచేస్తుంది.

హైస్పీడ్ రైలులో..

దక్షిణకొరియా పర్యటనకు వెళ్లిన మంత్రి కేటీఆర్ బృందం సియోల్ నుంచి డైగు వరకు హైస్పీడ్ రైలులో ప్రయాణించింది. ఈ రైలు గంటకు 300 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. వైఫై సౌకర్యం అందుబాటులో ఉంటుంది. హైస్పీడ్ రైళ్ల వల్ల ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల మధ్య అంతరం తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు. కొరియాలో భారత రాయబారి విక్రమ్ దొరస్వామి, ఆయన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణకొరియాలో రెండురోజుల పర్యటన అనంతరం ప్రతినిధి బృందం మంగళవారం జపాన్‌కు వెళ్లింది. మంత్రి కేటీఆర్ వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులున్నారు.





టెర్రరిజాన్ని ఎదుర్కోవటంలో ఇండియా, ఇజ్రాయెల్ దేశాలు కలిసి నడువాలి. ఇరు దేశాలూ రాజకీయ అవగాహనతో రక్షణ సహకారం, శాస్త్ర సాంకేతిక రంగాల భాగస్వామ్యంతో ముందుకు పోవాలి. ఇరుదేశాల మిత్రత్వం శాంతి, సుస్థిరతలకు దోహదపడాలి.

రామ్‌నాథ్ కోవింద్, రాష్ట్రపతి



కేంద్ర ప్రభుత్వం దేశాన్ని విపత్తుల్లోకి నెట్టే ప్రమాదకర ఆర్థిక విధానాలకు స్వస్తి పలుకాలి. ఏయిర్ ఇండియా నుంచి పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను విడనాడాలి. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ గురించి దేశవ్యాప్తంగా ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగాలి.

డి.రాజా, సీపీఐ సీనియర్ నేత

చరిత్రలో నేడు



1595

స్పెయిన్‌పై యుద్ధం ప్రకటించిన ఫ్రాన్స్ రాజు కింగ్ నాలుగవ హెన్రీ.

1852

ట్రాన్స్‌వాల్ (సౌతాఫ్రికా)కు స్వాతంత్ర్యం ప్రకటించిన బ్రిటన్.





1995

జపాన్‌లోని కొబెలో భూకంపం. 5,372 మంది మృతి.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తర్వాత అత్యంత సీనియర్లు అయిన నలుగురు న్యాయమూర్తులు పత్రికా సమావేశం ఏర్పాటుచేయడం ద్వారా అసాధారణమైన చర్య తీసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి చొరవ తీసుకొని తమ సహచరులను సంప్రదించి సమస్యను పరిష్కరించాలె. ఆయన అందుకు సిద్ధపడకపోతే, ప్రభుత్వం చొరవ తీసుకోవాలె. అవసరమైతే ఒక కమిటీని వేయాలె. ఇదే సందర్భంగా ప్రభుత్వం, న్యాయస్థానం అవగాహనతో న్యాయమూర్తులను నియమించవలసిన విధానాన్ని ఖరారు చేయాలె. ఈ విధానం సరిగ్గా లేకపోవడం కూడా ప్రస్తుత సంక్షోభానికి కారణం.

హిందుస్థాన్ టైమ్స్

సుప్రీంకోర్టులోని నలుగురు సీనియర్ న్యాయమూర్తులు పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం వల్ల సుప్రీం కోర్టులోని లుకలుకలు బయటపడ్డాయి. ప్రజాస్వామ్యం కొన్ని వ్యవస్థల ద్వారా పనిచేస్తుంది. ఇందులో ఒక మూల స్తంభం. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉన్నది. కానీ గత ఏడాదిగా సుప్రీం కోర్టులో పరిణామాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీసేవిగా ఉన్నాయి. సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయ మూర్తులు తమ విభేదాలను పరిష్కరించలేక పోతే, న్యాయమూర్తులు అందరితో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించుకోవాలె. ఇటువంటి సమస్యల పరిష్కారానికి వ్యవస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలె.

ది ట్రిబ్యూన్

ఇస్రో విజయపరంపర

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని దాటింది. పీఎస్ఎల్వీ-సీ40ని జనవరి 12 ఉదయం వందో ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించి భారత కీర్తి పతాకను సమున్నతంగా నిలిపింది. ఒకేసారి 31 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టి అంతరిక్ష పరిశోధనలో మన ఘనతను ప్రపంచానికి మరోసారి చాటి చెప్పింది. ఈ దఫా పంపిన 31 ఉపగ్రహాల్లో 28 వివిధ దేశాలకు చెందినవి కాగా, మూడు భారత్‌కు చెందిన కార్టోశాట్-2ఇ, మైక్రో, నానో (ఐఎన్ఎస్) ఉపగ్రహాలున్నాయి. ఈసారి పూర్తిగా దేశీయంగా ఉపగ్రహాన్ని నిర్మించి భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రయోగించటం మరో విశేషం. ఒకేసారి బహుళసంఖ్యలో ఉపగ్రహాలను పంపటంలో అమెరికా, రష్యాలాంటి అగ్రరాజ్యాలను సైతం వెనక్కునెట్టి అంతరిక్ష పరిశోధనలో భారత్ అత్యున్నత శిఖరాన నిలుస్తున్నది. 2013లో అమెరికా 29 ఉపగ్రహాలను, ఆ మరుసటి సంవత్సరంలో రష్యా 37 ఉపగ్రహాలను పంపి తమ అంతరిక్షశక్తిని ఘనంగా చెప్పుకున్నాయి. ఆ క్రమంలోనే భారత్ గత ఏడాది ఫిబ్రవరిలో ఏకంగా ఒకే రాకెట్‌తో 104 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపి తాము ఎవరికీ తీసిపోమని చాటిచెప్పింది ఇస్రో. ఈ విజయం అంత సులువుగా అందలేదు. విక్రమ్ సారాబాయి చేసిన కృషి, ఆయన కన్న కలలు సాకారం కావడానికి ఎంతో కాలం పట్టింది. అణుశక్తి పితామహుడు హోమీ బాబా పర్యవేక్షణలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మెట్టుమెట్టుగా ముందుకు సాగింది.

భారత అంతరిక్ష విజయాల వెనుక ఎంతో కృషి ఉన్నది. ప్రారంభంలోనే రాకెట్లను గగనతలంలోకి పంపడం సాధ్యమయ్యే పనికాదు. మొదటి దశలో రష్యా, అమెరికా సాయంతో రాకెట్లను నిర్మించి, అంతరిక్షంలోకి పంపిన ఇస్రో ఆ క్రమంలో ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్నది. వైఫల్యాల నుంచి గుణపాఠాలను నేర్చుకొని ముందుకు పోయింది. గత నెలలో ప్రయోగించతలపెట్టిన నావిగేషన్ ఉపగ్రహం ఐఆర్ఎన్ఎస్-1హెచ్ విఫలమైంది. దీంతో పోలార్ ఉపగ్రహ వాహకనౌక సీరీస్‌లో పీఎస్ఎల్వీ-సీ39 ప్రయోగం విఫలమైంది. అయినా ఆ ఓటమితో కుంగిపోక నాలుగు నెలలు తిరుగకమందే అకుంఠితదీక్షతో పీఎస్ఎల్వీ-సీ40ని దిగ్విజయవంతంగా ప్రయోగించి అవరోధాలెన్ని ఎదురైనా ఆగేది లేదని చాటిచెప్పింది. ఇందులో ప్రధానంగా చెప్పుకోదగినది కార్టోశాట్ సిరీస్‌లో భాగంగా పంపించిన ఉపగ్రహం కార్టోశాట్-2ఇ. ఇది అంతరిక్షం నుంచి భూమి మీద నిర్దిష్ట ప్రదేశానికి సంబంధించిన (మరింత స్పష్టమైన) చిత్రాలను అందించగలుగుతుంది. ఒక చదరపు మీటర్ పరిధిలోని ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించే విధంగా చిత్రాలు తీసి పంపగలిగే శక్తి ఉండటం కార్టోశాట్-2ఇ ప్రత్యేకత. ఈ ఉపగ్రహం భారత్‌కు సరిహద్దుల వెంట ఎదురవుతున్న సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు సహకరించనున్నది. చైనా, పాకిస్థాన్ దేశాలతో సుదీర్ఘమైన సరిహద్దు కలిగి ఉన్న భారత్ సరిహద్దు రక్షణలో కార్టోశాట్-2ఇ ప్రత్యేక పాత్రను పోషించనున్నది. అదను దొరికితే సరిహద్దును దాటేందుకు ప్రయత్నిస్తున్న చైనాకు, చొరబాట్లకు పాల్పడుతున్న పాకిస్థాన్ కుయుక్తులకు కార్టోశాట్ ఉపగ్రహం చెక్ పెట్టనున్నది. దీని సాయంతో సరిహద్దు రక్షణ సామర్థ్యం మరింతగా పెరుగుతుంది.

ఉపగ్రహాలు ఇస్తున్న సమాచారంతోనే ఎక్కడ ఎంత జల సిరులు ఉన్నదీ, సముద్రాల్లో మత్స్యసంపద ఎక్కడ ఎక్కువగా ఉన్నదీ తెలుసుకోగలుగుతున్నాం. నేల స్వభావాన్ని సులభంగా అంచనా వేయగలుగుతున్నాం. అంతరించి పోతున్న జీవరాశిని గుర్తించి కాపాడుకోవడానికి అంతరిక్షంలోని మన ఉపగ్రహాలు ఇస్తున్న సమాచారమే దిక్కు. ఇస్రో శాస్త్ర ప్రయోగాల్లోనే కాదు, ఆర్థిక ఫలితాల్లోనూ ముందున్నది.

ఇప్పటిదాకా వంద ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి పంపిన ఇస్రో ఆధునిక జీవనానికి పునాది వేసింది. శాస్త్ర, సాంకేతిక ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేసి సమాచార, ప్రసార మాధ్యమాల్లో పెద్ద విప్లవాన్నే ఆవిష్కరించింది. ఇంకా జనజీవితానికి ఎదురవుతున్న ఎన్నో సవాళ్లను పరిష్కరించింది. వ్యవసాయం, పరిశ్రమలు, పర్యావరణం.. ఇలా ఏ రంగమైనా కచ్చితమైన లక్ష్యాలతో సమస్యలకు పరిష్కారాలను ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాలు చూపుతున్నాయి. తుఫాను, సునామీలాంటి ప్రమాదకర విపత్తుల రాకపోకల గురించి ముందస్తుగా సమాచారమిచ్చి మన మనుగడకు ఇస్రో ఉపగ్రహాలు అండగా నిలుస్తున్నాయి. ఉపగ్రహాలు ఇస్తున్న సమాచారంతోనే ఎక్కడ ఎంత జల సిరులు ఉన్నదీ, సముద్రాల్లో మత్స్యసంపద ఎక్కడ ఎక్కువగా ఉన్నదీ తెలుసుకోగలుగుతున్నాం. నేల స్వభావాన్ని సులభంగా అంచనా వేయగలుగుతున్నాం. అంతరించి పోతున్న జీవరాశిని గుర్తించి కాపాడుకోవడానికి అంతరిక్షంలోని మన ఉపగ్రహాలు ఇస్తున్న సమాచారమే దిక్కు. ఇస్రో శాస్త్ర ప్రయోగాల్లోనే కాదు, ఆర్థిక ఫలితాల్లోనూ ముందున్నది. విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి పంపడం ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించిపెడుతున్నది. విదేశీ ఉపగ్రహాలను అమెరికా కన్నా తక్కువకు ఇస్రో అంతరిక్షంలోకి పంపిస్తూ ఇతర దేశాల మన్ననలను పొందటం గమనార్హం. ఈ విజయపరంపరలోనే రానున్న రోజులు ఇస్రోకు మరింత కీలకం కానున్నాయి. వరుసగా అనేక ప్రయోగాలున్నాయి. జీఎస్ఎల్వీ ప్రాజెక్టులు ఈ పరంపరలో ఉన్నాయి. చంద్రయాన్-2ను ఈ ఏడాది చివర్లో కానీ, వచ్చే ఏడాది మొదట్లోకానీ చేపట్టే ఆలోచనలో ఇస్రో ఉన్నది. అలాగే ఆదిత్య-1 పేరుతో సౌర వ్యవస్థ అధ్యయనం కోసం రాకెట్ల ప్రయోగానికి ఇస్రో కసరత్తు ప్రారంభించింది. వీటికి తోడుగా హైత్రోపుట్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపేందుకు ఇస్రో ప్రణాళికలు రచిస్తున్నది. దీంతో మరింతగా సమాచార, సాంకేతిక పరిజ్ఞానం మనకు చేరువ కానున్నది. నాలుగు దశాబ్దాల క్రితం ఆర్యభట ఉపగ్రహంతో ఆరంభమైన ఇస్రో ప్రయాణం ఇవ్వాళ శతాధిక లక్ష్యాలతో దూసుకెళ్తున్నది. నిప్పులు చిమ్ముతూ నింగికెగురుతున్నది మన ఉపగ్రహాలే కాదు, మన ఘనతా, మన సత్తా. ఇస్రోకు శత వందనాలు.

జనగళం

పరిశుభ్రతను కాపాడాలి

చెరువులను పునరుద్ధరించే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 'మిషన్ కాకతీయ' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులకు మరమ్మతులు చేస్తున్నది. ఉమ్మడి ప్రభుత్వ నిరాధారణకు గురైన చెరువులు స్వరాష్ట్రంలో జల శోభతో కళకలలాడుతున్నాయి. అలాంటి చెరువుల్లో కొందరు జంతువ్యర్థాలను వేస్తూ కలుషితం చేస్తున్నారు. దీంతో చెరువుల్లోని నీరంతా దుర్గంధపూరితమై జంతువులు కూడా తాగలేని విధంగా తయారవుతున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు దీనిపట్ల తగుచర్యలు తీసుకొని చెరువుల పరిశుభ్రతను కాపాడాలి.

- మార్కొండ రమణ, మన్నెంపల్లి, కరీంనగర్

నిర్ణయం వెనక్కి తీసుకోవాలె

కేంద్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు ఇచ్చే రాయితీని నిలిపివేయనున్నట్లు ప్రకటించటం శోచనీయం. ఈ నిర్ణయంతో 700 కోట్ల భారం హజ్ యాత్రికులపై పడనున్నది. ఈ సబ్సిడీని మైనార్టీ బాలికలు, మహిళల సంక్షేమం కోసం ఉపయోగిస్తామని చెబుతున్నా, హజ్‌యాత్రికుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించుకొని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

-షేక్ మంజూర్, సైదాపురం, యాదాద్రి భువనగిరి జిల్లా

పుస్తక పఠనంతోనే వికాసం

చేతిలో సెల్‌ఫోన్స్ పట్టుకొని నిత్యం యూట్యూబ్ చూడటం, వీడియో గేమ్‌లు ఆడటం నేటితరం పిల్లలకు అలవాటుగా మారింది. ఇది పిల్లల మానసిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పిల్లలచే చిన్నచిన్న కథల పుస్తకాలు చదివిస్తూ వారి దృష్టి మళ్లించాలె. పుస్తక పఠనంతోనే వికాసం ఉంటుందని గ్రహించాలి.

- ఎస్.శ్రీనివాసరాజు, హైదరాబాద్

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

విశ్లేషణ

అశ్విన్ శేఖర్

ప్రజలకు దూరంగా పరిశోధన

పాశ్చాత్య దేశాల్లో ప్రధాన స్రవంతి శాస్త్రవిజ్ఞానానికి సామాన్య ప్రజలకు మధ్య దూరం అంతగా ఉండదు. పరిశోధనా సంస్థలు ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను ఏటా అనేకం చేపడుతుంటాయి. ఇటువంటి కార్యక్రమాలు ఏటా పెరుగుతున్నాయి. భిన్న రంగాలకు చెందిన శాస్త్రవేత్తలు తమ సమయాన్ని, శక్తియుక్తులను వెచ్చించి ప్రజలలో శాస్త్రానికి సంబంధించిన అవగాహన కల్పిస్తూ, స్ఫూర్తిని నింపుతుంటారు. 'స్వేచ్ఛా సమాజంలో ప్రజల సొమ్ముతో పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు, తమ పరిశోధనా విజయాలను ప్రజలతో సంబురంగా పంచుకోవాలె' అంటారు న్యూయార్క్‌లోని హైడెన్ ప్లానిటోరియం డైరెక్టర్, ఖగోళవేత్త, టీవీ ప్రముఖుడు నీల్ డిగ్రాస్.

ప్రపంచంలోనే పెద్దదైన పార్టికల్ యాక్సెలేటర్ లార్జ్ హైడ్రాన్ కొలైడర్ జెనీవాలో ఉన్నది. ఈ పరిశోధనా కేంద్రం ప్రతి రోజూ సందర్శకుల కోసం ఇంగ్లిష్, ఫ్రెంచి భాషలలో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. సెర్న్‌లో శాశ్వత ప్రదర్శనశాలలు ఏర్పాటుచేశారు. ఇక్కడ సెర్న్ పరిశోధనలపై చలన చిత్రాలను చూడవచ్చు. పరిశోధనా సొరంగంలో కొంత భాగాన్ని చూడవచ్చు. శాస్త్రవేత్తలతో మాట్లాడవచ్చు. అనేకమంది సందర్శకులను ఆకట్టుకోవడంలో, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాల కోసం నిధులు కేటాయించడంలో సెర్న్ అగ్రభాగాన ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాల ప్రజలను ఆహ్వానించడంలో ఈ సంస్థ ఎంతో ప్రజాస్వామికంగా వ్యవహరిస్తుంది. నాసాలోనైతే సాధారణ ప్రజల కోసం అనేక ప్రదర్శనలు, కార్యక్రమాలు, టెలిస్కోపులు, ప్రయోగ వేదికలు, ఇంజినీరింగ్ సైట్స్ ఉంటాయి. అమెరికా పౌరులు, గ్రీన్‌కార్డు ఉన్నవారు చక్కగా ఈ కార్యక్రమాలకు వెళ్ళవచ్చు. భారతీయ పౌరులకు అనుమతి పొందడానికి వారం రోజులు పట్టవచ్చు. నాసాలోనే కాదు, పాశ్చాత్య దేశాల్లోని పలు అంతర్జాతీయ పరిశోధనా సంస్థల్లో ప్రజల కోసం శాశ్వత ఎగ్జిబిషన్లు, కార్యక్రమాలు ఉంటాయి.

ప్రజాస్వామ్య సమాజంలో, ప్రజల ధనంతో ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతాయి కనుక, తమ ధనం ఎట్లా ఖర్చవుతున్నదో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుంది అంటారు నాసాలోని జెట్ ప్రొపల్షన్ లాబరేటరీలోని ప్లానెటరీ సైంటిస్ట్ మూర్తి గుడిపాటి. ఈ కారణంగానే నాసా వంటి అంతరిక్ష పరిశోధనా సంస్థలు ప్రజలకు అందుబాటులో ఉండే కార్యక్రమాలను చేపడుతయి. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు సాధారణ భాష లో వివరించలేరు కనుక తాము సాధించిన విజయాలను ప్రజలకు అర్థమయ్యే భాషలో వివరించడానికి ప్రత్యేక సిబ్బందిని నియమిస్తాయి అని వెల్లడించారాయన.

అల్పమైన కారణాలు: యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈసా)లో తాజా అంతరిక్ష కార్యక్రమాలు, అత్యాధునిక పరిశోధనలకు సంబంధించిన ప్రసంగాలను, కార్యక్రమాలను ప్రజల కోసం ఏర్పాటు చేస్తుంటారు. ఇవి ఆ కార్యక్రమాల స్ఫూర్తిని వెల్లడిస్తుంటాయి. ఈ కార్యక్రమాలకు, వర్క్‌షాప్‌లకు సాధారణ ప్రజలు హాజరుకావడం అత్యంత సులభం. ఈసా క్యాంపస్‌లోకి వెళ్ళడానికి భారతీయ పౌరుడు భద్రతాపరమైన అనుమతి పొందాలంటే వారం రోజులు కూడా పట్టదు. నెదర్లాండ్స్‌లోని ఈసా ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న భూ సమీపాల పరిశోధనా విభాగ గ్రహ శాస్త్రవేత్త డెట్లెఫ్ కోశ్చినీ మాటల్లో చెప్పాలంటే- 'మేం ఎన్నో కమ్యూనికేషన్, విద్యా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇవి ఎంతో ప్రాముఖ్యం గలవని నాకు పదేపదే అనిపిస్తుంది. యువతీ యువకులను ఈ కార్యక్రమాలకు ఆకర్షించడం వల్ల, కొత్త తరాన్ని తీర్చిదిద్దగలుగుతాం, భవిష్యత్తును చక్కగా నిర్మించుకోగలుగుతాం'. ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను ఎప్పుడూ నిర్వహించే అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, భారతీయ శాస్త్ర పరిశోధనా సంస్థలు తలుపులు బిడాయించుకొని ఉంటున్నాయనవచ్చు.

భారత్‌లోని కొన్ని సంస్థలు మాత్రం ప్రజలకు చేరవయ్యే కార్యక్రమాలను చక్కగా చేపడుతున్నాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాన్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నది. ఏడాదికి ఒకరోజు ఓపెన్ డే నిర్వహిస్తుంది. ఈ రోజున శాస్త్రవేత్తలను కలుసుకోవచ్చు. ప్రయోగాలను పరిశీలించవచ్చు. ఇదే బెంగళూరులోని థియరిటికల్ సైన్సెస్ అంతర్జాతీయ కేంద్రం (ఐసీటీఎస్) ప్రతి నెలా 'కాపి అండ్ క్యూరియాసిటీ' అనే పేర ఒక ప్రసంగ కార్యక్రమం నిర్వహిస్తుంది. టాటా మౌలిక పరిశోధనా సంస్థ (టీఐఎఫ్ఆర్) 'చాయి అండ్ వై' తరహాలో ఈ ఐసీటీఎస్ కార్యక్రమం ఉంటుంది. ఐటీటీఎస్, టీఐఎఫ్ఆర్ సంస్థలు రెండు అణు ఇంధన శాఖ నిధులను పొందేవే. ఈ సంస్థల శాస్త్రవేత్తలు దేశవ్యాప్తంగా ప్రజలను కలుసుకొని ప్రసంగాలు ఇస్తుంటారు.

మన దగ్గర అంతరిక్ష, అణు పరిశోధనా సంస్థలు ప్రభుత్వ నిధులను భారీగా పొందుతాయి. పరిశోధనలు మాత్రం పరిమితంగా ఉంటాయి. ఉదాహరణకు, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ మాదిరిగా భారత్‌లో కూడా కోల్‌కతాలో ఒక పార్టికల్ యాక్సిలేటర్ ఉన్నది. దీని పేరు వేరియేబుల్ సైక్లోట్రాన్ సెంటర్ (వీఈసీసీ). కానీ మన దేశంలోని సాధారణ ప్రజలెవరూ ఈ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించరు. ఇటువంటి కార్యక్రమాలతో ప్రజలకు సంబంధం లేదు. సామాన్య ప్రజల సంగతి పక్కన పెడుదాం. సైన్స్ బోధించే ఉపాధ్యాయులు కాకున్నా, కనీసం విశ్వవిద్యాలయ అధ్యాపకులైనా ఈ పరిశోధనా సంస్థలకు వెళ్లే అవకాశం ఉండదు. అక్కడ జరిగే పరిశోధనలు ఏమిటో వాళ్ళకు తెలువదు. అందువల్ల చాలా మంది భారతీయులకు అక్కడెక్కడో యూరప్‌లో ఉన్న సెర్న్ గురించి తెలుస్తుంది కానీ, కోల్‌కతాలో ఉన్న వీఈసీసీ గురించి తెలువదు. భారతీయులు యూరప్‌లోని సెర్న్‌ను, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈసా)ని, నాసాను సులభంగా సందర్శించగలరు. కానీ కోల్‌కతాలోని వీసీసీసీని, తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయి అంతరిక్ష కేంద్రాన్ని అంత సులభంగా సందర్శించలేరు. అణు ఇంధన శాఖ, అంతరిక్ష శాఖలను సందర్శించడానికి అనేక ఆంక్షలు ఉంటాయి. ఇందుకు భద్రత, గూఢచర్యం అనే అల్పమైన కారణాలను చూపుతారు.

> భారత్‌లో శాస్త్ర సాంకేతిక సంస్థలకు నిధులను కేటాయించే విధానం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. అందువల్ల అంతరిక్ష, అణు పరిశోధనా సంస్థలకు ప్రజలతో కలిసి పోవాలనే పట్టింపు ఉండదు. ఈ కారణంగా భారత్‌లో పరిశోధనలకు నిధులు ఇచ్చే విధానం మారాల్సిన అవసరం లేదు. అయితే అధికారులు తమ గూళ్ళ నుంచి బయటకు రావలసి ఉన్నది.

అత్యంత భారీ పరిశోధనా సంస్థ అయిన సెర్న్ తమ అతి సున్నితమైన పరిశోదనా కార్యక్రమాన్ని సందర్శకుల నుంచి కాపాడుకోవడానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నది. మరి భారత్‌లోని సంస్థలు ఎందుకు ఏర్పాటు చేసుకోలేవు? కొన్ని సంస్థలు విదేశీ పౌరులు, శాస్త్రవేత్తలు సందర్శించడానికి పెట్టే నిబంధనలు చూస్తే బుర్ర తిరిగిపోతుంది. సందర్శకులతో వ్యవహరించడానికి, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమం చేపట్టడానికి తగిన సిబ్బందిని నియమించుకోవచ్చు. ఇందుకు అవసరమైనంత పరిశోధనా బడ్జెట్ భారత సంస్థలకు ఉన్నది. కానీ ప్రజలకు చేరువ కావాలనే ఆలోచనంటూ ఉండాలె. ప్రభుత్వం పరిశోధనలకు ఇచ్చే బోలెడు నిధులను ఇందుకు ఉపయోగించుకోవచ్చు.

భారత్‌లోని నగరాలలో ఉన్న ప్లానిటోరియంలు ప్రజలకు విజ్ఞానాన్ని చేరవేయడంలో ఎంతో తోడ్పడుతున్నాయి. వీటిని చూసి పరిశోధన సంస్థలు ప్రజలకు ఎట్లా చేరువ కావాలనేది నేర్చుకోవచ్చు. దేశం నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో ప్లానిటోరియం సిబ్బంది, డైరెక్టర్లు ఎంతో కలిమిడిగా వ్యవహరించి వివరిస్తుంటారు. అణు ఇంధన సంస్థ , శాస్త్ర విజ్ఞాన శాఖకు అనుబంధంగా ఉండే స్వయం ప్రతిపత్తిగల పరిశోధనా సంస్థలు ఇటువంటి కార్యక్రమాలను తగినన్ని చేపట్టడం లేదు.

విద్య ద్వారా చేరువ: 'విద్యారంగం ద్వారా ప్రజలను చేరుకోవడం ఒక ప్రధానమైన పార్శ్వం. ఈ కోణంలో నాసా అనేక విధాలైన కార్యక్రమాలను చేపడుతున్నది. కళాశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పాఠశా ల విద్యా సామాగ్రి, అంతరిక్ష విజ్ఞానంపై ఉపాధ్యాయ శిక్షణ, నాసా కేం ద్రాలకు పాఠశాల విద్యార్థుల సందర్శన, సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణిత శాస్త్రాలలో అల్ప సంఖ్యాకవర్గాల ప్రాతినిధ్యం కోసం కార్యకలాపాలు మొదలైన కార్యక్రమాలను చేపడుతున్నదని గుడిపాటి వివరించారు. నాసా శాస్త్రవేత్తలు స్వతహాగా స్థానిక పాఠశాలలకు వెళ్ళి ప్రసంగాలు ఇస్తుంటారు. విద్యార్థులకు సలహాలు ఇస్తుంటారని ఆయన తెలిపారు. నాసా పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడే విధంగా టీవీ చానెల్‌ను ఏర్పా టుచేసింది. నాసా టెక్నాలజీ విద్యార్థుల అనుభవంలోకి తెచ్చే విధంగా ఏటా తమ వసతులకు ప్రజల సందర్శనకు తెరిచి పెట్టే కార్యక్రమాన్ని చేపడుతుంది.

పాశ్చాత్య దేశాల్లో వైజ్ఞానిక సంస్థలు ప్రజలకు చేరువ కావడం ద్వారా ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా కూడగట్టగలుగుతాయి. దీని వల్ల నిధులు పొంది నిలదొక్కుకోగలుగుతాయి. 'అన్ని వయసుల, అన్ని రంగాల వారికి చేరువయే కార్యక్రమాలను చేపట్టగలుగుతున్నాం. విద్యా కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాం'- అంటూ రాయల్ ఆస్ట్రానామికల్ సొసైటీ ఎడ్యుకేషన్, ఔట్‌రీచ్ అండ్ డైవర్సిటీ అధికారి షీలా కణని వివరించారు. ప్రజలు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణిత శాస్త్రాల్లో భాగస్వాములయ్యే విధంగా పురిగొల్పడానికి అంతరిక్ష, ఖగోళ శాస్త్రాలు ఉపయోగపడుతాయని తమ సంస్థ భావిస్తున్నట్టు ఆమె వివరించారు. విద్యార్థులకు గత వర్తమాన ఖగోళవేత్తల గురించి అవగాహన కల్పిస్తాం, రాకెట్లు, తోకచుక్కల గురించి వివరిస్తామని ఆమె తెలిపారు.

భారత్‌లో శాస్త్ర సాంకేతిక సంస్థలకు నిధులను కేటాయించే విధానం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. అందువల్ల అంతరిక్ష, అణు పరిశోధనా సంస్థలకు ప్రజలతో కలిసి పోవాలనే పట్టింపు ఉండదు. ఈ కారణంగా భారత్‌లో పరిశోధనలకు నిధులు ఇచ్చే విధానం మారాల్సిన అవసరం లేదు. అయితే అధికారులు తమ గూళ్ళ నుంచి బయటకు రావలసి ఉన్నది. శాస్త్ర సాంకేతిక సంస్థలు ప్రజలకు చేరకుండా ముడుచుకొని ఉండటం వల్ల, అణు రియాక్టర్లు, అత్యాధునిక ప్రయోగశాలలు, పార్టికల్ డిటెక్టర్లు మొదలైన వాటి పట్ల ప్రజలకు అనుమానాలు పొడసూపుతున్నాయి. వీటిని ప్రజలు చేరుకోలేనంత దూరంగా నెలకొల్పడం వల్ల ఫలితం ఉండదు. డిగ్రాస్ టైసన్ అభిప్రాయపడినట్టు- హైటెక్ సైన్స్ ప్రజలను నమ్మలేనప్పుడు, ప్రజలు హైటెక్ సైన్స్ వల్ల ప్రమాదం ఉందని భావించడంలో ఆశ్చర్యమేముంది?

(వ్యాస రచయిత: నార్వేలోని ఓస్లో విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ ఎర్త్ ఎవల్యూషన్ అండ్ డైనమిక్స్ (సీడ్)పరిశోధనా సంస్థలో ఖగోళ భౌతికవేత్త)

ది వైర్ సౌజన్యంతో..

కేంద్రం ఆదర్శంగా తీసుకోవాలె

తెలంగాణం



డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

బీసీలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా దేశం అభివృద్ధి చెందడం అసాధ్యం. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బాలబాలికలందరికీ 'కేజీ టు పీజీ' విద్యలో భాగంగా నాణ్యమైన ఉచిత విద్యతో పాటుగా, వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించారు. భవిష్యత్తులో ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అందుకోవడానికి, ప్రైవేట్ రంగంలో పోటీపడి ఎదుగడానికి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు గొప్ప అవకాశంగా నిలుస్తాయి.గత ప్రభుత్వాలు అమలుచేసిన ప్రణాళికల్లో శాస్త్రీయత, వాస్తవ దృక్పథం, చిత్తశుద్ధి లోపించడం వల్ల దేశంలో మెజార్టీ జనాభా అయిన బీసీల్లో పేదరికం పోలేదు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

జాతీయంగా చూసినప్పుడు 16 శాతం దాకా పట్టభద్రులున్నారు. కాగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సామాజిక వర్గాల్లో పట్టభద్రులు మూడున్నర శాతం మాత్రమే ఉన్నారని కేంద్రం ప్రకటించిన ఇటీవలి గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వర్గాలను అభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు, బడ్జెట్లు అలాగే ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం. అలాగే కేంద్రం తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలను, లక్ష్యాలను అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా అమలు జరుపాలి.

దేశంలో బీసీల కోసం అమలుచేస్తున్న 27 శాతం రిజర్వేషన్లు వాస్తవికంగా గణాంకాలు తీస్తే, విద్యా, ఉద్యోగరంగాల్లో 7 నుంచి 11శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి. బ్యాక్‌లాగ్ పోస్టులు బీసీలకు ఉండాలన్న నియమం లేనందువల్ల, అర్హతలు ఉన్నవారిని కూడా ఏవో కారణాలు చూపి నిరాకరించి, జనరల్ క్యాటగిరిలో కలుపడం వల్ల ఈ దుస్థితి ఏర్పడుతున్నది. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ విద్య, నైపుణ్యాల శిక్షణలు, కులవృత్తుల ఆధునీకరణ, గ్రామీణ ఉపాధి కల్పన, అభివృద్ధి ప్రణాళికల విస్తరణ, నూతన జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇలా ప్రజలకు, ప్రభుత్వం మరింత అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలు స్ఫూర్తిపొంది, చైతన్యంతో ఆధునిక, వైవిధ్యపూరిత ఉపాధి అవకాశాలు పొందగలుగుతున్నారు. ఇది చాలా లోతైన దీర్ఘకాలికమైన లక్ష్యాలను సాధించగలుగుతున్నారు.

మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు 1989లో కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో 27 శాతం రిజర్వేషన్లను ఓబీసీలకు వీపీ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు. దీనికి వ్యతిరేకంగా రిజర్వేషన్ల వ్యతిరేకులు ఉద్యమించడంతో ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ ఇందిరా సాహ్ని సుప్రీంకోర్టులో కేసు వేయగా, 1993 సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఓబీసీలకు రిజర్వేషన్లను కొనసాగిస్తూనే, ఓబీసీల జనాభాను శాస్త్రీయగా లెక్కలు తీయాలని సూచించింది. అయినా 20 ఏండ్ల తర్వాత యూపీఏ ప్రభుత్వం కులాలవారీగా జనాభా లెక్కలను 2011లో మొదలుపెట్టి పూర్తిచేసింది. అయితే ప్రభుత్వం ప్రకటించిన గణాంకాలతో పాటు కులాలవారీ వివరాలను వెల్లడించలేదు. తిరిగి అన్ని రాజకీయ పార్టీలు విమర్శించడంతో అరవింద్ పనగారియా అధ్యక్షతన నిపుణుల కమిటీ వేసింది. సేకరించిన కులాల వారి లెక్కల వివరాలను వెంటనే ప్రకటించాలని బీసీలు డిమాండ్ చేస్తుంటే గోత్రాలు, ఇంటిపేర్లు, పర్యాయపదాలు, ఉపకులాలు, వగైరా 46 లక్షల వరకున్నాయని వీటిని వర్గీకరించాలని ఈ నిపుణుల కమిటీకి కేంద్రప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇదంతా ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నది. కాలయాపనతో కులం వివరాలను ప్రకటించకుండా కుంటి సాకుతో కేంద్ర ప్రభుత్వం తప్పించుకుంటున్నదనే విమర్శలు ఎదుర్కొంటున్నది. అరవిం ద్ పనగారియా నీతి అయోగ్ ఉపాధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

> నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో పోటీపడే విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చేయూతనందించడం ప్రథమ కర్తవ్యం. ఈ విషయాన్ని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం అనేక రంగాల్లో స్టార్టప్‌లు, గురుకుల విద్యాలయాల ప్రత్యేక డైరెక్టరేట్, ఎంబీసీ ఆర్థిక కార్పొరేషన్, ప్రత్యేక నైపుణ్యాల శిక్షణ, కులాలవారీగా సమగ్ర పథకాలను అమల్లోకి తేవడానికి సమగ్ర అధ్యయనానికి ముందుకువచ్చింది.

అయితే మరి నిపుణుల కమిటీ ఏ మేరకు కులగణన వివరాలను విశ్లేషించిందో, అసలు ఆ పని ఏ దశలో ఉందో కేంద్రం స్పష్టం చేయాల్సి ఉన్నది.

సగం జనాభా అయిన బీసీలకు, వారి అభివృద్ధికి రాజ్యాంగపరంగా గాని, బడ్జెట్ల రూపకల్పన ద్వారా గాని ఎలాంటి చట్టబద్ధ హక్కులు కల్పించలేదు. డెబ్భై ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా యాభై శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు కేంద్రంలో ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేయాలని స్వయంగా ప్రధానిని కలిసి వినతిపత్రం సమర్పించటం బీసీల పట్ల కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనం.

జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాలు, పెంపొందాలి. సగం జనాభా కోసం 'ప్రత్యేక బీసీ బడ్జెట్' ప్రవేశపెట్టాలి. దీని సక్రమ అమలుకు రాజ్యాంగబద్ధ హక్కులు కలిగిన బీసీ కమిషన్‌కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలి. రోస్టర్ అమలుచేయని ప్రభుత్వ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వచ్చే బడ్జెట్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయించడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం శుభపరిణామం.

బీసీల అభివృద్ధికి ప్రత్యేకంగా శాస్త్రీయ దృక్పథంతో ప్రణాళికలు రూపొందించి అమల్లోకి తేవాలి. దామాషా ప్రకారం బడ్జెట్లు కేటాయించాలి. ప్రత్యేక విద్యాసంస్థలు, ప్రత్యేక పారిశ్రామిక రంగం, ప్రత్యేక శిక్షణారంగాలు నెలకొల్పి అమలుచేయాలి. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తేనున్న ప్రణాళికలను కేంద్రం, దేశవ్యాప్తంగా అమలుకు సిద్ధపడితే దేశంలోని సగం జనాభా అయిన బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుంది.

నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో పోటీపడే విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చేయూతనందించడం ప్రథమ కర్తవ్యం. ఈ విషయాన్ని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం అనేక రంగాల్లో స్టార్టప్‌లు, గురుకుల విద్యాలయాల ప్రత్యేక డైరెక్టరేట్, ఎంబీసీ ఆర్థిక కార్పొరేషన్, ప్రత్యేక నైపుణ్యాల శిక్షణ, కులాలవారీగా సమగ్ర పథకాలను అమల్లోకి తేవడానికి సమగ్ర అధ్యయనానికి ముందుకువచ్చింది. పలు పథకాలను సాహసోపేతంగా అమల్లోకి తెచ్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నది.

(వ్యాసకర్త: రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు)

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078, Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

పాకిస్థాన్‌పై భారత సైన్యం ప్రతీకారం

- పరస్పర కాల్పుల్లో ఏడుగురు పాక్ సైనికులు హతం
- చొరబాటుకు యత్నించిన ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన సైన్యం



జమ్ము/ శ్రీనగర్: నిత్యం కాల్పుల ఉల్లంఘనకు పాల్పడుతూ రెచ్చగొడుతున్న పాక్‌పై.. భారత సైన్యం సోమవారం ప్రతీకారం తీర్చుకున్నది. భారత సైన్యం కాల్పుల్లో ఏడుగురు పాకిస్థాన్ సైనికులు హతమయ్యారు. మరోవైపు కశ్మీర్‌లోకి చొరబాటుకు యత్నించిన ఐదుగురు జైషే మహమ్మద్ ఉగ్రవాదులను కూడా సైన్యం మట్టుబెట్టింది. ఉగ్రవాదుల పట్ల పాకిస్థాన్ కఠినంగా వ్యవహరించకపోతే తాము ఇతర చర్యలు చేపట్టాల్సి వస్తుందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ హెచ్చరించిన రోజే ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ సైన్యం కాల్పుల ఉల్లంఘనకు పాల్పడుతూ పూంచ్ జిల్లా మెందర్ సెక్టార్‌లో సైనిక శిబిరాలపై కాల్పులకు పాల్పడుతుండటంతో భారత బలగాలు అప్రమత్తమైనట్లు సీనియర్ సైనికాధికారి ఒకరు తెలిపారు. పరస్పర కాల్పుల్లో పాకిస్థాన్‌కు చెందిన ఏడుగురు సైనికులు హతమవ్వగా.. నలుగురు గాయపడ్డారు. మరోవైపు కశ్మీర్‌లోని యూరీ సెక్టార్‌లో నియంత్రణ రేఖను దాటి భారత్‌లోకి చొరబడేందుకు యత్నించిన ఐదుగురు జైషే మహమ్మద్ ఉగ్రవాదులను భారత సైన్యం మట్టుబెట్టింది.

జల్లికట్టులో నలుగురు మృతి

విజేతలకు భారీ బహుమతులు ప్రకటించిన తమిళనాడు ప్రభుత్వం, రాజకీయ పార్టీలు



మదురై, జనవరి 16: సంక్రాంతి సందర్భంగా తమిళనాడులో నిర్వహించే సంప్రదాయ క్రీడ జల్లికట్టు(పరుగెత్తుతున్న ఎద్దులను నిలువరించడం)లో ఇప్పటి వరకు నలుగురు మృతిచెందారు. సోమవారం పలమేడు జల్లిలో 19 ఏండ్ల యువకుడు మరణించగా, మంగళవారం శివగంగలో ఇద్దరు, తిరుచిరాపల్లిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. జల్లికట్టులో ఈ విధంగా పలువురు గాయపడుతూ, ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ తమిళనాడు ప్రభుత్వం, పలు రాజకీయ పార్టీలు జల్లికట్టును ప్రోత్సహిస్తూ ప్రకటనలు చేయడం విశేషం. మంచి ప్రదర్శన చూపిన వృషభాల యజమానులకు విలాసవంతమైన కార్లను అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తాము సింగపూర్ విమాన టిక్కెట్లు ఇస్తామని ఏఐఏడీఎంకే తిరుగుబాటు నాయకుడు దినకరన్ ప్రకటించారు. విజేతలకు బంగారు ఉంగరాలు అందజేస్తామని డీఎంకే ప్రకటన చేసింది. ఇప్పటికే మదురైలో విజేతలకు కార్లు, సింగపూర్ విమాన టిక్కెట్లు అందజేశారు. ఈ ఉత్సవాల్లో తమిళనాడు సీఎం పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం పాల్గొన్నారు.

నన్ను చంపేందుకు కుట్ర!

పాతకేసుల్ని తిరగదోడుతూ.. నా గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు
రెండు రాష్ట్రాల పోలీసులు వెంటపడుతున్నారు
నన్ను ఎన్‌కౌంటర్ చేద్దామనుకుంటున్నారు
వీహెచ్‌పీ నేత ప్రవీణ్ తొగాడియా సంచలన ఆరోపణలు
త్వరలో వివరాలు బయటపెడుతానని వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న తొగాడియా

అహ్మదాబాద్, జనవరి 16: ఆచూకీ తెలియకుండా పోయి, చివరకు అపస్మారక స్థితిలో దవాఖానలో కనిపించిన విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా(62) మంగళవారం మీడియా ముందుకు వచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చంద్రమణి ప్రైవేటు దవాఖానలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనను చంపేందుకు కుట్ర పన్నారంటూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. 'నా గొంతు నొక్కేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఆరోపించారు. ఎన్‌కౌంటర్‌లో తనను అంతమొందించేందుకు కుట్ర జరుగుతున్నట్టు తెలియడంతో ఆటోలో నుంచి పారిపోయానని తొగాడియా వెల్లడించారు. 'పదేండ్ల కిందటి పాతకేసులో నన్ను టార్గెట్ చేశారు. రాజస్థాన్, గుజరాత్ పోలీసులు నన్ను అరెస్టు చేసేందుకు వచ్చారు. ఎన్‌కౌంటర్‌లో చంపేందుకు వారు ప్లాన్ చేసినట్లు నాకు తెలిసింది' అని ఆయన వివరించారు. 'నా గొంతు వినిపించకుండా చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. రామమందిరం, గోవధ నిషేధ చట్టం, కశ్మీర్ పండిట్ల హక్కులు, రైతుల సంక్షేమ పథకాలు తదితర అంశాలపై నేను మాట్లాడాను. అందుకే నా గొంతు నొక్కాలనుకుంటున్నారు' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. 'నిన్న (సోమవారం) ఉదయం నేను పూజలో ఉన్నాను. గుజరాత్ పోలీసులతో కలిసి పెద్ద సంఖ్యలో రాజస్థాన్ పోలీసులు నా కోసం వస్తున్నారన్న సమాచారం అందింది. వాళ్లు నన్ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారని తెలిసింది. ఓ వీహెచ్‌పీ కార్యకర్తతో కలిసి తల్తేజ్ ప్రాంతంలో తలదాచుకున్నాను. అక్కడినుంచే రాజస్థాన్ ముఖ్యమంత్రి (వసుంధరా రాజే)తోను, హోంమంత్రి(గులాబ్‌చంద్ కటారియా)తోనూ మాట్లాడేందుకు ప్రయత్నించాను. కానీ తమ పోలీసులెవరూ అలా రాలేదని వారు చెప్పారు. దాంతో అనుమానం మరింత తీవ్రమైంది. అందుకే ఫోన్ ఆఫ్ చేశాను' అని తొగాడియా వివరించారు. తాను నేరుగా జైపూర్ వెళ్లి గంగాపుర్ కోర్టులో లొంగిపోదామనుకున్నానని, కానీ ఇంతలోనే కళ్లుతిరిగి పడిపోవడంతో స్పృహ కోల్పోయానని చెప్పారు. దవాఖాన నుంచి బయటకు రాగానే కోర్టులో లొంగిపోతానన్నారు. తనను అరెస్టు చేసేందుకు పోలీసులు వచ్చిన విషయం అటు రాజస్థాన్ ముఖ్యమంత్రికి, ఇటు గుజరాత్ ప్రభుత్వానికి తెలియకుండా ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాతకేసులన్నింటిని తిరగదోడించి, తనను అరెస్టు చేసేందుకు, వీలైతే ఎన్‌కౌంటర్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. రాజస్థాన్‌లో తనపై ఎలాంటి కేసూ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియకుండా ఎవరి ఆదేశాల మేరకు పోలీసులు వచ్చారో తనకు తెలుసని చెప్పారు.

విచారణకు కాంగ్రెస్ డిమాండ్ హార్దిక్ పరామర్శ

ప్రవీణ్ తొగాడియా హత్యకు కుట్ర పన్నారన్న ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ ముంబై శాఖ అధ్యక్షుడు సంజయ్ నిరుపమ్, గుజరాత్ నేత అర్జున్ మోద్వాడియా డిమాండ్ చేశారు. రాజస్థాన్ పోలీసులు ఎన్‌కౌంటర్ (బూటకపు ఎన్‌కౌంటర్)తోపాటు బీజేపీకి వ్యతిరేకంగా గొంతువిప్పినవారి గతి ఏమిటో మాకు కూడా తెలుసని అన్నారు. తొగాడియాతో తమకు రాజకీయ వైరుధ్యాలున్నా, మానవీయ కోణంలో కాంగ్రెస్ ఆయనకు అండగా నిలుస్తుందని చెప్పారు. పాటిదార్ అనామత్ ఆందోళన్ నేత హార్దిక్ పటేల్ దవాఖానకు వెళ్లి తొగాడియాను పరామర్శించారు.

కలిసి పనిచేద్దాం

ఇజ్రాయెల్ రక్షణ సంస్థలకు ప్రధాని మోదీ ఆహ్వానం

ఉగ్రవాద నిరోధక చర్యల్లో పరస్పర సహకారాన్ని ప్రస్తావించిన నెతన్యాహు

తొమ్మిది ఒప్పందాలపై ఇరుదేశాల సంతకం



మీడియా సమావేశంలో మోదీ, నెతన్యాహు ఆలింగనం

న్యూఢిల్లీ, జనవరి 16: రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ, అభివృద్ధిలో భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని ప్రధాని నరేంద్రమోదీ ఇజ్రాయెల్ రక్షణ సంస్థలను ఆహ్వానించారు. భారత పర్యటనకు వచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పలు వ్యూహాత్మక అంశాలపై ఆయన చర్చించారు. భారత్-ఇజ్రాయెల్ దేశాల మధ్య 25 ఏండ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఉభయ దేశాలు సోమవారం తొమ్మిది ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. సైబర్ సెక్యూరిటీ, చమురు, గ్యాస్, ఆయుష్ తదితర అంశాలపై ఈ ఒప్పందాలున్నాయి. వ్యవసాయం, శాస్త్ర సాంకేతికత, భద్రత వంటి 'ప్రజల' జీవితాలకు సంబంధించిన రంగాల్లో సహకారాన్ని భారత్, ఇజ్రాయెల్ మరింత బలోపేతం చేసుకుంటాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) రంగాన్ని సరళీకరించిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన ఇజ్రాయెల్ కంపెనీలను ఆహ్వానించారు. నెతన్యాహుతో కలిసి మోదీ మీడియాతో మాట్లాడారు. అంతకుముందు చర్చల సందర్భంగా, ఇటీవల ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా భారత్ ఓటు వేసిన అంశం ప్రస్తావనకు వచ్చింది. జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా అమెరికా గుర్తించడాన్ని 127 దేశాలతోపాటు భారత్ కూడా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. వ్యవసాయం, ఉగ్రవాద నిరోధక చర్యల్లో పరస్పర సహకారం అంశాన్ని నెతన్యాహు ప్రముఖంగా ప్రస్తావించారు. ఉభయ దేశాలు ఉగ్రవాదం సమస్యను ఎదుర్కొంటున్నాయని, అయితే తాము పంటిని బిగబట్టి ఉగ్రవాదంపై పోరాడుతున్నామని, ఎన్నడూ వారికి లొంగిపోలేదని చెప్పారు. రానున్న 25 ఏండ్లు ఉభయ దేశాల మధ్య బంధం మరింత బలోపేతం కావడానికి మంచి అవకాశమని ఇద్దరు ప్రధానులు అభిప్రాయపడ్డారు. అనంతరం ఇఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. ప్రపంచ శాంతికి, భద్రతకు ఉగ్రవాదం పెను ముప్పుగా మారిందని, అది ఏ రూపంలో ఉన్నా, ఎటువంటి పరిస్థితుల్లోనూ దానిని సమర్థించరాదని ఉభయ దేశాలు పునరుద్ఘాటించాయి. అంతకుముందు మీడియా సమావేశానికి నెతన్యాహును మోదీ హీబ్రూ భాషలో ఆహ్వానించగా, 'మీరు విప్లవనాయకుడు' అంటూ ఇజ్రాయెల్ ప్రధాని మోదీని ప్రశంసించారు. ఇద్దరూ అనేకమార్లు కరచాలనం, ఆలింగనం చేసుకున్నారు.

త్వరలో మరిన్ని సంస్కరణలు: మోదీ

సులభ వాణిజ్య విధానాన్ని మెరుగుపరిచేందుకు త్వరలో మరిన్ని సంస్కరణలు చేపట్టనున్నామని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన భారత్-ఇజ్రాయెల్ వాణిజ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, భారత్‌కు భారీ అభివృద్ధి ఎజెండా ఉన్నదని, అనేక అవకాశాలను కల్పిస్తున్నామని, వీటిని అందిపుచ్చుకొనేందుకు ముందుకు రావాలని ఆయన ఇజ్రాయెల్ కంపెనీలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరు ప్రధానులు 'భారత్-ఇజ్రాయెల్ పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధి, సాంకేతిక సృజనాత్మక నిధి'ని ప్రారంభించారు.



తాజ్‌మహల్‌ను సందర్శించిన నెతన్యాహు దంపతులు

భారత పర్యటనలో ఉన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం తాజ్‌మహల్‌ను సందర్శించారు. భార్య సారాతో కలిసి వచ్చిన ఆయనకు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆగ్రా ప్రజలు ఘనస్వాగతం పలికారు. తాజ్‌మహల్ గొప్పతనాన్ని అధికారులు నెతన్యాహు దంపతులకు వివరించారు. తాజ్ సందర్శన అనంతరం ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రధాని పర్యటన సందర్భంగా తాజ్‌మహల్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. రెండు గంటల పాటు సందర్శకులను తాజ్‌మహల్‌లో పలికి అనుమతించలేదు.

పార్లమెంట్‌లో కొత్త డైనింగ్ హాల్



కిచెన్, డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్ సుమిత్రా మహాజన్, జితేందర్ రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఢిల్లీలోని పార్లమెంట్‌లో అత్యాధునిక వసతులు, సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన వంట గది, డైనింగ్‌హాల్ అందుబాటులోకి వచ్చాయి. పార్లమెంట్ అనెక్స్ భవనంలో నిర్మించిన వంట గది, డైనింగ్‌హాల్‌ను లోక్‌సభ ఫుడ్ కమిటీ చైర్మన్, టీఆర్‌ఎస్ లోక్‌సభ పక్ష నేత ఏపీ జితేందర్‌రెడ్డితో కలిసి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రారంభించారు. ఇందులో దాదాపు వెయ్యి మంది భోజనం చేసే వసతి ఏర్పాటు చేశారు.

మోదీకి నెతన్యాహు బహుమతి

ఉప్పునీటి శుద్ధీకరణ వాహనాన్ని అందించనున్న ఇజ్రాయెల్ ప్రధాని

జెరూసలేం, జనవరి 16: ప్రధాని మోదీ కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అరుదైన బహుమతిని వెంటతెచ్చారు. ఉప్పునీటిని స్వచ్ఛమైన తాగునీరుగా మార్చే లవణరహిత వాహనాన్ని ఆయన మోదీకి బహూకరించనున్నారు. గత ఏడాది ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ ఓల్గా బీచ్‌లో నెతన్యాహుతో కలిసి షికారుచేశారు. సముద్ర జలాన్ని తాగునీటిగా మార్చే వాహనం గురించి నెతన్యాహు వివరించడంతో మోదీ దానిపై ముచ్చటపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న నెతన్యాహు మోదీకోసం గాల్-మొబైల్ సంస్థ తయారు చేసిన ఉప్పునీటి శుద్ధీకరణ వాహనాన్ని ప్రత్యేకంగా బహూకరించేందుకు తీసుకొచ్చారు. రూ. 7.1లక్షల విలువచేసే ఈ వాహనం రోజుకు 20వేల లీటర్ల సముద్రజలాలను, 80వేల లీటర్ల బురదనీటిని స్వచ్ఛమైన తాగునీరుగా మారుస్తుంది. ఢిల్లీకి చేరిన ఆ వాహనాన్ని భుజ్‌కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత పర్యటనలో ఉన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుకు ఘనస్వాగతం పలికేందుకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తున్నది.

బెనజీర్‌ను మేమే చంపాం

తాజా పుస్తకంలో ప్రకటించిన తాలిబన్



ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీప్రధాని బెనజీర్ భుట్టోను హత్యచేసింది తామేనని తెహరీక్-ఏ-తాలిబన్ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు తాలిబన్ నాయకుడు అబూ మన్సూర్ అసీమ్ ముఫ్తీ నూర్‌వలీ సోమవారం విడుదల చేసిన పుస్తకంలో వెల్లడించారు. డిసెంబర్ 27, 2007లో జరిగిన ఎన్నికలసభలో బెనజీర్ భుట్టోపై ఆత్మాహుతిదళం దాడిచేసింది. ఆత్మాహుతి దళసభ్యుడు బిలాల్ అలియాస్ సయీద్, ఇక్రాముల్లా ఈ హత్యకు పాల్పడినట్టు నూర్‌వలీ తన పుస్తకంలో వెల్లడించారు. తొలుత భుట్టో మెడభాగంలో కాల్పులు జరిపాడని.. అనంతరం ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడని నూర్‌వలీ పేర్కొన్నారు. పాక్ ప్రభుత్వం భుట్టోకు సరైన భద్రతను కల్పించకపోవడం వల్లే తాము హత్య చేయగలిగామని నూర్‌వలీ తెలిపారు.

'షాలోం.. బహుత్ ఖుషీ..!'

తొమ్మిదేండ్ల తర్వాత ముంబై చేరిన మోషె



ముంబై, జనవరి 16: ముంబై పేలుళ్ల నుంచి బయటపడిన 11 ఏళ్ల బాలుడు మోషె భారత్ వచ్చాడు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటన సందర్భంగా అతనితోపాటు వచ్చిన మోషె మంగళవారం ముంబై చేరుకున్నాడు. తొమ్మిదేండ్ల క్రితం 2008 నవంబర్ 26న పాకిస్థాన్ టెర్రరిస్టుల దాడిలో మోషె తల్లిదండ్రుల్ని కోల్పోయాడు. నారిమన్‌హౌస్ వద్ద జరిగిన కాల్పుల్లో మోషె తండ్రి రబ్బీ గవ్రీల్ హోల్ట్స్‌బర్గ్, తల్లి రివ్కా హతమయ్యారు. అప్పుడు మోషె వయసు రెండేండ్లు. ఆయనను కాపాడిన పనిమనిషి ఇజ్రాయెల్‌లో ఉన్న మోషె అమ్మమ్మ, తాతయ్యల వద్దకు చేర్చింది. తిరిగి తొమ్మిదేండ్ల తర్వాత మోషె ముంబైలో అడుగుపెట్టాడు. 'షాలోం.. బహుత్ ఖుషీ (చాలా సంతోషంగా ఉంది)' అని మోషె మీడియా ముందు సిగ్గుపడుతూ చెప్పాడు.

హెడ్‌కానిస్టేబుల్ కాల్పులు.. ముగ్గురి మృతి

పుణె: స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (ఎస్సార్పీఎఫ్)లో పనిచేస్తున్న భారత రిజర్వు బెటాలియన్ (ఐఆర్బీ)కి చెందిన హెడ్ కానిస్టేబుల్ జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. మహారాష్ట్రలోని పుణెకు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న దౌండ్ పట్టణంలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకున్నదని చెప్పారు.ఘటన తర్వాత నిందితుడు ఇంట్లోకి వెళ్లి తాళం వేసుకున్నాడని, బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని పోలీసులు చెప్పారు.

సమసిపోని 'సుప్రీం' వివాదం

అసంతృప్త జడ్జీలతో ప్రధాన న్యాయమూర్తి భేటీ ❑ నేడు కూడా చర్చలు జరిపే అవకాశం



న్యూఢిల్లీ, జనవరి 16: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సుప్రీంకోర్టు వివాదం ఇంకా సమసిపోలేదు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దీపక్ మిశ్రా.. తనపై ఆరోపణలు గుప్పించిన నలుగురు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులతో మంగళవారం ఉదయం సమావేశమయ్యారు. జస్టిస్ ఏకే సిక్రి, జస్టిస్ అరుణ్‌మిశ్రా, మరో న్యాయమూర్తి కూడా ఈ భేటీలో ఉన్నారు. సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ చలమేశ్వర్, రంజన్ గొగోయ్, మదన్ బీ లోకూర్, కురియన్ జోసెఫ్ లేవనెత్తిన అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. తమ మధ్య నెలకొన్న విభేదాల పరిష్కారానికి ఇదే సరైన వేదికగా న్యాయమూర్తులందరూ అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. అనంతరం న్యాయమూర్తులు తమ తమ విధులకు హాజరయ్యారు. సుప్రీంకోర్టులో పాలనావ్యవస్థ గాడి తప్పిందని, కేసుల కేటాయింపు సరిగా జరుగడంలేదని ఆరోపిస్తూ జస్టిస్ చలమేశ్వర్ నేతృత్వంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యామూర్తులు నలుగురు శుక్రవారం మీడియా ఎదుటకు వచ్చి మాట్లాడిన విషయం తెలిసిందే.ఈ ఘటన తర్వాత ప్రధాన న్యాయమూర్తితో వారు భేటీ కావడం ఇదే మొదటిసారి. అయితే న్యాయవ్యవస్థలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలిగించే దిశగా ఇది తొలి ప్రయత్నమని భావిస్తున్నారు. బుధవారం కూడా వారు మరోసారి భేటీకానున్నట్లు తెలిసింది. ఈ వారాంతానికల్లా ప్రతిష్టంభన తొలుగుతుందని భావిస్తున్నట్లు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్ సింగ్ మీడియాకు వెల్లడించారు. మరోవైపు.. కీలకమైన ఎనిమిది కేసుల విచారణకు సీజేఐ దీపక్‌మిశ్రా మంగళవారం ప్రకటించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో ఆ నలుగురి పేర్లు లేకపోవడంతో సంక్షోభానికి తెరపడలేదనే భావిస్తున్నారు.

ఇంకా సమసిపోలేదు : అటార్నీ జనరల్

న్యాయవ్యవస్థలో ఏర్పడిన సంక్షోభం ఇంకా సమసిపోలేదని అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ చెప్పారు. 'అదంతా టీకప్పులో తుఫాను. అంతా సద్దుమణిగింది' అంటూ సోమవారం వ్యాఖ్యానించిన వేణుగోపాల్ మంగళవారం సంక్షోభం ఇంకా కొనసాగుతుందని మాటమార్చారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతానికి సంక్షోభమేదీ లేదని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) చైర్మన్ మానన్‌కుమార్ మిశ్రా అన్నారు. అతిత్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొంటాయని అన్నారు.

అందరికీ అన్నివిషయాలూ తెలియాలి

లోయా మృతిపై సుప్రీంకోర్టు

సీబీఐ ప్రత్యేక జడ్జీ జస్టిస్ బీహెచ్ లోయా మృతిపై దాచి ఉంచాల్సింది ఏమీ లేదని, అందరికీ అన్ని విషయాలూ తెలియాలని జస్టిస్ అరుణ్‌మిశ్రా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం వ్యాఖ్యానించింది. ఈ కేసుపై స్వతంత్ర దర్యాప్తు జరుపాలని కోరుతున్న పిటిషనర్లకు లోయా మృతికి సంబంధించిన దస్త్రాలన్నింటినీ అందజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. లోయా మృతికి సంబంధించిన పోస్టుమార్టం, ఇతర నివేదికలను మహారాష్ట్ర ప్రభుత్వం సీల్డ్ కవర్‌లో ధర్మాసనానికి అందజేసింది. ఇందులో రహస్య సమాచారం ఉన్నందున పిటిషనర్లకు, ప్రజలకు తెలియకూడదని మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే కోర్టును కోరారు. ఆ నివేదికల్లో ఏముందో తెలియకపోతే తామెలా వాదించగలుగుతామని పిటిషనర్లు ప్రశ్నించారు. దీంతో అందరికీ అన్ని విషయాలూ తెలియాలనిధర్మాసనం ఆదేశించింది.

లోయా కేసు విచారిస్తున్న న్యాయమూర్తి మనస్తాపం

సీబీఐ ప్రత్యేక జడ్జీ బీహెచ్ లోయా మృతిపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ మిశ్రా మనస్తాపం చెందారు. ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రాతో జరిగిన న్యాయమూర్తుల భేటీలో ఆయన ఆవేదనకు లోనయ్యారు. నలుగురు న్యాయమూర్తులు.. లోయా కేసు విచారణను జూనియర్ జడ్జికి ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేయడం ద్వారా పరోక్షంగా తనను నిందించారని చెప్పారు.

ఆధార్ వినియోగదారులకు 'ముఖ గుర్తింపు'

'ఫేస్ రికగ్నిషన్' ఫీచర్‌ను చేరుస్తున్నట్లు యూఐడీఏఐ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 16: ఆధార్‌కు సంబంధించి కొత్త ఫీచర్ అందుబాటులోకి రానున్నది. ప్రస్తుతమున్న వేలిముద్రల, రెటీనా గుర్తింపు విధానాలకు అదనంగా ఇకపై ఆధార్ నెంబర్ పొందాలంటే ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) కూడా చేసుకోవాల్సి ఉంటుంది. ఈమేరకు ఈ ఏడాది జూలై 1 నుంచి కొత్త ఫేస్ రికగ్నిషన్ ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) మంగళవారం ప్రకటించింది. బయోమెట్రిక్ వెరిఫికేషన్‌లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించేందుకే కొత్త విధానాన్ని తీసుకొస్తున్నట్లు యూఐడీఏఐ తెలిపింది. చేతివేళ్ల అరుగుదల కారణంగా చాలామంది వృద్ధులు, వృత్తి పనివాళ్లు వేలిముద్రల్ని కోల్పోతున్నారని, అలాంటివారికి బయోమెట్రిక్ గుర్తింపు కష్టమవుతున్నదని పేర్కొన్నది. ముఖ గుర్తింపు ఫీచర్‌ను.. వేలిముద్రలు, ఐరిస్ లేదా ఓటీపీల్లో ఏదో ఒకదానితో కలిసి పనిచేసేలా తీర్చిదిద్దుతున్నట్లు యూఐడీఏఐ వెల్లడించింది. ఆధార్ భద్రతకు సంబంధించి ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో యూఐడీఏఐ పలు చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే ఆధార్ సంఖ్యకు ప్రత్యామ్నాయంగా వర్చ్యువల్ ఐడీని ప్రవేశపెడుతామని ప్రకటించిన విషయ తెలిసిందే.

ఖాప్ పంచాయితీలకు మొట్టికాయలు

మేజర్లయిన యువతీ, యువకుల కులాంతర వివాహాలను ప్రశ్నించడం చట్టవ్యతిరేకం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జనవరి 16: మేజర్ అయిన అబ్బాయిలు, అమ్మాయిలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకుంటే ఖాప్ పంచాయత్, వ్యక్తులు లేదా సమాజం ప్రశ్నించకూడదని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టంచేసింది. అలా చేయడం చట్టవ్యతిరేకమని పేర్కొన్నది. దీనిపై గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ ఘటనల్లో న్యాయ సలహా కోరుతూ అమికస్ క్యూరీని కూడా నియమించింది. సదరు అమికస్ క్యూరీగా ఉన్న రాజు రామచంద్రన్ తాజాగా నివేదిక సమర్పించారు. సీబీఐ పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మణిపూర్‌లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లు, చట్టవ్యతిరేక హత్యలపై తాము ఆదేశించినా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయలేదని మండిపడింది.

రైలులో లోయర్ బెర్తులకు టిక్కెట్ ధర ఎక్కువ

న్యూఢిల్లీ: పండుగల సీజన్‌లో రైలు ప్రయాణికులు లోయర్ బెర్తులు కావాలనుకుంటే కొంత డబ్బును ఎక్కువగా చెల్లించాలని రైల్వే ప్యానల్ కమిటీ సిఫారసు చేసింది. రైలు టిక్కెట్ల ధరలపై సమీక్షించిన ఈ కమిటీ తన నివేదికను రైల్వే బోర్డుకు సోమవారం అందజేసింది. విమాన ప్రయాణికులు ముందు సీట్ల కోసం కొంత సొమ్మును అధికంగా చెల్లిస్తున్నారని, ఈ విధానాన్ని రైల్వే ప్రయాణికులకు కూడా వర్తింపజేయాలని సూచించింది.

త్వరలో ఆన్‌లైన్ డిగ్రీ కోర్సులు: కేంద్రం

న్యూఢిల్లీ: నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) నుంచి ఏ-ప్లస్, ఏ-ప్లస్ ప్లస్ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల ద్వారా త్వరలో ఆన్‌లైన్ డిగ్రీ కోర్సుల్ని అందించనున్నట్లు కేంద్రమంత్రి ప్రకాశ్ జావ్‌దేకర్ మంగళవారం వెల్లడించారు. వచ్చేనెలలో మార్గదర్శకాలు విడుదలచేస్తామని తెలిపారు.



అలహాబాద్‌లో జరుగుతున్న మాఘ్‌మేలా ఉత్సవంలో భాగంగా మంగళ వారం 'మౌని అమవాస్య' సందర్భంగా గంగ, యమున, సరస్వతి సంగమంలో స్నానం ఆచరించటానికి గుమిగూడిన భక్తజనం

మరో వివాదానికి తెరలేపిన చైనా

సియాచిన్ సమీపంలో రోడ్డు నిర్మాణం



సియాచిన్‌లో రోడ్డు నిర్మాణం జరుగుతున్నట్లు చూపుతున్న ఉపగ్రహ చిత్రం

న్యూఢిల్లీ, జనవరి 16: చైనా మరో వివాదానికి తెరలేపింది. వ్యూహాత్మక ప్రాంతమైన షక్స్‌గాం లోయలో 36 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంతోపాటు సైనిక పోస్టుల నిర్మాణం చేపడుతున్నది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో ఉన్న షక్స్‌గాం లోయ.. సియాచిన్ హిమానీనదానికి ఉత్తర దిక్కుగా ఉన్నది. ఈ ప్రాంతానికి సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు రోడ్డు నిర్మాణ కార్యకలాపాలను నిర్ధారిస్తున్నాయి. చైనా తీసుకున్న ఈ నిర్ణయం.. పశ్చిమ హిమాలయాల్లో భారత్-చైనాల మధ్య ఘర్షణకు దారి తీసే అవకాశం ఉన్నది. గతంలో భారత్-చైనాల మధ్య ఏర్పడిన డోక్లాం ప్రతిష్టంభన ముగిసిన సంగతి తెలిసిందే. నూతన రోడ్డు, సైనిక పోస్టుల నిర్మాణం వల్ల వాస్తవిక నియంత్రణ రేఖ (ఎల్‌ఏసీ) వెంట చైనాకు అదనపు ప్రాంతం లభిస్తుంది. పీవోకేలో భాగమైన షక్స్‌గాం లోయ.. సియాచిన్ హిమానీనదంతోపాటు చైనాలోని జిన్జియాంగ్ రాష్ట్రంతో సరిహద్దును కలిగి ఉన్నది. సరిహద్దు ఒప్పందంలో భాగంగా పాకిస్థాన్ దీనిని 1963లో చైనాకు అప్పగించింది. అయితే దీనిని భారత్ గుర్తించడం లేదు. ఈ ప్రాంతాన్ని జమ్ము కశ్మీర్ రాష్ట్రంలో భాగంగానే భారత్ గుర్తిస్తున్నది. చైనా చేపట్టిన ఈ నూతన ప్రాజెక్టు వల్ల సియాచిన్‌లోని భారత బలగాలకు నేరుగా ఎటువంటి ముప్పు లేకపోయినప్పటికీ.. రెచ్చగొట్టే చర్యల్లో భాగంగానే చైనా ఇలా చేస్తున్నదని భారత ఉత్తర ఆర్మీ మాజీ కమాండర్ ఒకరు తెలిపారు.

హర్యానాలోనూ పద్మావత్‌పై నిషేధం

చండీగఢ్ : వివాదాస్పద 'పద్మావత్' సినిమాను తమ రాష్ట్రంలో నిషేధిస్తున్నామని హర్యానా ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే ఈ సినిమా విడుదలను అనుమతించమని రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ ప్రభుత్వాలు పేర్కొన్నాయి. హర్యానా ఆరోగ్యశాఖ మంత్రి అనిల్ విజ్ మాట్లాడుతూ పద్మావత్ సినిమా విడుదలపై క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించామని, ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని నిషేధం విధించాలని నిర్ణయించామని తెలిపారు. సినిమాను రిలీజ్ చేస్తే శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని చెప్పారు.

పన్ను ఎగవేత కేసులో సురేష్ గోపి అరెస్ట్

తిరువనంతపురం: పన్ను ఎగవేత కేసులో బీజేపీ ఎంపీ, మలయాళ నటుడు సురేష్ గోపిని పోలీసులు సోమవారం అరెస్టుచేశారు. అనంతరం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. విలాసవంతమైన రెండు కార్లను కొనుగోలు చేసిన సురేష్ గోపి పన్ను ఎగవేయడం కోసం నకిలీ పత్రాల ద్వారా పుదుచ్చేరిలో రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.



మైనారిటీల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వండి

సీఎం కేసీఆర్‌ను కోరిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మైనారిటీల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం కే చంద్రశేఖర్‌రావును ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కోరారు. మంగళవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి, 2018–19 వార్షిక బడ్జెట్‌లో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరినట్టు సమాచారం. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ కూడా ఉన్నారు.

ప్రభుత్వ స్పందనపై ఎంపీ ఒవైసీ ట్వీట్


'మైనార్టీ కళాశాలల్లోని సమస్యల పరిష్కారానికి అంగీకారం తెలిపిన తెలంగాణ సీఎంవోకు కృతజ్ఞతలు. మైనారిటీ సర్టిఫికెట్‌ను 10 ఏండ్ల కాలపరిమితితో మంజూరు, పెండిం గ్ రీయింబర్స్‌మెంట్ విడుదల, నూతనంగా మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అంగీకరించినందుకు కృతజ్ఞతలు' అని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ట్వీట్ చేశారు. మైనారిటీ కాలేజీ సొసైటీ సెక్రటరీ మహబూబ్‌ఆలంఖాన్, వీర్‌కే ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ సహలమ్‌తో కలిసి మంగళవారం సీఎం కేసీఆర్‌ను కలిసి మైనారిటీల సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినట్టు మరో ట్వీట్‌లో పేర్కొన్నారు.



ఐనవోలు మల్లికార్జునస్వామి జాతరకు లక్షల్లో భక్తులు తరలివచ్చారు. ఒగ్గుపూజారులు పట్నాలు వేసి కల్యాణం జరుపగా, భక్తులు స్వామివారికి ప్రీతికరమైన నైవేద్యం వండి బోనం సమర్పించారు. మహిళలు శివమెత్తి శివసత్తులై కొరడా, త్రిశూలం చేతపట్టి పూనకాలతో ఊగిపోయారు.
– ఐనవోలు, నమస్తే తెలంగాణ

వైరల్‌గా మారిన క్యాన్సర్ పేషెంట్ ట్వీట్

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఐటీ, మున్సిపల్‌శాఖల మంత్రి కేటీఆర్‌కు ఓ యువకుడు చేసిన ట్వీట్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. మంత్రి కేటీఆర్ పరిపాలనా తీరును ప్రశంసిస్తూ లింఫోమా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సుమంత్‌గుత్తా చేసిన ట్వీట్ పలువురిని ఆకట్టుకున్నది. 'నాకు క్యాన్సర్ ఉన్నట్టు పరీక్షల్లో నిర్ధారణ అయింది. కొన్నిరోజుల వ్యవధిలో కీమోథెరపీ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా మీకో విషయం చెప్పాలనుకుంటున్నా. మీ పరిపాలన నాకు చాలా బాగా నచ్చుతున్నది. నా ఆరోగ్యం కోలుకోవడం గురించి కూడా మీ అభ్యర్థనలు, ప్రార్థనల్లో అవకాశం కల్పించింది. చీర్స్!' అని సుమంత్‌గుత్తా ట్వీట్‌చేశారు. దీనికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. 'నీ ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా సుమంత్. నీకు ఆరోగ్యవంతమైన, ఆనందమయ జీవితం దక్కుతుందని ఆకాంక్షిస్తున్నా. లింఫోమా క్యాన్సర్‌పై నువ్వు గెలిచిన తర్వాత మనం కలుద్దాం. క్యాన్సర్‌ను గెలిచిన తీరు గురించి తెలియజేస్తూ మరి కొందరికి స్ఫూర్తినిద్దాం' అని మంత్రి కేటీఆర్ స్పందించారు.

డీజిల్ ట్యాంకర్ల పేలుడులో గాయపడ్డ వ్యక్తి మృతి

మేడిపల్లి: ఆయిల్ ట్యాంకర్‌లో నుంచి అక్రమంగా డీజిల్ తీస్తుండగా మంటలు అంటుకున్న ఘటనలో తీవ్రగాయాలపాలైన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని కర్నూల్‌కు చెందిన దేనావత్ గోవిందనాయక్ కుమారుడు వెంకటేశ్‌నాయక్ (26) ఉద్యోగ రీత్యా నగరానికి వచ్చి మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో నివాసం ఉంటూ చెంగిచర్ల ఆర్టీసీ డిపోలో కాంట్రాక్ట్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చి తిరిగి డిపో వైపు వెళ్తుండగా స్థానికంగా ఉన్న పెట్రోల్ అడ్డా ప్రాంతంలోకి రాగానే ఒక్కసారిగా ట్యాంకర్లు పేలాయి. దీంతో బైకుపై వెళ్తున్న వెంకటేశ్‌నాయక్‌పై డీజిల్ పడి మంటలంటుకొని తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108లో గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందగా, ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలైన మరో ఐదుగురు రామంతాపూర్‌కు చెందిన షేక్ ఇబ్రహీం, చెంగిచర్లకు చెందిన వాసు, నల్లనాగుల గోపాలాచారి, స్వామినాయక్, మహ్మద్ జలీల్‌ఖాన్ గాంధీలో చికిత్స పొందుతున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉత్తమ ప్రమాణాలతో కోహెడ మార్కెట్

- అంతర్జాతీయ మార్కెట్ల ట్రెండ్స్‌ను గమనించాలి
- కొనుగోలు చేసిన పంటకు వేగంగా చెల్లింపులు
- పెండింగ్ చెల్లింపులను వారంలో క్లియర్ చేయాలి
- మార్కెటింగ్‌శాఖ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు
- కందుల కొనుగోళ్ల పరిమితిని పెంచాలని నేడు కేంద్రమంత్రితో మంత్రి హరీశ్‌రావు భేటీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్న కోహెడ మార్కెట్ ఏర్పాటు, ఆధునీకరణ, ఇతర వివరాలతో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్‌ను 15 రోజుల్లో సమర్పించాలని మార్కెటింగ్‌శాఖ మంత్రి హరీశ్‌రావు ఆయా సంస్థల ప్రతినిధులకు సూచించారు. గడ్డిఅన్నారం మార్కెట్‌ను కోహెడకు తరలించనున్నందున అత్యాధునిక హంగులు, సాంకేతిక పరిజ్ఞానంతో దాని ఏర్పాటుకు మూడు ప్రైవేట్ సంస్థలు మంగళవారం సచివాలయంలో మంత్రి హరీశ్‌రావుకు ప్రజెంటేషన్ ఇచ్చాయి. 15 రోజుల్లో అన్ని వివరాలతో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును సమర్పించాలని ఆయా సంస్థల ప్రతినిధులకు మంత్రి హరీశ్‌రావు సూచించారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు మార్కెటింగ్‌శాఖపై సమీక్ష నిర్వహించారు. కందుల కొనుగోళ్ల పరిమితిని పెంచాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి విజ్ఞప్తి చేయాలని మార్కెటింగ్‌శాఖ హరీశ్‌రావు నిర్ణయించారు. ఈ సీజన్‌లో కందులు లక్షా యాభై వేల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి రానున్నదని అంచనా వేసినట్టు చెప్పారు. 33 వేల మెట్రిక్ టన్నులు కొనేందుకు మాత్రమే కేంద్రం సుముఖత చూపింది. ఇప్పటి వరకు 26,200 మెట్రిక్ టన్నుల కందులు మార్కెట్‌కు వచ్చినట్టు అధికారులు మంత్రికి వివరించారు. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో వస్తున్న కొత్త పరిణామాలను నిరంతరం పరిశీలించాలని, రైతులకు మేలు చేకూర్చే కొత్త పద్ధతులను ప్రవేశపెట్టాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, రైతులకు లభిస్తున్న కనీస మద్దతు ధరలు, చెల్లింపులను సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త విధానాలను ప్రవేశపెట్టాలని మంత్రి కోరారు. గతంలో మాదిరిగా పాత పద్ధతులలో పనిచేయకూడదన్నారు. రైతులకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు. వివిధ జిల్లాల్లో పెండింగులో ఉన్న చెల్లింపులను వారంలో పూర్తిచేయాలని ఆదేశించారు. కందుల కొనుగోళ్లకు సంబంధించిన చెల్లింపుల పెండింగ్‌పై అసంతృప్తి వ్యక్తంచేశారు. రూ.145 కోట్లు కందుల రైతులకు, రూ.21 కోట్లు మక్కజొన్న రైతులకు చెల్లించాల్సి ఉన్నదన్నారు. వీటిని వెంటనే చెల్లించాలని ఆదేశించారు. ఇకపై తాను జిల్లాల్లో పర్యటించినప్పుడు తప్పనిసరిగా వ్యవసాయ మార్కెట్ కమిటీలను సందర్శిస్తానని చెప్పారు. కొనుగోలు తర్వాత రైతులకు చెల్లింపులో జాప్యం జరిగితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షలో వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖల కార్యదర్శి సీ పార్థసారథి, కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, డిప్యూటీ డైరెక్టర్లు లక్ష్మణుడు, రవికుమార్, మార్క్‌ఫెడ్ జీఎం రాములు, హాకా, మార్కెట్‌శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.



మార్కెటింగ్‌శాఖపై సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మార్కెటింగ్‌శాఖ కార్యదర్శి సీ పార్థసారథి, కమిషనర్ డాక్టర్ జగన్మోహన్ తదితరులు

ఫిబ్రవరిలో మిషన్ కాకతీయ నాలుగోదశ

- 3లోగా టెండర్లు పూర్తిచేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మిషన్ కాకతీయ నాలుగోదశ టెండర్ల ప్రక్రియను ఫిబ్రవరి 3వ తేదీలోగా పూర్తిచేసి ఆ వెంటనే పనులు ప్రారంభించాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులకు డెడ్‌లైన్ విధించారు. ఫీడర్ చానళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మిషన్ కాకతీయ నాలుగోదశపై మంగళవారం సచివాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ రోజుకారోజు విధిగా వాట్సప్‌లో పనుల ఫొటోలు పెట్టాలని ఆదేశించారు. ఫిబ్రవరి 3న మళ్లీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెలాఖరులోగా పనుల గ్రౌండింగ్ జరుగాలన్నారు. నాలుగోదశలో 5,703 చెరువులను పునరుద్ధరించనున్నట్టు తెలిపారు. మిషన్ కాకతీయ కింద చేపట్టనున్న పనుల్లో సాగునీటి వనరుల ఆయకట్టు స్థిరీకరణకు, అదనపు ఆయకట్టుకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఎస్‌ఈ, ఈఈలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించాలని సూచించారు. చెరువుల జాబితాను ముందుగానే వ్యవసాయ అధికారులకు అందిస్తున్నందున పూడికమట్టిని రైతులు వాడుకునే ముందు తప్పనిసరిగా పరీక్షించాలని ఆదేశించారు. మిషన్ కాకతీయ రెండు, మూడో దశల్లో చేపట్టిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేయవద్దని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ ఈఎన్సీలు మురళీధరరావు, నాగేందర్‌రావు, 'కాడా' కమిషనర్ డాక్టర్ మల్సూర్, మైనర్ ఇరిగేషన్ సీఈలు శ్యామ్ సుందర్, సురేశ్, ఇతర సీఈలు లింగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



స్వీట్స్.. కైట్స్ ఫెస్టివల్స్ సక్సెస్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రజలకు తియ్యని రుచులు పంచిన స్వీట్స్ ఫెస్టివల్, ఆకాశమే మురిసేలా సంస్కృతిని ప్రతిబింబించిన కైట్స్ ఫెస్టివల్ సోమవారం అట్టహాసంగా ముగిశాయి. ఈ నెల 13 నుంచి 15 వరకు పర్యాటక, భాషా సాంస్కృతికశాఖ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ ఫెస్టివల్స్‌కు 8 లక్షల మంది హాజరయ్యారు. ఈ ఫెస్టివల్స్‌కు అద్భుత స్పందన వచ్చిందని పర్యాటక, సాంస్కృతికశాఖల కార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. ఏటా ఇలాంటి పండుగలు ఏర్పాటుచేయాలని కన్నడ సమాజం అధ్యక్షుడు జోషి కోరారు. అన్ని రాష్ట్రాల అసోసియేషన్స్‌కు భాషాసాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రేటర్ నలువైపులా బస్ టెర్మినళ్లు

- నాలుగు చోట్ల ఏర్పాటుకు హెచ్‌ఎండీఏ చర్యలు
- మంత్రి కేటీఆర్ ఆదేశాలతో స్థలాల పరిశీలన
- ఇంజాపూర్‌లో 22 ఎకరాలు సిద్ధం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను నివారించడం, మెరుగైన ప్రయాణ సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీ) చర్యలు చేపడుతున్నది. శరవేగంగా విస్తరిస్తున్న నగరం, మరో వైపు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నగర శివార్లలో అంతర్జాతీయ హంగులతో కొత్తగా బస్ టెర్మినళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో జాతీయ రహదారులకు సమీపంలో అత్యాధునిక హంగులు, అంతర్జాతీయ ప్రమాణాలు, మౌలిక వసతులతో కూడిన బస్ టెర్మినళ్ల ఏర్పాటుకు హెచ్‌ఎండీఏ కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగానే నగర శివారు శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి, హయత్‌నగర్ మండలంలోని ఇంజాపూర్, ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాపసింగారం, మేడిపల్లి ప్రాంతాల్లో బస్ టెర్మినళ్లను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇటీవల మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు తక్షణమే నాలుగు చోట్ల బస్ టెర్మినళ్లకు అవసరమైన స్థలాలను సేకరించి, టెండర్ల ప్రక్రియను సిద్ధం చేయాలని మంత్రి కేటీఆర్ హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులుకు ఆదేశాలు జారీ చేశారు. కేటీఆర్ ఆదేశాల మేరకు స్థలాల సేకరణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒక్కో టెర్మినల్‌ను రూ.70–100 కోట్ల అంచనాతో, 20–40 ఎకరాల్లో కనీసం 100 బస్సులకు తగ్గకుండా నిలిపే సామర్థ్యంతోపాటు సకల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పీపీపీ) పద్ధతిలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ నాలుగింటిలో ఇంజాపూర్‌లో 22 ఎకరాల హెచ్‌ఎండీఏ స్థలాన్ని ఖరారు చేశారు. ప్రతాపసింగారం, మేడిపల్లిలో భూ సమీకరణ పథకం కింద భూ సేకరణ సాధ్యమేనని, మిగిలిన రెండింట్లో తొండుపల్లిలో భూ సేకరణ కష్టసాధ్యమని అధికారులు అంచనాకు వచ్చినట్టు తెలిసింది. ఈ నెలాఖరులోగా స్థలాల ఎంపికపై స్పష్టత తీసుకొచ్చి టెండర్ల ప్రతిపాదనను సిద్ధం చేయాలని యోచిస్తున్నారు.

నేడు ఢిల్లీకి మంత్రులు హరీశ్, ఈటల

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ: పంటల పెట్టుబడి కోసం రైతులకు నగదు సాయమందించేందుకు రూ.6 వేల కోట్ల నగదును సరఫరా చేయాలని రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్ ఆర్బీఐని కోరనున్నారు. మంత్రులు బుధవారం ఢిల్లీలో ఆర్బీఐ ఉన్నతాధికారులను కలిసే అవకాశం ఉన్నది. వ్యవసాయ పెట్టుబడి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.4 వేల సాయం అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి జైట్లీ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొనడానికి మంత్రి ఈటల బుధవారం ఉదయం వెళ్లనున్నారు. రాష్ట్రంలో కందుల కొనుగోలు వాటాను పెంచాలని, సాగునీటి ప్రాజెక్టులకు సాయమందించాలని హరీశ్‌రావు కేంద్రమంత్రులను కోరనున్నట్టు సమాచారం.

ముందస్తు చెల్లింపులపై జీఎస్టీ మినహాయింపు

జీఎస్టీ చెల్లింపులో వ్యాపారులకు కేంద్రం కొంత వెసులుబాటు కల్పించింది. సరుకులు సరఫరా చేసే వారికి డీలర్లు ముందస్తుగా చెల్లించే అడ్వాన్స్‌లపై పన్నును చెల్లించాల్సిన అవసరంలేదు. సరుకులు ముట్టాక మొత్తం డబ్బు చెల్లించి ఇన్‌వాయిస్ ఇచ్చినప్పుడే చెల్లించవచ్చు. ఇప్పటి వరకు సరుకుల సరఫరా కోసం డీలర్లు అడ్వాన్స్ చెల్లించినప్పుడే అంత మొత్తానికి పన్ను చెల్లించే విధానం ఉంది. కానీ ఇకపై చెల్లింపులు పూర్తయ్యాకే పన్ను విధిస్తారు. వార్షిక టర్నోవర్ రూ.కోటికి పైగా ఉన్న డీలర్లకు ఈ వెసులుబాటు వర్తిస్తుంది. మరోవైపు 70–80 వస్తువులు, సేవలపై జీఎస్టీ రేటు మరింతగా తగ్గే అవకాశాలు ఉన్నాయి.

ప్రతాపసింగారంలో ల్యాండ్ పూలింగ్!

440 ఎకరాలు ఇచ్చేందుకు ముందుకొచ్చిన రైతులు

19న గ్రామ రైతులతో హెచ్‌ఎండీఏ అధికారుల సమావేశం



హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: భూ సమీకరణ పథకం(ల్యాండ్ పూలింగ్) అమలుకు హెచ్‌ఎండీఏ సిద్ధమవుతున్నది. గుజరాత్, హర్యానా, ఏపీల్లో అమలవుతున్న భూసమీకరణ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేయగా, ఆసక్తి గల రైతులు ముందుకు రావాలంటూ హెచ్‌ఎండీఏ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగానే 440 ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామంటూ మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ప్రతాపసింగారం రైతులు ముందుకొచ్చారు. ప్రతాపసింగారంలో ల్యాండ్ పూలింగ్ స్కీం అమలుపై మంగళవారం తార్నాక హెచ్‌ఎండీఏ కార్యాలయంలో కమిషనర్ చిరంజీవులు ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాంతంలో పట్టా భూములు ఉన్నాయని, కన్జర్వేషన్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా ఈ స్థలాలను మార్చి లే అవుట్ వేసేందుకు అనుకూలంగా ఉన్నదని నిర్ణయించారు. ఈ మేరకు ఈ నెల 19న ప్రతాపసింగారంలో హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులుతో కూడిన అధికారుల బృందం పర్యటించి, గ్రామ రైతులతో సమావేశం కానున్నారు. భూ సమీకరణ పథకం విధివిధానాలు గ్రామ రైతులకు వివరించి, వారి ఒప్పందం మేరకు ప్రతాపసింగారంలో భూ సమీకరణ పథకం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా నాగోల్ బ్రిడ్జి నుంచి కొర్రెముల వరకు దాదాపు 15 కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల రోడ్డు నిర్మించాలని, ఈ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయినవారికి ప్రతాపసింగారంలో చేపట్టే ల్యాండ్ పూలింగ్ స్కీంలో హెచ్‌ఎండీఏ అభివృద్ధి చేసిన స్థలాలను అప్పగించాలని యోచిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణంతో ఉప్పల్ రింగ్ రోడ్‌పై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడమే కాకుండా సమీప ప్రాంతాల్లో రియల్ భూమ్ సంతరించుకోనున్నదని అధికారులు చెప్తున్నారు.

పథకం తీరును వివరించనున్న అధికారులు

ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులు, రైతులు అందరి ఆమోదంతో చేపట్టే సమీకృత ప్రాజెక్టులకు భూ సమీకరణ చేస్తారు. హెచ్‌ఎండీఏ, భూమిలిచ్చే వారి మధ్య ఈ ప్రాజెక్టుకు సంబంధించి అభివృద్ధి ఒప్పందం–జీపీఏ కుదుర్చుకుంటారు. 50 ఎకరాలకు మించకుండా ప్రైవేట్, అసైన్డ్ భూములను సమీకరించి అభివృద్ధి చేయనున్నారు. మౌలిక సదుపాయాలకు మినహాయించి మిగిలిన స్థలంలో భూ యాజమాని, అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) చెరి సగం చొప్పున కేటాయిస్తారు. మౌలిక సదుపాయాలు కల్పనకయ్యే ఖర్చంతా హెచ్‌ఎండీఏనే భరిస్తుంది. భూమి యజమానుల ఇష్ట ప్రకారమే దీనిని చేపడుతారు. మూడేండ్లలోనే లేఅవుట్లను పూర్తి చేయాలన్న నిబంధన ఉన్నది. ఒకవేళ మూడేండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించకపోతే అప్పై ప్రతి నెలా భూమి మూల విలువపై 0.5 శాతం పరిహారం చెల్లించనున్నారు.

హజ్ సబ్సిడీ రద్దు

మొదటిపేజీ తరువాయి...

ఖర్చును తగ్గించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు. భారతీయులు సముద్ర మార్గంలో వచ్చేందుకు సౌదీ అరేబియా ప్రభుత్వం అంగీకరించిందని, త్వరలో ఉభయ దేశాల అధికారులు విధివిధానాలను రూపొందిస్తారని తెలిపారు. కొన్ని ప్రాంతాలకు చెందినవారు తాము ఎక్కడినుంచి సౌదీకి వెళ్లాలనుకునేదానిపై 70 శాతం వరకూ ప్రయాణ ఖర్చు ఆదా అవుతుందని చెప్పారు. ఈ ఏడాది తొలిసారిగా 1,300 మంది మహిళలు 'మెహ్రం' (పురుషుల సాయం) లేకుండా హజ్ వెళుతున్నారని మంత్రి చెప్పారు. 45 ఏండ్లు దాటిన ముస్లిం మహిళలు పురుషుల తోడు లేకుండా బృందంగా (కనీసం నలుగురు) హజ్ వెళ్లేందుకు అనుమతిస్తున్నట్టు ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. మహిళా యాత్రికులకు మహిళలే సహాయకులుగా ఉంటారని, సౌదీలో వారి నివాసానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని నఖ్వీ తెలిపారు. ఈ నెల 18న లక్నోలో 'బుజ్జగింపులు లేకుండా మైనారిటీలకు సాధికారత' అన్న అంశంపై సదస్సు నిర్వహించనున్నామన్నారు. తొమ్మిది రాష్ట్రాల మైనారిటీ వ్యవహారాల మంత్రులు పాల్గొనే ఈ సదస్సునుద్దేశించి ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతారని తెలిపారు. హజ్ సబ్సిడీని రద్దుచేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యుడు కమల్ ఫారూఖీ స్వాగతించారు. సబ్సిడీ వల్ల ముస్లింలు లబ్ధి పొందుతున్నారన్న భావన నెలకొన్నదని, నిజానికి ఇంతకాలం లాభపడింది ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ అని వ్యాఖ్యానించారు.

తెలంగాణ హజ్ యాత్రికులపై రూ.50 కోట్ల భారం

హజ్ యాత్రికులకు ఇచ్చే రాయితీని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని నాలుగున్నర వేల మందిపై ప్రభావం ఉంటుందని అధికారులు లెక్కలు వేస్తున్నారు. దేశవ్యాప్తంగా యేటా లక్షా 70 వేలమంది హజ్ యాత్రకు వెళుతుంటారు. అందులో లక్షా 20 వేలమంది ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందుతారు. ఈ యాత్రీకులు ఎయిర్‌ఇండియా, సౌదీ ఎయిర్ లైన్స్ ద్వారా, మిగతావారు ప్రైవేట్ టూర్ ఆపరేటర్ల ద్వారా విమానాల్లో వెళుతుంటారు. తెలంగాణ రాష్ట్రం నుంచి యేటా దాదాపు నాలుగున్నర వేలమంది ప్రభుత్వం ఇచ్చే రాయితీతో హజ్‌యాత్రకు వెళుతున్నారు. ఒక ప్రయాణికుడు హజ్‌కు వెళ్లి రావడానికి ప్రయాణ, ఇతర ఖర్చులు దాదాపు రూ.మూడు లక్షలు అవసరమవుతాయి. కేంద్ర ప్రభుత్వ రాయితీతో వెళ్లేవారికి ఆ ఖర్చు రూ.రెండు లక్షలలోపే ఉంటుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రాయితీని రద్దు చేయడంతో రాష్ట్రం నుంచి వెళ్తున్న యాత్రికులపై 40 నుంచి 50 కోట్ల వరకు భారం పడనున్నది. భారమెంత అనేదానిపై గురువారం స్పష్టత వస్తుందని తెలంగాణ హజ్‌కమిటీ స్పెషల్ ఆఫీసర్ షుకూర్ చెప్పారు.

మిగతా సబ్సిడీల మాటేమిటి?

హజ్ యాత్రికులకు ఇచ్చే సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది సరే.. మరి మిగతా ధార్మిక కార్యక్రమాలకు, యాత్రలకు ఇస్తున్న రాయితీలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తుందా? అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. వాస్తవానికి హజ్‌యాత్రకు కష్టపడ్డ సొమ్ముతో వెళ్లాలని, సబ్సిడీ వద్దని గతంలోనే తాము ప్రభుత్వానికి సూచించామని గుర్తుచేశారు. అసదుద్దీన్ ఒవైసీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, 'దీనిపై సుప్రీం కోర్టు 2012 లోనే తీర్పునిచ్చింది. మేం కూడా అదే చెప్పాం' అన్నారు. కానీ ఇతర హిందూ ధార్మిక కార్యక్రమాలకు వెచ్చిస్తున్న ఖర్చులు, ఇస్తున్న రాయితీల మాటేమిటని ప్రశ్నించారు. దీనిపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. '2014లో ఉత్తరప్రదేశ్‌లో కుంభమేళాకు రూ.1150 కోట్లు ఖర్చు చేశారు. 2016లో మధ్యప్రదేశ్‌లో సింహస్థ కుంభమేళాకు కేంద్ర సాంస్కృతిక శాఖ రూ.100 కోట్లు విడుదలచేసింది. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.350 కోట్లను ఖర్చుచేసింది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రశ్నిస్తున్నాను.. యూపీలో యోగి సర్కార్ కాశీ, అయోధ్య, మధుర పర్యాటకుల కోసం, అక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం రూ.800 కోట్లు వెచ్చిస్తున్నది. ఇప్పుడు మానస సరోవర్ యాత్రికులకు లక్షన్నర సబ్సిడీ ఇస్తానంటున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చార్‌ధామ్ యాత్రికులకు సాయం చేస్తానని ప్రకటించింది. రాజస్థాన్ ప్రభుత్వం దేవాలయాల రూ.260 కోట్లు ఇచ్చింది. గుజరాత్‌లో కేంద్రం 2017–18లో దేవస్థానాలకు రూ.38 కోట్లు ఇచ్చింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఆలయాలకు రూ.కోట్లు విడుదల చేస్తున్నారు. రాజ్యాంగ సవరణ తెచ్చి ఈ నిధులను ఆపగలుగుతారా?' అని ఆయన నిలదీశారు. వాస్తవానికి హజ్ యాత్రికులకు ఇస్తున్న రాయితీ మొత్తం రూ.200 కోట్లు మాత్రమే. ఇంతదానికే ఎంతో చేశామని సర్కార్ గొప్పలు చెప్పుకొంటున్నది. ఈ సర్కార్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లిం మైనారిటీల బాలికలకు డిమాండ్ ప్రాతిపదికన స్కాలర్‌షిప్‌ను పెంచిచూపాలని ఒవైసీ సవాల్ చేశారు.

గ్రామీణ మహిళలకు 'బైరెడ్'లో ఉచిత శిక్షణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ (బైరెడ్) ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ మహిళలకు స్వయంఉపాధిలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సంస్థ డైరెక్టర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, రాజేంద్రనగర్‌లోని బైరెడ్ క్యాంపస్‌లో ఫిబ్రవరి 12 నుంచి మార్చి 30 వరకు శిక్షణ ఇస్తామని చెప్పారు. అభ్యర్థుల వయస్సు 19 నుంచి 35 ఏండ్ల మధ్య ఉండాలన్నారు. అడ్వాన్స్‌డ్ టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ (ఎసెస్సీ పాస్, ఆపైన), జర్దోసి, మగ్గం వర్క్స్ (8వ తరగతి పాస్, ఆపైన), బ్యూటీపార్లర్ మేనేజ్‌మెంట్ (ఎసెస్సీ పాస్, ఆపైన), ఎంఎస్ ఆఫీస్ (ఇంటర్ పాస్, ఆపైన)లో శిక్షణ ఇవ్వనున్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యంతోపాటు అభ్యర్థులకు రవాణాచార్జీలు ఇవ్వనున్నారు. 'www.bired.org' లో ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. లేదా 040–29709295/29709296, 600263501 నంబర్లలో సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు.

ఎస్పీడీసీఎల్ @ లక్ష ట్వీట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) ట్విట్టర్ అకౌంట్ మంగళవారంతో లక్ష ట్వీట్ల మార్క్‌ను దాటింది. విద్యుత్ సరఫరా సమాచారం, పంపిణీ వేళలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు వినియోగదారులకు ఎస్పీడీసీఎల్ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నది. ట్వీట్లు లక్ష దాటడంపై సంస్థ సిబ్బంది ఆనందం వ్యక్తంచేశారు.



దేశీ డిస్నీ ప్రిన్సెస్!


డిస్నీ ప్రిన్సెస్‌ని చూసి మైమరచి పోతుంటారు చాలామంది. ఇప్పుడు మన దేశీ డిస్నీ ప్రిన్సెస్ ఎలా ఉంటుందో తెలియాలని ఈ అమ్మాయి ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పెడుతున్నది.

రాకుమారి ఎలా ఉంటుంది? తెల్లగా, అందంగా.. పొడవాటి జుట్టుతో మెరిసిపోతుంది. ఏ అబ్బాయి అయినా తన కలల రాకుమారి కూడా అలాగే ఉండాలని ఊహించుకుంటాడు. ప్రతీ అమ్మాయి కూడా ఆ రాకుమారిలా మారిపోవాలని అష్టకష్టాలూ పడుతుంటుంది. కానీ ఇన్ని తిప్పలు అవసరమా? ఆ డిస్నీ రాకుమారి మనల్ని పక్క దోవ పట్టించేసిందని భావించిందో అమ్మాయి. నల్లగా ఉండి కూడా అందంగా ఉండొచ్చనే సమాచారం అందరికీ చేరాలనుకుంది. మేకప్ ఆర్టిస్ట్, మోడల్ అయిన హమీల్ పటేల్ ఈ కార్యానికి నాంది పలికింది. అందరికీ నచ్చే డిస్నీ ప్రిన్సెస్‌లా తాను మారాలనుకుంది. కానీ దేశీ అవతార్‌లో. రకరకాల గెటప్‌లు వేసుకొని ఆ ఫొటోల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. విపరీతమైన క్రేజ్ వచ్చి ఆ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

అవిసెలతో ఆ సమస్య ఉండదు!

నెలసరి సమస్యలు కొందరిలో ఎక్కువ ఉండొచ్చు, మరికొందరిలో తక్కువ ఉండొచ్చు. అయితే ఇవి క్రమ బద్ధం కావాలంటే, మెనోపాజ్ సమస్య నుంచి బయట పడాలంటే అవిసె గింజలు బాగా పనిచేస్తాయట.

అవిసె గింజలు మహిళల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ఉండే లిగ్నాన్స్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. లిగ్నాన్స్‌కి ఈస్ట్రోజన్ గుణాలుండడంతో హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీకి ఎంతగానో తోడ్పడుతుంది. నెలసరి క్రమబద్ధం కావాలంటే.. అవిసె గింజల పొడిని రోజూ ఐదేసి గ్రాములు తీసుకుంటే మంచిది. ఇందులో ఉండే మ్యుకిలేజ్ గమ్ అనే పదార్థం జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఈ గింజల్లోని పీచు బరువుని నియంత్రిస్తుంది. నేరుగా తీసుకోలేకపోయినా.. సూప్‌లు, సలాడ్‌లలో దీన్ని భాగం చేసుకోవచ్చు. వీటిలోని పోషకాలు రొమ్ము, అండాశయ క్యాన్సర్ కారకాలతో పోరాడే శక్తి ఉంటుంది. అవిసె గిజంలను వేయించి పొడి చేసుకుంటే.. చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆయుర్వేద నిపుణులు కూడా సూచిస్తున్నారు.



7. జిందగీ

Life is Beautiful

నమస్తే తెలంగాణ

జిందగీ పేజీ పై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.

zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi

హైదరాబాద్

బుధవారం 17 జనవరి 2018

WWW. NTNEWS.COM

చీకట్లో కూర్చొని తోడెవ్వరూ
లేరని దిగులు పడే లోపే వెలుగు
పలుకరించి నేనున్నా
అని చెబుతుంది..
ప్రశ్న నాకెవ్వరూ లేరని బాధపడేలోపే
జవాబు నేనున్నా అని బదులిస్తుంది..
ఓడిపోయానన్న ఒంటరితనంలో
ఓటమి ఆగిపోయినప్పుడు గెలుపు
తలుపు తట్టి ధైర్యం చెబుతుంది..
ఆ ధైర్యం చెప్పగల తోడు..
నీ బాధ నాకు చెప్పుకో అని ఇవ్వగల
భరోసా మనిషిని ఆశ వైపు..
జీవితం వైపు అడుగులు వేయిస్తుంది..
అలాంటి భరోసానే ఇస్తున్నది..
రోషిణీ ఎన్జీవో. వాళ్లిచ్చే భరోసా
గురించి తెలియాలంటే.. ఈ కథనం
చదువండి.

ధైర్యం చెప్పే నేస్తం..



ప్రతీకాత్మక చిత్రం

కాలచక్రం మామూలుగానే తిరుగుతుంది.. కానీ మనుషుల ఆలోచనలు, మానసిక పరిస్థితులే కాలం కంటే గిర్రున తిరుగుతూ క్షణానికో నిర్ణయం తీసుకుంటుంటాయి.. ఆ నిర్ణయాలు ఒక్కోసారి.. క్రూరత్వాన్ని తట్టి లేపితే.. మరోసారి సున్నితత్వపు అంచులు దాటి చావు వైపు అడుగులు వేయిస్తాయి. మరణం అంచులో నిలబడి కూడా కొన్నిసార్లు బతికేద్దాం అనే ఆశ పుడుతుంది చాలామందిలో.. అప్పుడు నువ్వు బతుకాలి.. నువ్వు లేకపోతే.. నిన్ను కోల్పోతే.. బాధపడేవాళ్లు చాలామంది ఉన్నారు... అని ఇలా.. ఆ క్షణంలో వారి మనసులో ఉన్న బాధ పంచుకోవడానికి.. బతుకు మీద ఆశ పుట్టించడానికి, ఓ నేస్తం కావాలి.. ఓ ధైర్యం కావాలి. ఓ భరోసా కావాలి. ఆ భరోసా ఇస్తున్నది రోషిణీ ఎన్జీవో. ఎదుటివారి బాధను తమ బాధగా, ఎవరి సమస్యకు వారే పరిష్కారం వెతుక్కునేలా చేస్తూ ఆరిపోయేందుకు సిద్ధపడుతున్న ఎన్నో దీపాలను అరచేతులు అడ్డు పెట్టి నిలుపగలిగింది. ఆ సంస్థ ప్రస్థానం.. ఇప్పుడు ప్రస్తావించుకుందాం..

కేస్ స్టడీ... 01

సుకన్య.. (పేరు మార్చాం) డిగ్రీ చదివే రోజుల్లో ఓ అబ్బాయిని ప్రేమించింది. నాలుగేళ్లు ఒకరంటే ఒకరికి ప్రాణంగా బతికారు. ఉన్నట్టుండి సుకన్య ప్రేమించిన నరేశ్ (పేరు మార్చాం) ఫోనుకు బదులివ్వడం లేదు. కంటికి కనిపించడం లేదు. అతడి ఫ్రెండ్స్‌ని అడిగినా ఎలాంటి సమాచారం దొరుకడం లేదు. అతి కష్టం మీద నరేశ్ ఆచూకీ తెలుసుకుంది. నరేశ్‌కు పెళ్లి కుదిరిందన్న సమాచారం తెలుసుకొని అతడిని నిలదీసింది. దానికి నరేష్ చెప్పిన సమాధానం.. ఆ అమ్మాయిని చేసుకుంటే కట్నం వస్తుంది. నిన్ను చేసుకుని అంత డబ్బు వదులుకోవాలా? అని. ఆ మాటలకు సుకన్య మనసు ముక్కలైంది. గుండె పగిలేలా ఏడ్చింది. మోసపోయిన తన ముఖాన్ని తల్లిదండ్రులకు చూపించదలుచుకోలేదు. చనిపోదామనుకున్నది. చివరి క్షణంలో ఎవరో చేసిన తప్పునకు తను చనిపోయి తన కుటుంబానికి శోకం మిగుల్చడం తప్పనిపించింది. తన బాధను, సమస్యను ఎవరితోనైనా పంచుకుందామనుకుంది. గూగుల్లో వెతికితే రోషిణీ ఎన్జీవో గురించి తెలిసింది. వారి కాల్ సెంటర్‌కు కాల్ చేసి వారితో మాట్లాడిన తర్వాత తన నిర్ణయం మార్చుకుంది. ఇప్పుడు ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటున్నది.

కేస్ స్టడీ... 02

సుమన్.. టెన్త్ వరకు బాగానే చదివేవాడు. ఇంటర్లో చేరిన తర్వాత చదువులో వెనుకబడ్డాడు. పరీక్షల్లో మార్కులు తక్కువ వస్తున్నాయి. ఇంట్లో, స్నేహితుల ముందు తలెత్తుకోలేక పోతున్నాడు. బతుకడం అనవసరం అనుకొని చనిపోదామనుకున్నాడు. ఎప్పుడో మహేశ్ అనే స్నేహితుడు చెప్పిన రోషిణీ ఎన్జీవో గురించి గుర్తొచ్చింది. మహేశ్ చెప్పినప్పుడు తన మొబైల్లో సేవ్ చేసుకున్న రోషిణీ కాల్ సెంటర్‌కు ఫోన్ చేశాడు. ఫోన్లో వారిచ్చిన భరోసా.. సుమన్‌కు జీవితం మీద ఆశలు మొలకెత్తేలా చేసింది. తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. ఇప్పుడు సుమన్ కాలేజ్ టాపర్. యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ కూడా పొందాడు. రోషిణీ ఎన్జీవో తన చేతులు అడ్డుపెట్టి ఆరిపోకుడా కాపాడింది వారిద్దరిని మాత్రమే కాదు.. ఇరవేయ్యేండ్లుగా ఎన్నో వేలమంది ఆలోచనలు మార్చింది.

ఆలోచన.. అంకురం..

1997లో పూనం, శశి, శాంతి, శ్రీకాంత్ అనే నలుగురు స్నేహితులు ప్రారంభించిన స్వచ్ఛంద సంస్థే రోషిణీ ట్రస్ట్. ఇలాంటి సంస్థలు దేశవ్యాప్తంగా చాలా ఉన్నాయి. ప్రతీ రాష్ట్రంలో ఇలాంటి ఆలోచన, లక్ష్యంతో పని చేసే సంస్థ ఉంటుంది. కానీ వేర్వేరు పేర్లతో పనిచేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తున్న బీ ఫ్రెండర్స్ అనే కాన్సెప్ట్‌తో నడుస్తున్న ఓ సంస్థకు ఇవన్నీ అనుబంధంగా పనిచేస్తుంటాయి. బాధలో ఉన్న వ్యక్తికి కావాల్సింది ఓదార్పు కాదు. కాస్త భరోసా.. ఓదార్పు కొంతకాలం ఉపశమనం ఇస్తుందేమో, కానీ భరోసా.. దీర్ఘకాలంగా ఆ వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. నేను చేయలేను.. అనుకున్న పనిని నేను కచ్చితంగా చేయగలనను అనే నమ్మకాన్నీ ఇస్తుంది. ఎంత అనుబంధం ఉన్నప్పటికీ మనసులో ఉన్న బాధను కుటుంబసభ్యులతో చెప్పుకోలేం. కానీ.. ఆప్తుడు అనుకున్న స్నేహితుడికి చెప్పుకుంటాం. ఆ బాధ నుంచి విముక్తి కల్పించే స్వాంతన స్నేహితుడు తప్ప ఇంకెవరూ ఇవ్వలేరన్న నమ్మకం. అలాంటి ఓ స్నేహ హస్తమే రోషిణీ ఎన్జీవో.



ఇంకేం చేస్తున్నారు?

ఈరోజుల్లో దాదాపుగా ఉద్యోగం చేస్తున్నవారు, విద్యార్థులు, గృహిణులు, యువత, వృద్ధులు ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారిలో చైతన్యం తెచ్చేందుకు, వారి ఆలోచనల్లో మార్పు తెచ్చేందుకు విద్యాసంస్థలు, జైళ్లు, హాస్పిటల్స్, కార్పొరేట్ సంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. పలు రద్దీ ప్రాంతాల్లో వివిధ కళా రూపాలు, పాటలు, స్కిట్లతో ఆలోచింపజేస్తున్నారు. హెల్ప్‌లైన్ నెంబర్లు: 040-6602000, 66202001.

రోషిణీయే ఎందుకు?

ఎవరైతే ఒక్క స్నేహితుడినైనా సంపాదించుకోలేకపోతాడో.. వారే ఈ ప్రపంచంలో అత్యంత పేదవారు అనే నానుడి అందరికీ తెలిసిందే. అలాంటిది మనం సంపాదించుకున్న స్నేహితులను కాదని రోషిణీతో వారికి మన బాధలు పంచుకోవాల్సిన అవసరం ఏంటి? వారి స్నేహహస్తాన్నే అందుకోవాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? దీనికి మా దగ్గర సమాధానం ఉందంటున్నారు రోషిణీ వలంటీర్లు. 'ఈ రోజుల్లో ఎదుటి వ్యక్తి బలహీనతను అవకాశంగా తీసుకునే పరిస్థితులు పెరిగిపోయాయి. ఒకరి మీద ఒకరికి నమ్మకం తగ్గిపోయింది. సామాజిక సంబంధాలన్నీ నమ్మశక్యంగా లేవు. నమ్మిన స్నేహితులే ఓ అమ్మాయిని బర్త్ డే పార్టీ అంటూ పిలిచి అత్యాచారానికి ఒడిగడుతున్నారు. అయినవారికి చెబితే ఆ బలహీనతను అడ్డుగా పెట్టుకొని మోసం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరిని నమ్మాలో.. ఎవరిని నమ్మకూడదో అర్థం కాని పరిస్థితి. అందుకు ప్రత్యామ్నాయం మేము' అంటున్నారు రోషిణీ సభ్యులు. బాధితుల సమస్యను తమ సమస్యగా భావించి ఎక్కడా వారి మీద సానుభూతి, జాలి లాంటివి చూపించకుండా.. బాధితుల సమస్యను వారే పరిష్కారం చేసుకునేలా చేస్తారు. అసలు ఏం జరిగింది? ఎందుకు జరిగింది? దీనికి కారణం ఏంటి? దీని ఫలితం ఎలా ఉంటుంది? ఇప్పుడేం చేయాలి? అనే ప్రశ్నలు బాధితుడి నుంచే రప్పించి.. సమాధానం కూడా వారే తెలుసుకునేలా చేస్తుంది రోషిణీ.

కాన్ఫిడెన్స్ పెరిగింది..



ఆరేళ్లుగా నేను రోషిణీ ఎన్జీవోలో వలంటీరుగా పనిచేస్తున్నా. ఎన్నో ఫోన్ కాల్స్ మాట్లాడిన. ఎంతోమందితో ముఖాముఖి చేశా. వారంతా ఏదో డిప్రెషన్లో ఉన్నవారే. చాలా చిన్న సమస్యను పెద్దగా ఆలోచిస్తూ అందులోంచి బయటపడడం కష్టంగా భావిస్తున్నారు. రోషిణీ సెంటర్‌కు వచ్చిన తర్వాత వారిలో మార్పు మొదలైంది. కాన్ఫిడెన్స్ పెరిగింది. వారిని చూస్తుంటే మాలో కూడా ఏదో శక్తి పెరిగినట్టు అనిపిస్తుంది.

నిర్మల, వలంటీర్, ఆన్‌లైన్ ట్యూటర్

తెలియని సంతృప్తి..



ఈ భూమ్మీద పుట్టిన ప్రతీ జీవి, ప్రతీ కణం తమకోసమే కాక.. ఎదుటివారికీ ఎంతోకొంత ఉపయోగపడుతుంది. కానీ మనిషి మాత్రం కేవలం తన కోసం మాత్రమే బతుకుతాడు. తన స్వార్థం కోసం మాత్రమే ఆలోచిస్తాడు. అందుకే.. ఏ జీవికీ రాని ఆత్మహత్య ఆలోచన కేవలం మనిషికి మాత్రమే వస్తుంది. ఆ ఆలోచనా విధానాన్ని మార్చడమే రోషిణీ ఎన్జీవో లక్ష్యం. ఆరేళ్లుగా ఇందులో పనిచేస్తున్నా. నేను చేస్తున్న పని, నాకేకాక మరొకరికీ ఉపయోగపడుతున్నందుకు సంతృప్తిగా ఉంది.

స్వర్ణ, వలంటీర్

అందరికీ మా సేవ..



మాకు ఎవరు కాల్ చేస్తున్నారనే విషయం మా దగ్గర డిస్‌ప్లే కాదు. బాధితుడి బాధను మాత్రమే పంచుకుంటాం. వారికి సంబంధించిన ఎలాంటి సమాచారం మేం అడుగాం. కనీసం పేరు కూడా అడుగం. వాళ్లు కాల్ చేసి బాధ చెప్పుకుంటారు. మనసులో ఉన్న బాధ చెబితే పోతుందంటారు కదా! అలా వారి బాధను ముందు చెప్పనిస్తాం.. తర్వాత వారి సమస్యకు వారే పరిష్కారం తెలుసుకునేలా చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నవాళ్లు చాలామంది ఉన్నారు. వారికి కూడా మా సేవలు చేరాలనుకుంటున్నాం.

- మాలతి, రోషిణీ హెల్ప్‌లైన్ డైరెక్టర్

సిరిముగ్గు విజేతలు

సంక్రాంతికి సగం శోభ వాకిట్లో విరిసిన రంగవల్లులతోనే! అలుకు చల్లి.. ముగ్గు పెట్టిన ముంగిలి ఇల్లాలి సృజనాత్మకతకే కాదు.. ఇంటి కళకూ అద్దం పడుతుంది! చేయితిరిగిన చిత్రకారుడిని తలపించే ఈ ముగ్గుల చిత్రాలు మహిళలకు మాత్రమే సొంతం! అతివలు అల్లిన అందమైన రంగవల్లుల చీరను భూలక్ష్మికి సారెగా అందివ్వాలనే ఆశతో 'నమస్తే తెలంగాణ' ఆడబిడ్డలకు ముగ్గుల పోటీ నిర్వహించింది! రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన వారి నుంచి రాష్ట్రస్థాయి విజేతలుగా నలుగురు ఎంపికయ్యారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ (రెండు) బహుమతులకు ఎంపికైన వారే వీరు..



ప్రథమ : జోడు దుర్గాభవాని, జగిత్యాల



ద్వితీయ: ఎ.వినోద, ఉప్పగూడ



తృతీయ: పెద్ది కుసుమ, జనగామ



తృతీయ: సంధ్యారాణి, కామారెడ్డి

ప్రమాదంలో ఉందా?

మా అమ్మాయి వయసు 20 సంవత్సరాలు. మెదడుకు టీబీ సోకింది. తరచుగా ఫిట్స్ వస్తున్నాయి. జ్వరం కూడా వస్తూనే ఉంది. మా అమ్మాయి ప్రాణాలకు ప్రమాదమా? తను తిరిగి కోలుకుంటుందా? ఈ వ్యాధి గురించి పూర్తి వివరాలు తెలియజేయగలరు.

- రాంబాబు, నర్సంపేట



టీబీ ఇప్పటికీ మనదేశంలో ఎక్కువగానే కనిపిస్తూనే ఉంది. సాధారణంగా టీబీ ఊపరితిత్తులకు వస్తుంది. దీనికి 6 నెలల కోర్సు మందులు వాడితే నయమవుతుంది. అయితే ఇది శరీరంలోని ఏ భాగానికైనా సోకవచ్చు. ఊపిరితిత్తులకు టీబీ సోకిన వారు మందులు పూర్తిగా వాడకుండా నిర్లక్ష్యం చేస్తే అది ఇతర భాగాలకు వ్యాపించవచ్చు. మెదడుకు టీబీ సోకడం చాలా ప్రమాదకరం. ఒకసారి ఇది మెదడుకు పాకితే తీవ్రమైన తలనొప్పి, మెడనొప్పి, వాంతులు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒక్కోసారి కోమాలోకి కూడా పోవచ్చు. తలకి స్కానింగ్, లాంబార్ పంక్చర్ అనే పరీక్షల ద్వారా ఈ వ్యాధిని నిర్ధారిస్తారు. చాలా మందిలో బాక్టీరియా కనిపించదు. లక్షణాలను బట్టి చికిత్స ప్రారంభిస్తారు. ఒకసారి మందులు వాడడం ప్రారంభించాక అవి పనిచేయడానికి మూడు నుంచి నాలుగు వారాల వరకు సమయం పట్టవచ్చు. అంతలోగా మెదడులో మార్పులు జరిగి కణాలు దెబ్బతినడం, ఫిట్స్ రావడం జరుగవచ్చు. మెదడులోని నీరు బయటికి వెళ్లే దారి మూసుకుపోవడం వల్ల నీరు ఎక్కువగా చేరి మెదడులో ఒత్తిడి పెరుగుతుంది. అలాంటి సందర్భాల్లో వీపీ షంట్ పద్ధతిలో నీరు తొలిగించాల్సి ఉంటుంది. మెదడు టీబీకి దీర్ఘకాలిక చికిత్స అవసరమవుతుంది. దాదాపుగా 2 సంవత్సరాల పాటు మందులు వాడాల్సి ఉంటుంది. ఒక్కోసారి ఎడీఆర్ టీబీ అయితే ఎనిమిది రకాల మందులు కూడా వాడాల్సి రావచ్చు. మీ అమ్మాయిలో టీబీ ఏ స్థాయిలో ఉందో తెలిస్తే దాన్ని బట్టి చికిత్స ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ చికిత్సను నిర్లక్ష్యం చెయ్యకూడదు. డాక్టర్ సూచనల మేరకు చికిత్స పూర్తి స్థాయిలో తీసుకుంటే మీ అమ్మాయి కోలుకునేందుకు అవకాశాలు పూర్తిగా ఉంటాయి.



డాక్టర్ మురళీధర్ రెడ్డి
కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్
కేర్ హాస్పిటల్స్
హైదరాబాద్

ఆరోగ్యవంతమైన నిద్రకోసం..



నోకియా.. అనగానే మనకు ఫోన్లే గుర్తుకొస్తాయి. కానీ నోకియా 'నోకియా స్లీప్' పేరుతో నిద్రను అనాలసిస్ చేసే ఒక సెన్సార్‌ని మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. అసలు అదేం పని చేస్తుంది? ఎలా చేస్తుందో తెలుసా?

మనం రోజూ కచ్చితంగా ఎన్ని గంటలు నిద్రపోతారో చెప్పగలరా? అంటే చాలామంది టక్కున చెప్పలేరు. అలాంటిది ఎంత ఆరోగ్యవంతమైన నిద్ర పోతున్నారంటే ఇంకెంతమంది చెప్పగలరు!? దీనికి పరిష్కారంగా వచ్చిందే నోకియా స్లీప్. వై-ఫై కనెక్టివిటీతో స్పందించగలిగే సెన్సార్ ఇది. దీన్ని పరుపులో ఫిట్ చేయడం ద్వారా దానిపై నిద్రించే వారి స్లీప్ క్వాలిటీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఇది యూజర్లు నిద్రించే సమయంతో పాటు మధ్యలో వారి కదలికలు, లైట్, డీప్, గురక శాతాన్ని కూడా ట్రాక్ చేసి వ్యక్తిగత స్లీప్ స్కోర్లను ఫోన్‌కి సమాచారం అందిస్తుంది. నిద్రకు సంబంధించిన సలహాలు, సూచనలు కూడా ఈ సెన్సార్ అందిస్తుంది. ఈ సెన్సార్‌తో స్మార్ట్‌హోమ్‌ను కంట్రోల్ చేసే వెసులుబాటు కూడా ఉందట. దీనిద్వారా మనం పడుకోగానే లైట్‌లు వాటికవే డిమ్ అయిపోతాయి. ఆరోగ్యకరమైన నిద్రకు సంబంధించి 8 వారాల గైడ్‌ను ఈ సెన్సార్ మనకి అందజేస్తుంది. త్వరలోనే మార్కెట్‌లోకి రానున్న దీని ధర సుమారు 6,300 రూపాయలు.

రీ వెరిఫికేషన్ చేయండిలా..



మొబైల్ నంబర్‌ని ఆధార్‌తో లింక్ చేసుకున్నారు కదా! అయితే దీన్ని రీ వెరిఫై చేసుకోవాలనుకుంటున్నారా? దీనికి రెండు నెలలే గడువు ఉంది. అయితే మీరు టెలికాం ఆఫీస్‌కి వెళ్లకుండానే ఇంట్లోనే ఉండి రీ వెరిఫై చేసుకోవచ్చు. ఐవీఆర్ సిస్టమ్‌తో రీ వెరిఫై ఎలా చేసుకోవాలో చూడండి.

స్టెప్ 1 : మీరు వెరిఫై చేసుకోవాల్సిన మొబైల్ నంబర్ నుంచి 14546కి కాల్ చేయాలి. అప్పుడు మీరు ఇండియానా? లేదా ఎన్‌ఆర్‌ఐ కస్టమరా? అని అడుగుతుంది. సమాధానం ఇచ్చి ఆ తర్వాత 1ని ప్రెస్ చేసి మీ ఆధార్ నంబర్‌ని పొందుపరుచాలి.

స్టెప్ 2 : ఆధార్ నంబర్‌ని ఖరారు చేసుకోవడానికి మరొకసారి 1ని ప్రెస్ చేయాలి. ఇప్పుడు మీ మొబైల్‌కి వన్‌టైమ్ పాస్‌వర్డ్(ఓటీపీ) వస్తుంది. ఇప్పుడు మీరు ఆ నంబర్‌ని ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

స్టెప్ 3 : ఇప్పుడు యూఐడీఏఐ డాటా బేస్ నుంచి మీ పేరు, ఫొటో, పుట్టిన తేదీని మీ ఆపరేటర్ తీసుకోవడం ఇష్టమేనా? అని అడుగుతుంది. దానికి మీరు సమాధానం ఇవ్వాలి.

స్టెప్ 4 : ఆ తర్వాత మొబైల్ నంబర్ చివరి నాలుగు అంకెలను ఎంటర్ చేసి ధ్రువీకరించుకోవాలి. ఇప్పుడు ఎసెమ్మెస్ ద్వారా మీకు మరో ఓటీపీ వస్తుంది. అది ఎంటర్ చేసి చివరగా ఆధార్, మొబైల్ నంబర్ రీ వెరిఫికేషన్ పూర్తి చేయడానికి 1ని నొక్కాలి.

స్టెప్ 5 : ఒకవేళ మీకు ఇంకో ఫోన్ నంబర్ ఉంటే 2ని ప్రెస్ చేయాలి. పైన పేర్కొన్న విధంగా దానిని కూడా ఆధార్‌కి లింక్ చేయాలి. అయితే ఆ సమయంలో రెండో ఫోన్ నంబర్ కూడా ఆన్‌లో ఉండాలి. ఎందుకంటే దానికి కూడా ఓటీపీ వస్తుంది.

మీ మొబైల్ నంబర్‌కి వచ్చిన ఓటీపీ కేవలం అరగంట మాత్రమే చెల్లుబాటు అవుతుంది. కాబట్టి ఈ లోపలే ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి కావాలి. ఇప్పటికే ఈ ప్రక్రియను ఎయిర్‌టెల్, ఐడియా, వోడాఫోన్ యాక్టివేట్ చేశాయి. బీఎస్ఎన్ఎల్, జియో సంస్థలు యాక్టివేట్ చేయాల్సి ఉంది.

తక్కువ ధరలో..



నయా మోల్

చైనా మార్కెట్‌లో లాంచ్ అయిన ఒప్పో ఎ3.. ఈ రోజు ఒప్పో ఎ83పేరుతో భారత్‌లో లాంచ్ కానున్నది. తక్కువ ధరలో మంచి ఆండ్రాయిడ్ ఫోన్‌గా దీన్ని టెక్ అభిమానులు అభివర్ణిస్తున్నారు.

ఫోన్	:	ఒప్పో ఎ83
సిమ్	:	డ్యూయల్
డిస్‌ప్లే	:	5.7 అంగుళాల ఫుల్ హైడెఫినిషన్ ప్లస్ ఎల్‌సీడీ డిస్‌ప్లే
రిజల్యూషన్	:	1440 X 720 పిక్సెల్స్
ఓఎస్	:	ఆండ్రాయిడ్ 7.1.1 నౌగట్
ప్రాసెసర్	:	2.5గిగాహెడ్జ్ కోర్ మీడియాటెక్ హీలియో పీ23
ర్యామ్	:	4జీబీ
స్టోరేజ్	:	32జీబీ (128 జీబీ వరకు పెంచుకోవచ్చు)
బ్యాటరీ	:	3180 ఎమ్ఏహెచ్
కెమెరా	:	ఫ్రంట్ 8 మెగా పిక్సెల్స్, రియర్ 13 మెగా పిక్సెల్స్
స్పెషలైజేషన్	:	రియర్ ఫేసింగ్‌లో ఎల్ఈడీ ఫ్లాష్, ఆటోఫోకస్, 720 పిక్సెల్స్ వీడియో రికార్డింగ్, ఫేస్ అన్‌లాక్ సపోర్ట్
బరువు	:	143 గ్రా.
ధర	:	రూ. 13, 000

మానిటర్ కొంటున్నారా?



ఇప్పుడు అందరి ఇళ్లలోనూ కంప్యూటర్‌లు, ల్యాప్‌టాప్‌లు కామన్ అయిపోయాయి. అయితే మానిటర్ కొనేటప్పుడు మాత్రం కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అవేంటంటే..

- డిస్‌ప్లేలలో మూడు రకాలు ఉంటాయి. అవి టీఎన్, ఐపీఎస్, వీఏ. కొత్తగా మానిటర్ కొనుగోలు చేసే సమయంలో ఈ మూడింటి పనితీరు పరిగణనలోకి తీసుకోవాలి.
- ట్విస్టెడ్ నెమోటిక్(టీఎన్) డిస్ ప్లే మానిటర్స్‌కు రెస్పాన్స్ టైమ్ వేగంగా ఉంటుంది. అయితే వ్యూ యాంగిల్స్ అంతగా బాగుండవు. మీరు గేమ్స్ కోసం కావాలనుకుంటే ఈ స్క్రీన్ మంచి ఆప్షన్.
- ఇన్ ప్లేన్ స్విచ్చింగ్(ఐపీఎస్) ప్యానెల్స్‌కు కలర్ రీప్రొడక్షన్ క్యాపబులిటీ ఉంటుంది. కానీ రీఫ్రెష్ చాలా స్లోగా అవుతుంది. ఫొటోగ్రాఫర్, గ్రాఫిక్ డిజైనర్స్ కోసమైతే ఈ డిస్‌ప్లే ఎంచుకోవచ్చు.
- వర్టికల్ అలైన్‌మెంట్ ప్యానెల్స్(వీఏ)లో టీఎన్, ఐపీఎస్‌లో ఉన్న అడ్వాంటేజ్‌లన్నీ ఉంటాయి. మంచి వ్యూ యాంగిల్స్, కాంట్రాస్ట్ వంటి ప్రయోజనాలున్నాయి. మీరు రైటర్స్ అయినా, వెబ్ బ్రౌజింగ్ కోసమే అయితే ఈ మానిటర్‌ని తీసుకోండి.
- సాధారణంగా రెస్పాన్స్ టైమ్‌ను మిల్లీ సెకండ్స్‌లో లెక్కిస్తారు. కాబట్టి మానిటర్ కొనుగోలు సమయంలో లోయర్ రెస్పాన్స్ టైమ్ ఉన్న మానిటర్ ఎంపిక చేసుకుంటే బాగుంటుంది. దీని ద్వారా ఇమేజ్ తేడాలు క్విక్ యాక్షన్ మూవీస్, గేమ్స్ ఆడే సమయంలో ఇబ్బందులు రావు.
- మానిటర్‌కు డీవీఐ, హెచ్‌డీఎమ్ఐ పోర్టులు కూడా ఉండేలా చూసుకోవాలి. హెచ్‌డీఎమ్ఐ పోర్టు సహాయంతో కామ్ కార్డర్, డిజిటల్ కెమెరా, మీడియా ప్లేయర్ వంటి డివైజ్‌లను మానిటర్‌కి నేరుగా కనెక్ట్ చేసుకొని మానిటర్‌లోనే చూడవచ్చు.

పాతవి పోతుంటాయి. కొత్తవి వస్తుంటాయి. ఎలక్ట్రానిక్స్ గ్యాడ్జెట్స్ విషయంలో ఆ పాత కొత్తల మధ్య వారధి ఈ మెగా ఈవెంట్. అదే సీఈఎస్ (కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ షో) . జనవరి 9 నుంచి 12 వరకు జరిగిన ఈ షోలో ఎన్నో కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచాయి. ఈ సారి ఎలాంటి గ్యాడ్జెట్స్ ఆకట్టుకోనున్నాయో పోయిన వారం తెలుసుకున్నారు. మరి ఇప్పుడు షో ముగిసింది. ఏ గ్యాడ్జెట్స్ ఎక్కువగా ఆకట్టుకున్నాయో, కొత్త టెక్నాలజీని ఏ సంస్థలు తీసుకొచ్చాయో ఈ వారం తెలుసుకోండి. అమెరికాలోని లాస్‌వెగాస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సీఈఎస్- 2018 సమీక్ష ఇది.



ఆకట్టుకున్నాయిలా..

కండ్లు మిరిమిట్లు గొలిపే కాంతులు.. అంతకు మించి అదిరిపోయే ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్ కొత్తదనాన్ని చూపించేందుకు కంపెనీలు ఎంత తపన పడ్డాయో చూపించింది సీఈఎస్ 2018 ఈవెంట్. ఒకదాన్ని మించి మరొకటి తమ ప్రొడక్ట్ స్‌ను వినూత్నంగా రూపొందించాయి. కన్జ్యూమర్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గ్రాండ్ షో విశేషాలివి.

బెస్ట్ గేమింగ్:



కంప్యూటర్స్‌లో, సెల్‌ఫోన్స్‌లో ఇప్పటి వరకూ చాలా గేమ్స్ ఆడి ఉంటారు. కానీ ఎన్వీడియా ప్రవేశపెట్టిన బీఎఫ్‌జీడీ (బిగ్ ఫార్మాట్ గేమింగ్ డిస్‌ప్లేస్) సీఈఎస్‌లో బెస్ట్ గేమింగ్ గ్యాడ్జెట్‌గా నిలిచింది. రెండు వింతైన ప్రపంచాలను చూపించే స్క్రీన్‌లు ఉన్న గేమింగ్ కన్సోల్ ఇది. ఆసస్, హెచ్‌పీ, ఎసర్ వంటి కంపెనీలతో కలిసి సీఈఎస్‌లో ఎన్వీడియా ఈ టెక్నాలజీని ప్రదర్శించింది. అధిక స్థాయి గేమ్ మానిటరింగ్‌తో పాటు అపారమైన సున్నితత్వాన్ని కలిగిన ఈ పెద్ద స్క్రీన్.. జి-సింక్ టెక్నాలజీతో పనిచేస్తుంది.

ఫోర్డ్ ఓజో:



మోటార్ సైకిల్స్ విభాగంలో సీఈఎస్ 2018కు ప్రత్యేక ఆకర్షణ ఫోర్డ్ ఓజో. ప్రదర్శనలో ఉంచిన లైట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌లో దీన్ని బెస్ట్‌గా చెప్పొచ్చు. అచ్చం జిరాఫీలా ఎత్తైన మెడ కలిగి ఉండి, కూర్చొనే సీటును మాత్రం తక్కువ ఎత్తులో కలిగి ఉండి.. చిన్న టైర్లతో డిఫరెంట్‌గా దర్శనమిచ్చిందీ నయా బండి. ఒక్కసారి రీచార్జ్ చేస్తే చాలు..యాభై మైళ్ల వరకు ఆగకుండా దూసుకెళ్తుంది. దీన్ని కాలిఫోర్నియాకు చెందిన ఓజో కంపెనీ తయారు చేసింది. త్వరలోనే పూర్తిస్థాయిలో మార్కెట్‌లోకి రానున్నది.



బెస్ట్ రోబో :

ఇప్పటి వరకు చాలా రోబోలను చూసుంటాం. భారీ ఎల్‌సీడీ ముఖాలు, భావావేశంతో కూడిన కండ్లు, వినూత్నమైన కదలికలతో కూడిన రోబోలను మరింత అప్‌డేటెడ్‌గా తయారు చేసేందుకు పోటీపడుతున్నాయి పలు కంపెనీలు. ఈ ఏడాది సోనీ కంపెనీ ఒక మనోహరమైన రోబో డాగ్‌ను సృష్టించింది. దీనికి ఐబోగా పేరు పెట్టారు. సెన్సార్స్, సర్వోస్‌లతో రూపొందిన ఈ రోబో డాగ్ కదలికలు, స్పందనలు.. అద్భుతం అనిపిస్తాయి. అందుకే సోనీ రూపొందించిన ఐబో రోబోడాగ్‌ను సీఈఎస్‌లో ది బెస్ట్ అనకుండా ఉండలేమంటున్నారు నిపుణులు.

ఎసర్ కొత్త ఎంట్రీ:



ల్యాప్‌టాప్‌ల తయారీలో ఇప్పటికే తన ప్రత్యేకతను చాటుకొన్న ఎసర్ కంపెనీ.. 2018లో మరోసారి కొత్త వర్షన్‌తో ఎంట్రీ ఇచ్చింది. స్విఫ్ట్7 అల్ట్రా బుక్ వెర్షన్‌కు అప్‌డేటెడ్ వెర్షన్ ఎసర్ స్విఫ్ట్7ను సీఈఎస్‌లో లాంచ్ చేసింది. ఇప్పుడు ప్రపంచంలో ఇదే థిన్నెస్ట్(అతి పలుచని) ల్యాప్‌టాప్‌గా చెబుతున్నారు. అంతర్గతంగా 4జీ ఎల్‌టీఈ టెక్నాలజీని కూడా కలిగి ఉండడం విశేషం. ఇక ఈ ఏడాది వచ్చిన 2018 డెల్ ఎక్స్‌పీఎస్ 13కు ఇది ప్రత్యర్థిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు టెక్నాలజీ నిపుణులు.

మెరిసిన మెర్సిడెస్:



సీఈఎస్ లాంటి గ్రాండ్ ఈవెంట్స్‌ను ఉపయోగించుకోవడంలో ముందుంటుంది మెర్సిడెస్ బెంజ్. తన ప్రొడక్ట్స్‌ను ప్రదర్శనకు ఉంచేందుకు పోటీపడుతుంది. ఎప్పటిలాగే ఈసారి కూడా ఎమ్‌బక్స్ అనే కొత్త టెక్నాలజీతో ముందుకొచ్చింది. ఈ టెక్నాలజీ సాయంతో.. కారులో చల్లదనాన్ని, ఉష్ణోగ్రతలను కంట్రోల్ చేయొచ్చు. . కారులో కూర్చొని నోటితో చెబితే చాలు.. ఆ వాయిస్‌కు తగ్గట్టు కారులోని టెంపరేచర్, కూలింగ్‌లు మారిపోతుంటాయి. అదే ఈ ఎమ్‌బక్స్.

స్యామ్‌సంగ్ ది వాల్:



ఈ ఏడాది స్యామ్‌సంగ్ నుంచి దూసుకొచ్చిన కొత్త టీవీ.. సీసీఎస్ 2018లో ది బెస్ట్‌గా నిలిచింది. ఈ కంపెనీ ప్రవేశపెట్టిన 'ది వాల్' అందరినీ ఆకట్టుకున్నది. మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో రూపొందిన ఈ అధునాతన టీవీ ఓఎల్ఈడీలో లభించే అన్ని ఫీచర్స్‌నూ కలిగి ఉన్నది. ప్రకాశవంతమైన స్క్రీన్ మీద సొగసైన చిత్రాన్ని వీక్షించేందుకు అనువైన టీవీ 'ది వాల్' అని చెప్పొచ్చు.

సూపర్ హెడ్‌సెట్:



ఫోన్, ల్యాప్‌టాప్‌లకు ఎంత ప్రాముఖ్యతనిస్తారో హెడ్‌సెట్స్‌కూ అంతే ప్రాధాన్యం ఇస్తున్నారిప్పుడు. అందుకే ప్రముఖ కంపెనీ సెన్‌హైసర్ కొత్త ప్రొడక్ట్‌ను ఈ గ్రాండ్ ఈవెంట్‌లో రిలీజ్ చేసింది. న్యూ హెచ్‌డీ 820 హెడ్‌ఫోన్స్‌ను నూతన ఫీచర్స్‌తో అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండువైపులా బయటకు కనిపించేలా దీనికి గొరిల్లా గ్లాస్ విండో ఉండడం విశేషం. చెవులకు వినసొంపైన ధ్వనిని అందించేందుకు ఇవి ఉపయోగపడుతాయి. అందుకే సీఈఎస్ ఈవెంట్‌లో ది బెస్ట్‌గా నిలిచాయి.

సోనీ కొత్త ఫోన్..



జపాన్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం సోనీ.. సీఈఎస్ 2018లో కొత్త ఫోన్‌ను ప్రదర్శనకు ఉంచింది. ఎక్స్‌పీరియా సిరీస్‌లో కొత్త ఫోన్లను లాంచ్ చేసింది. మొబైల్ లవర్స్‌ను ఆకట్టుకొనే సరికొత్త ఫీచర్స్‌తో ఎక్స్‌పీరియా ఎల్2, ఎక్స్‌పీరియా ఎక్స్ఏ2, ఎక్స్‌పీరియా ఎఎక్స్ఏ2 అల్ట్రా మోడల్స్‌లో.. ఇవి అందుబాటులోకి రానున్నట్టు కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ టెక్నాలజీతో యూజర్స్‌ను అలరించే వాట్సాప్.. మరిన్ని కొత్త ఫీచర్స్ తీసుకువస్తున్నది. అవేంటంటే..

వాట్సాప్‌లో కొత్త ఫీచర్లు

ఒకేసారి గ్రూప్ కాలింగ్:

ఇప్పటివరకూ వాట్సాప్‌లో ఒకసారి ఒక వ్యక్తితో మాత్రమే వాయిస్ లేదా వీడియోకాల్ మాట్లాడే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ఏదైనా గ్రూప్‌లో వీడియోకాల్ చేయడం ద్వారా.. ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులందరితో ఒకేసారి వాయిస్ లేదా వీడియోకాల్ మాట్లాడుకోవచ్చు. ఒక విషయాన్ని స్నేహితులందరితో ఒకేసారి షేర్ చేసుకోవడానికి ఇది మంచి ఫీచర్. త్వరలోనే ఇది అందుబాటులోకి రానున్నది.



క్విక్ స్విచ్:



వాట్సాప్‌లో అందుబాటులోకి రానున్న మరో అధునాతన ఫీచర్ ఇది. సాధారణంగా వాట్సాప్‌లో అవతలి వ్యక్తితో వాయిస్ కాల్‌తో మాట్లాడుతున్నప్పుడు, అదే సమయంలో వీడియో కాల్ మాట్లాడడం సాధ్యం కాదు. మాట్లాడుతున్న వాయిస్ కాల్‌ను కట్ చేసి, మళ్లీ వీడియో కాల్ చేయాలి. అయితే ఈ 'క్విక్ స్విచ్' వాయిస్ కాల్ మాట్లాడుతుండగానే, వీడియో కాల్‌లోకి వెళ్లిపోవచ్చు. స్క్రీన్‌పై వీడియోకాల్ ఆప్షన్ సెలెక్ట్ చేస్తే అవతలి వ్యక్తికి రిక్వెస్ట్ వెళుతుంది. ఆ వ్యక్తి అంగీకారం తెలిపితే.. మాట్లాడుతున్న వాయిస్‌కాల్, వీడియోకాల్‌గా కన్వర్ట్ అవుతుంది. లేదంటే వీడియోకాల్ కట్ అయిపోయి, వాయిస్‌కాల్ కొనసాగుతుంది. ఆండ్రాయిడ్ బీటా వెర్షన్‌లో ఈ ఫీచర్ ఇప్పటికే అందుబాటులో ఉన్నది.

డిస్మిస్!



సాధారణంగా వాట్సాప్‌లో ఎంతమందైనా అడ్మిన్లుగా ఉండే సౌకర్యం ఉంది. ఇంతకు ముందైతే గ్రూప్‌లో అడ్మిన్‌గా ఉన్న వ్యక్తిని బాధ్యతల నుంచి తప్పించాలనుకొంటే పూర్తిగా గ్రూప్ నుంచే తొలిగించాల్సి వచ్చేది. కావాలనుకొంటే మళ్లీ ఆ వ్యక్తిని గ్రూప్‌లోకి కొత్తగా చేర్చుకోవాల్సి ఉంటుంది. ఇకపై అలాంటి ఇబ్బంది లేకుండా కొత్త ఫీచర్ అందుబాటులోకి తెచ్చింది వాట్సాప్. ఈ ఫీచర్‌తో ఒక అడ్మిన్‌ను పూర్తిగా గ్రూప్ నుంచి తొలిగించకుండా, గ్రూప్ అడ్మిన్‌గా మాత్రమే తొలిగించే వెసులుబాటు ఉంటుంది. టెస్టింగ్ దశలో ఉన్న ఈ ఫీచర్ త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగంలోకి రానుంది. ఈ డిస్మిస్ ఆప్షన్‌ను ఎలా ఉపయోగించాలనే విషయాన్ని స్క్రీన్ షాట్ ద్వారా ఇన్ఫోషేర్ చేసింది వాట్సాప్. అయితే ఈ ఫీచర్‌ను వాడుకోదలచినవారు కచ్చితంగా గ్రూప్ అడ్మిన్ అయి ఉండాలి.

టైమ్‌కు తిండి పెడుతుంది



ఇంటి దగ్గర ఉండేవాళ్లయితే పెంపుడు జంతువులకు సమయానికి భోజనం పెట్టగలుగుతారు. కానీ ఆఫీసులకు వెళ్లే వాళ్లకైతే, వాటిని చూసుకోవడం కొంచెం కష్టమే. అలాంటి వారి కోసం రూపొందినదే క్యాట్స్‌ప్యాడ్. ఈ మెషీన్ స్పెషాలిటీ ఏమిటంటే.. మీరు ఇంట్లో లేకపోయినా మీ పెంపుడు జంతువుకు సమయానికి తిండి పెడుతుంది. అదెలా సాధ్యమంటారా? ఈ మెషీన్ ఇంట్లోని వైఫైకి కనెక్ట్ చేయబడి ఉంటుంది. ఒక నిర్దిష్టమైన సమయాన్ని సెట్ చేసిపెడితే చాలు.. పెట్‌కు భోజనం పెట్టి మీ బాధ్యతను అది నిర్వర్తిస్తుంది. పెంపుడు జంతువుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కలిగి ఉంటుంది. అది లిమిట్ లేకుండా తింటున్నా, ఓవర్ వెయిట్ అయినా యజమానిని అలర్ట్ చేసేస్తుంది ఈ మెషిన్. అంటే కేవలం పెంపుడు పిల్లుల కోసమే కాదు, ఇతర పెంపుడు జంతువుల కోసం కూడా ఇది పనిచేస్తుంది.

నమస్తే తెలంగాణ
యువ
[హైదరాబాద్]
బుధవారం 17 జనవరి 2018



శక్తినిచ్చే పానీయం..యువతపై ప్రభావం

మాదక ద్రవ్యాలు యువతను పాడుచేస్తున్నాయి. ఇదొక కోణం. ఇంకో కోణం ఏంటంటే.. శక్తి నిచ్చే పానీయాలు. అవును. ఎనర్జీ డ్రింక్స్ కూడా యువత ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఎలాగో తెలుసా?

ఎనర్జీ డ్రింక్స్ కెనడాలోని సగానికి పైగా యువత ఆరోగ్యం పాడవడానికి కారణం అవుతున్నాయి. వాటర్‌లూ యూనివర్సిటీ పరిశోధకులు చేసిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడయింది. పన్నెండు నుంచి ఇరవై నాలుగు సంవత్సరాలున్న రెండు వేల ఐదువందల మంది యువకులపై ఈ అధ్యయనం చేశారు. ఇందులో 55.4శాతం మంది ఎనర్జీ డ్రింక్స్‌ని సేవించారు. తీసుకున్న వారిలో 24.7 శాతం మంది గుండెకు సంబంధించిన వ్యాధులతో, 24.1 శాతం మంది నిద్రకు సంబంధించిన సమస్యతో, 18.3 శాతం మంది తలనొప్పి సమస్యలతో బాధపడుతున్నట్లు తేల్చారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని యువత ఆరోగ్యం మీద ఎనర్జీ డ్రింక్స్ ప్రభావం చాలా వరకు ఉంటుందట. అందుకే పిల్లలకు శక్తికి సంబంధించిన పానీయాలు అమ్మడం నిషేదించారు. క్రీడాకారులకు కూడా అవసరం అయితే తప్ప ఎనర్జీ డ్రింక్ ఇవ్వకూడదని వైద్యులకు, కోచ్‌లకు నోటీసులు ఇచ్చారు. యువత ఆరోగ్యం మీద ప్రభావం చూపుతున్న ఈ ఎనర్జీ డ్రింకుల అమ్మకాలపై నిషేదం అమలు చేశారు. ముఖ్యంగా టీనేజీ పిల్లలకు ఎట్టిపరిస్థితుల్లో ఎనర్జీ డ్రింకులు అమ్మకూడదని నిర్ణయించారు.





మార్పు కోసం..
చమత్కారం!

'రక్తదానం చేయండి. కానీ రోడ్లకు కాదు'
'బిఫోర్ వైన్. ఇట్స్ ఫైన్. ఆఫ్టర్ వైన్ యూ పే ఫైన్'

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీలోని మచ్చుకు రెండు పోస్టులివి. ఈ పోస్టుల్లో వ్యంగ్యం, బాధ్యత, అవగాహన ఇలా చాలా రకాల అంశాలున్నాయి. ఎత్తిపొడుస్తూ, చమత్కరిస్తూ పెట్టిన ఈ పోస్టులు సోషల్‌మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంటాయి. మరి ఇవి పెట్టింది ఎవరు? అడ్మిన్ హెచ్ అంటే ఏంటి? ఎవరు? మార్పు కోసం చమత్కారాలను రాస్తున్న అడ్మిన్ హెచ్ పరిచయం.



హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ విభిన్న ధోరణులతో నెజటిజన్లను ఆకట్టుకుంటున్నది. ఈ పేజీకి తెర వెనుక ఉండి పనిచేస్తున్న వాళ్ల గురించి, వాళ్లు చేస్తున్న కార్యక్రమాలు, పెడుతున్న పోస్టుల గురించే ఈ కథనం.

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్లమీద వాహనదారులకు సేవలందించడమే కాకుండా ఇంటర్నెట్‌లో నెటిజన్ల హృదయాలనూ గెలుచుకుంటున్నారు. సామాజిక బాధ్యతతో అవగాహన కల్పిస్తున్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్‌కు డిసెంబర్ 31 నుంచి క్రేజ్ బాగా పెరిగింది. అంతకుముందు కూడా ఫేస్‌బుక్‌లో యాక్టివ్‌గా ఉన్న ఈ పేజీ గత నెల రోజులుగా మాత్రం ఎక్కువ పాపులర్ అయింది. లైకులు, ఫాలోవర్స్ అమాంతం పెరిగిపోయారు. కారణం అడ్మిన్ హెచ్. ఏదైనా సరే మనం చేసే పని ఇతరులకు నచ్చాలంటే.. కొత్తదనం, సృజనాత్మకత ఉండాలి. వీటితో పాటు కొంత చమత్కారం, కొంత వ్యంగ్యం కావాలి. అడ్మిన్ హెచ్ అదే చేస్తున్నాడు(రు).

27 యేండ్ల హరినాథ్ రెడ్డి 2010 నుంచి ఈ పేజీకి అడ్మిన్‌గా ఉంటూ సేవలందిస్తున్నాడు. హరినాథ్ పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. 2009లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగంలో రిక్రూట్ అయ్యాడు. 2010 నుంచి ఫేస్‌బుక్ పేజీ బాధ్యతలు చూసుకుంటున్నాడు. ఓసారి వ్యంగంతో కూడిన ఒక పోస్ట్ పెట్టాడు హరినాథ్. దానికి ఊహించని స్పందన వచ్చింది. హాస్యం ఆరోగ్యకరమైనది అనే చిన్న విషయాన్ని గ్రహించిన హరినాథ్ రెడ్డి ఇదే అంశంపై ఏకాగ్రత పెట్టి పోస్టులు రాయడం ప్రారంభించాడు. నవ్వులు పంచుతూ బాధ్యతని గుర్తు చేయడం మొదలుపెట్టాడు.

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్‌కు డిసెంబర్ 31 నుంచి క్రేజ్ బాగా పెరిగింది. అంతకు ముందు కూడా ఫేస్‌బుక్‌లో యాక్టివ్‌గా ఉన్న ఈ పేజీ గత నెల రోజులుగా మాత్రం ఎక్కువ పాపులర్ అయ్యింది. లైకులు, ఫాలోవర్స్ అమాంతం పెరిగిపోయారు. కారణం అడ్మిన్ హెచ్.

ఇది ప్రభుత్వానికి సంబంధించినది. పైగా పోలీస్ వ్యవస్థకు సంబంధించినది కాబట్టి చెప్పాలనుకున్న విషయాన్ని పరిధులు దాటకుండా హాస్యం జోడించి చెప్తున్నాడు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి వార్తలు, ఫొటోలు తెప్పించుకుని బిఫోర్, ఆఫ్టర్ ఫొటోలు, వాటి తాలూకు ఫలితాలను పెడుతున్నారు. పేజీ ద్వారా ఆన్‌లైన్‌లో కంప్లైంట్‌లను కూడా స్వీకరిస్తున్నారు. కేసులకు సంబంధించిన విషయాలను ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటున్నారు.

పెట్రోల్ బంకుల్లో 'ఇచ్చట సెల్‌ఫోన్ వాడరాదు' అనే బోర్డులు పెడుతారు. ఇక్కడ 'పేటీఎం కరో' అంటూ పక్కనే ఇంకో బోర్డు కనిపిస్తుంది. చిన్న అంశాన్ని లోతుగా ఆలోచించి ఈ పోస్ట్‌ను అడ్మిన్ హెచ్ పేరుతో పేజీలో పెట్టారు. కేవలం పోస్టులే కాకుండా.. సినిమాల్లోని సన్నివేశాల స్క్రీన్ షాట్‌లను, ఫొటో కామెంట్లను పెడుతున్నారు. ఈ పేజీకి షేక్ హిదాయతుల్లా, హరినాథ్‌రెడ్డిలు అడ్మిన్లుగా ఉన్నారు. వీళ్లిద్దరూ పేజీకి సంబంధించిన వ్యవహార బాధ్యతలను చూసుకుంటున్నారు. ముఖ్యంగా హరినాథ్ టెక్నాలజీని వాడుతూ యువతలో మార్పు కోసం వ్యంగంతో కూడిన పోస్టులు, భిన్నమైన చిత్రాలను ఈ పేజీలో పోస్ట్ చేస్తున్నారు. అంతేకాదు.. ఏదైనా ఒక అంశాన్ని ఎంచుకొని పోల్ నిర్వహిస్తుంటారు కూడా. భిన్నమైన అంశాల మీద పోల్ పెట్టడం వల్ల యువతను ఆకట్టుకోగలుతున్నారు. నగర యువతతో పాటు, ప్రపంచ దేశాల్లో ఉన్న నెటిజన్లు కూడా ఈ పేజీని ఫాలో అవుతున్నారు. ఆరోగ్యకరమైన వ్యంగ్యంతో అవగాహన కల్పిస్తున్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీకి సుమారు మూడు లక్షల లైక్స్ ఉన్నాయి.

హైటెక్ బ్యూటీ ట్రెండ్!



టెక్నాలజీ రోజుకో ట్రెండును పుట్టిస్తున్నది. యూత్‌ను ఆకట్టుకునేందుకు ఇప్పుడు ఇంకో ట్రెండ్ వచ్చింది.. అదే ఫ్లాషింగ్ ఐలాషెస్ ట్రెండ్.

కనుబొమ్మలకు రంగులేసుకోవడం, అందమైన ఆకారంలో కత్తిరించుకోవడం వంటి ట్రెండ్‌లు పాతవయ్యాయి. జపాన్ దేశస్తులు ప్రారంభించిన ఈ లేటెస్ట్ ట్రెండ్ సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఎల్ఈడీ బల్బ్‌లతో తయారు చేసిన ఫ్రేమ్‌ను కనుబొమ్మలకు పెట్టుకుంటే తళుక్కున మెరుస్తారు. రాత్రిపూట జరిగే పార్టీల్లో ఇది పెట్టుకుంటే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. ప్రయోగాత్మకంగా ఆకుపచ్చ రంగు మాత్రమే మార్కెట్‌లో విడుదల చేశారు. జపాన్‌లోని రిట్సుమైకన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు దీన్ని తయారు చేశారు. లాస్‌వెగాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణుల సమక్షంలో దీన్ని ఆవిష్కరించారు. ఇవి వైర్‌లెస్ ఎల్ఈడీ కనుబొమ్మలు. కళ్లకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా, దీని కాంతి ప్రసరణ కళ్లపై ప్రభావం చూపకుండా ఉండేలా తయారు చేశారు. ఉదయం పూట కన్నా రాత్రి వేళల్లో ఇది తొడిగితే కళ్లు ఆకర్షణీయంగా ఉంటాయి. హైటెక్ బ్యూటీకి సంబంధించిన చిత్రాలు, వీడియోలపై ఇంటర్నెట్‌లో కామెంట్ల వర్షం కురుస్తున్నది.

రోడ్డెక్కారు..రచ్చ చేశారు!



ఫ్లాష్‌మాబ్ ఎక్కడ చేస్తారు? ఏ షాపింగ్ మాల్‌లోనో, ఏదైనా కాలేజ్ ఈవెంట్లోనో చేస్తారు. ఈ అమ్మాయిలు ఏకంగా రోడ్డుమీద చేసేశారు. ఎక్కడ? ఎవరా అమ్మాయిలు?

ఏడ జాగ లేనట్టు.. ఈ అమ్మాయిలు రోడ్డు మీద ఫ్లాష్‌మాబ్ చేశారు. రోడ్డు బ్లాక్ చేశారు. ట్రాఫిక్ జామ్‌కు కారణమయ్యారు. మంగళూరు సెయింట్ అగ్నెస్ కాలేజ్ 100వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మాయిలు ఫ్లాష్‌మాబ్‌కు ప్లాన్ చేసుకున్నారు. ఎక్కువమందిని ఆకట్టుకోవాలనే ఆలోచనతో రద్దీ ఉండే ప్రదేశంలో చేయాలనుకున్నారు. మెయిన్ రోడ్డు మీద గంటసేపు డ్యాన్సులు చేసి హంగామా చేశారు. రోడ్డు ఎక్కి రచ్చ చేశారు. ట్రాఫిక్ అంతా స్తంభించిపోవడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫిక్ క్లియర్ చేసి అందరినీ పంపించారు. పబ్లిసిటీ కోసం రోడ్డెక్కిన అమ్మాయిలను, కాలేజ్ యాజమాన్యాన్ని పోలీసులు మందలించారు. ఈ విషయంపై చాలామంది స్పందించారు. కొందరు దీన్ని పూర్తిగా వ్యతిరేకించగా, ఇంకొందరు మద్దతు తెలిపారు. ఏదైనా హద్దులు మీరకుండా, అతిక్రమణలకు పోకుండా చేస్తే బాగుంటుందని మరికొందరు హెచ్చరించారు.

అది ఒక చల్లని ఉదయం. 17 సంవత్సరాల అమికా జార్జ్ టేబుల్ ముందు కూర్చొని బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న సమయంలో నాటి పత్రికలో యుక్తవయస్సు అమ్మాయిల గురించి వచ్చిన ఒక వార్త ఆమెను ఎంతగానో కదిలించింది. ఉత్తర ఇంగ్లాండ్ నగరానికి చెందిన కేవలం పది యేండ్ల వయస్సున్న బాలికలు ప్రతినెల వారం రోజులు స్కూల్‌కు రావడం లేదన్నది ఆ వార్త. దానికి ప్రధానకారణం వారి కుటుంబాలు సానిటరీ నాప్కిన్స్ కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ఉండడమే. ఇది జరిగింది గత ఏడాది. వారికోసం ఏమన్న చేయాలన్న సంకల్పం నుంచి ఉద్భవించిందే 'ఫ్రీ పీరియడ్స్' ప్రచారం. కేరళ సంతతికి చెందిన 18 సంవత్సరాల అమికా జార్జ్ ఇంగ్లాండ్‌లో నిర్వహిస్తున్న ప్రచారమిది.



మంచికోసం.. సరికొత్త ప్రచారం!

నిజానికి ఇది లండన్‌లోని బాలికల సమస్య మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది బాలికల సమస్య. పీరియడ్స్ సమయంలో బాలికలు క్లాస్‌లు మిస్ అవ్వడమో లేదా స్కూల్‌నుండి డ్రాపవుట్ కావడమో చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం రుతుక్రమ ఉత్పత్తుల మీదా అవగాహన లేకపోవడమే. దీనిపై అవగాహన కోసం అమికాజార్జ్ ఫ్రీ పీరియడ్స్ పేరుతో సాగిస్తున్న ప్రచారానికి లండన్‌లో విస్తృతంగా ఆదరణ లభించింది. ఈ ప్రచారం ద్వారా ఆమె పాఠశాలల్లో ఉచిత భోజనంతో పాటు రుతుక్రమ ఉత్పత్తులను కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సంతకాల సేకరణ

అమికా ఫ్రీ పీరియడ్స్ ద్వారా 1,33,000 సంతకాలు సేకరించి తన ప్రచారానికి మద్దతును సంపాదించింది. ఇటీవల రాజకీయ నాయకులు, కార్యకర్తలు, మోడల్స్‌తో కూడిన వేలాదిమంది నిరసనకారులు డౌనింగ్ స్ట్రీట్ బయట పోగయ్యి 'పీరియడ్ పేదరికా'న్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంగ్లండ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. పేద విద్యార్థులకు ఉచితంగా సానిటరీ నాప్కిన్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెన్యాలోని ఒక చారిటీ సంస్థ ప్రముఖ స్కూళ్లకు సానిటరీ ఉత్పత్తులను అందిస్తున్నదట. 'మా ప్రచారం అనేకమందిని ఆకర్శించింది. ఎందుకంటే అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించే యుకెలో పేదరికం ఇటువంటి స్థాయిలో ఉందని ప్రజలు అశ్చర్యపోయారని' ఆమె పేర్కొన్నారు.

మీడియా ఆసక్తి

అమినా ప్రచారం విస్తృత మనోభావాలను కలిగి ఉండడంతో ఆమె సాగిస్తున్న ఆందోళన మీడియా దృష్టిని ఆకర్షించారు. మహిళా సమానత్వం, పెద్ద సంఖ్యలో ఉన్న పేదరికం బ్రిటన్‌కు పెద్ద సమస్యగా పరిణమించింది. దీంతో పలు రాజకీయ పార్టీలు ఈ సమస్యను పరిష్కరించేందుకు నడుం బిగించాయి. పాఠశాలల్లో 'పీరియడ్ పేదరికం' నిర్మూలించడానికి 10 మిలియన్ ఫౌండ్లు చెల్లించడానికి లేబర్ పార్టీ ముందుకు వచ్చింది. అలాగే పేద మహిళలు, విద్యార్థులకు ఉచితంగా సానిటరీ ఉత్పత్తులను అందిస్తామని గ్రీన్‌పార్టీ ప్రతిజ్ఞ చేసింది.

ప్రపంచవ్యాప్తం

అమికా కేరళ సంతతికి చెందిన యువతి. తరచుగా కేరళకు వస్తుంటుంది. అందుకే తన ప్రచారాన్ని కేవలం యుకెలోనే కాకుండా విస్తృత పరచాలని చూస్తున్నది. నేపాల్ నుండి ఫిలిఫ్పైన్స్ వరకు ఆమె ప్రచారం ఆకర్షించింది. అంతేకాదు కేరళకు చెందిన 'షీ పాడ్ స్కీం'ను ప్రోత్సహిస్తుంది కూడా. ఈ సమస్యను ప్రపంచ వ్యాప్తంగా చట్టసభ సభ్యులు చర్చించేలా యుకె దాటి ప్రచారం విస్తరించాలని కోరుకుంటున్నది. అమికా రుతుస్రావ సమస్యను అంతం చేయడానికి సానిటరి ఉత్పత్తులను ఉపయోగించాలని కోరుతూ భారతదేశంలోని ప్రచారకర్తలతోనూ పనిచేయాలని నిర్ణయించారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న సిగ్గు నుంచి బయటపడేలా పోత్సహించాలని ఆమె కోరుకుంటున్నారు.

సుడోకు

డైలీ సుడోకు 101 సమాధానం

5	6	7	2	9	8	4	1	3
9	8	1	7	4	3	2	5	6
4	3	2	6	5	1	9	8	7
6	4	8	3	1	2	7	9	5
3	7	9	5	8	6	1	2	4
1	2	5	4	7	9	3	6	8
2	5	6	1	3	4	8	7	9
7	9	3	8	2	5	6	4	1
8	1	4	9	6	7	5	3	2

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -102

		6						5
				1		4	2	6
	2		6			7	8	1
7			9	6		5		3
4	5						6	8
8		3		4	2			9
6	3	8			4		1	
2	9	1		3				
5						6		

ట్వీట్



అమితాబ్ బచ్చన్
@SrBachchan



ప్రేమను వ్యక్తపరచడానికి ఆదివారం అయితే ఏంటి? ఏ వారమైతే ఏంటి? అభిమానుల దీవెనల జల్లులతో తడిసి ముద్దయిన క్షణం. మీ అభిమానానికి నా కృతజ్ఞతలు.

అమితాబ్‌ను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య
32,830,036

కామన్‌మ్యాన్ వాయిస్

భూమ్మీద తిరిగేవి, గాల్లో తిరిగేవి, నీళ్లలో తిరిగేవి.. వేటిని వదులకుండా ముక్కలు కొట్టి తినడమే ముక్కనుమ స్పెషల్.

– Srinivas Kasturi

హేతువాదులతో వచ్చిన చిక్కల్లా ఒక్కటే.. హేతువాది దేవుడు లేడని నిర్ణయించుకుంటాడు. అంతకంటే ముందు తన తెలివితో, శాస్త్రీయ పరిజ్ఞానంతో దేవుడ్ని అన్వేషిస్తాడు. అప్పుడు దేవుడు దొరక్కపోవడంతో తను లేదని నిర్ణయించుకుంటాడు. అయితే.. దేవుడ్ని వెతికే వ్యవహారం మొత్తం నడిపిన నువ్వు ఎవరైతే ఉన్నావో.. ఆ నువ్వే దేవుడు. ఆయం ఆత్మా బ్రహ్మ!

– JS Chaturvedi

వైరల్ వీడియో



పద్మావతి కాస్త పద్మావత్ అయ్యి చివరగా విడుదలకు సిద్ధమయ్యింది. ఎన్నో వివాదాలు, కేసులు, తీర్పుల తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న పద్మావత్ సినిమా ట్రైలర్ ఇది!

Padmaavat | Official Trailer | Ranveer Singh | Deepika Padukone | Shahid Kapoor

Total views : 4,079,721+
Published on Jan 14, 2018

నమస్తే తెలంగాణ
చిత్రం
[హైదరాబాద్]
బుధవారం 17 జనవరి 2018



'రంగస్థలం' చిత్రంలో రామ్‌చరణ్

రంగస్థల కేళీవిలాసం

'చిట్టిబాబుకు తన ఊరే సర్వస్వం. అందరి మంచిని కోరుకుంటూ జీవితాన్ని ఓ కేళీవిలాసంగా గడుపుతుంటాడు. తన వారి కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటాడు. సరదాకైనా సమరానికైనా సై అంటాడు. అలాంటి యువకుడి జీవిత దృశ్యరూపమే 'రంగస్థలం'' అన్నారు సకుమార్. ఆయన దర్శకత్వంలో రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'రంగస్థలం'. సమంత కథానాయిక. చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మార్చి 30న ప్రేక్షకులముందుకు రానుంది. ఈ నెల 24న టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. ప్రస్తుతం సినిమాలోని ప్రత్యేకగీతాన్ని బెంగళూరు సుందరి పూజాహేగ్డేపై చిత్రీకరిస్తున్నారు. 1985 నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్‌చరణ్ చిట్టిబాబు పాత్రలో కనిపిస్తారు. ఆయన పాత్ర భిన్న పార్శ్వాల్లో వైవిధ్యంగా వుంటుందని చిత్ర బృందం చెబుతున్నది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, మెహన్ సి.హెచ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ స్వరకర్త. జగపతిబాబు, అనసూయ, ఆది పినిశెట్టి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది.

గురువుగారొచ్చారు!



పవన్‌కల్యాణ్, వెంకటేష్

వెంకటేష్, పవన్‌కల్యాణ్ మధ్య చక్కటి స్నేహసంబంధాలు ఉన్నాయి. పరిశ్రమలో వుండే వృత్తిపరమైన పోటీని పక్కనపెట్టి ఇద్దరూ ఎంతో సఖ్యతగా వుంటారు. గతంలో వీరిద్దరు కలిసి 'గోపాల గోపాల' సినిమాలో నటించారు. తాజాగా పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'అజ్ఞాతవాసి' సినిమాలో వెంకటేష్ అతిథి పాత్రలో ప్రేక్షకులను కనువిందు చేస్తున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వెంకటేష్ నటించిన సన్నివేశాల్ని సినిమాలో జతచేశారు. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. విడుదలకు ముందునుంచే వెంకటేష్ ఈ సినిమాలో అతిథి పాత్రలో నటించనున్నట్లు ప్రచారం జరిగింది. టైటిల్స్‌లో వెంకటేష్‌కు చిత్ర బృందం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడంతో ఆయన సినిమాలో నటించింది నిజమేనని అంతా భావించారు. కానీ రిలీజ్ అయిన తర్వాత ఆయన సినిమాలో ఎక్కడా కనిపించకపోవడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. తాజాగా సోమవారం నుంచి వెంకటేష్ నటించిన సన్నివేశాల్ని సినిమాకు జోడించారు. పవన్‌కల్యాణ్‌తో కలిసి ఓ యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించారాయన. ఇటీవలే వెంకటేష్, పవన్‌కల్యాణ్‌లతో కూడిన ఓ మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదలచేసింది. ఇందులో వెంకటేష్‌ను ఉద్దేశించి పవన్‌కల్యాణ్ 'గురువుగారు' అంటూ సంభోదించగా 'గారు అక్కర్లేదమ్మా.. గురువు చాలు' అంటూ వెంకీ సమాధానం చెప్పారు. 'నాకు కొంచెం తిక్కుంది' అని పవన్ అనగా 'దానికో లెక్కుంది' అంటూ వెంకటేష్ సంభాషణను ముగించారు. వీరిద్దరిపై చిత్రీకరించిన ఈ మేకింగ్ వీడియో అభిమానులను ఆకట్టుకుంటున్నది.

రైతు పాత్రలో కార్తీ



కార్తీ

తెలుగులోనూ స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న తమిళ నటుల్లో కార్తీ ఒకరు. ఆయన నటించిన పలు తమిళ చిత్రాలు తెలుగులో అనువాదమై మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. ప్రతి సినిమాలో వైవిధ్యతకు ప్రాధాన్యతనిచ్చే కార్తీ తదుపరి సినిమాలో రైతు పాత్రను పోషిస్తున్నారు. కార్తీ కథానాయకుడిగా పాండిరాజ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. కార్తీ సోదరుడు, తమిళ హీరో సూర్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగులో ఈ చిత్రానికి 'చినబాబు' అనే పేరును ఖరారుచేశారు. కార్తీ లుక్‌తో పాటు టైటిల్‌ను ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు సూర్య. గ్రామీణ నేపథ్యంలో రైతు గొప్పతనాన్ని చాటిచెప్పే స్ఫూర్తిదాయక కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకున్నది. ఏప్రిల్‌లో ప్రేక్షకులముందుకురానుంది.



సాయిపల్లవి



అనుఇమ్మాన్యుయెల్

తెలుగు ప్రేక్షకులు రసజ్ఞులు. చక్కటి సౌందర్యారాధకులు. కొత్త అందాలకు ఎప్పుడూ స్వాగతం పలుకుతారు. వెండితెరపై తమ హృదయాల్ని మురిపించే కథానాయిలకు ఇట్టే ఫిదా అయిపోతారు. ప్రేక్షకుల అభిరుచుల్ని గౌరవిస్తూ పరిశ్రమ కూడా నిరంతరం నూతన అందాల కోసం అన్వేషణ సాగిస్తూనే ఉంది. ప్రస్తుతం ఉన్న పోటీ తరుణంలో రోజుకో కొత్త కథానాయిక తెలుగు చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. అందులో కొందరు మాత్రమే అభిమానుల హృదయాల్ని కొల్లగొడుతున్నారు. లక్కీస్టార్స్‌గా నిలుస్తున్నారు. ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో సాయిపల్లవి, అను ఇమ్మాన్యుయెల్, కీర్తిసురేష్‌తో పాటు పలువురు నూతన నాయికలు తమ ఆధిపత్యాన్ని చాటుకుంటున్నారు. చక్కటి అభినయంతో రాణిస్తూ అగ్రకథానాయికలకు గట్టిపోటీని ఇస్తున్నారు. తెలుగుతెరపై తమదైన ముద్ర వేస్తున్నారు.

సందడంతా వీరిదే..!



మెహరీన్



షాలినిపాండే

సాయిపల్లవి...

చూడగానే పక్కింటి అమ్మాయిలా, అందం..చలాకీతనం మేళవింపుతో కుర్రకారు హృదయాల్ని కొల్లగొడుతున్నది మలయాళీ సోయగం సాయిపల్లవి. 'ఫిదా' సినిమాతో తెలుగులో అరంగేట్రం చేసిన ఈ సొగసరి తొలి అడుగులోనే అభిమానుల ఆరాధ్యనాయికగా నిలిచింది. ఈ సినిమా ఆమెకు తెలుగులో తిరుగులేని గుర్తింపు తీసుకొచ్చింది. ఇటీవలే విడుదలైన 'ఎమ్‌సీఏ'తో రెండో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ఆమె డేట్స్ కోసం ప్రస్తుతం దర్శకనిర్మాతలంతా క్యూ కడుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో అరడజనుకు పైగా సినిమాల్లో నటిస్తూ బిజీగా వుంది. నాగశౌర్యతో 'కణం', హనురాఘవపూడి, శర్వానంద్ సినిమాతో పాటు దిల్‌రాజు నిర్మిస్తున్న మల్టీస్టారర్ 'దాగుడు మూతలు'తో పాటు మరికొన్ని తెలుగు చిత్రాల్లో నటిస్తున్నది సాయిపల్లవి. తమిళంలో సూర్య, సెల్వరాఘవన్ సినిమా, ధనుష్‌తో 'మారి-2' చిత్రాలను అంగీకరించింది. సాయిపల్లవి దూకుడు చూస్తుంటే ఈ ఏడాదంతా ఆమెదే హవా కొనసాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదనిపిస్తుంది.

రష్మిక మందన

తెలుగులో ఒక్క సినిమా విడుదలకాకపోయినా చక్కటి అవకాశాల్ని అందిపుచ్చుకుంటున్నది బెంగళూరు సొగసరి రష్మిక మందన. కన్నడలో రెండేళ్ల క్రితం విడుదలైన 'కిరిక్ పార్టీ'తో దక్షిణాది చిత్ర వర్గాల దృష్టిని ఆకర్షించిన రష్మిక మందన ఆపై టాలీవుడ్ బాట పట్టింది. ప్రస్తుతం నాగశౌర్యతో 'ఛలో', విజయ్‌దేవరకొండ, పరశురామ్ కలయికలో గీతా ఆర్ట్స్ సంస్థ రూపొందిస్తున్న సినిమాలో కథానాయికగా నటిస్తున్నది. ఈ చిత్రాలతో పాటు రామ్ కథానాయకుడిగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కనున్న సినిమాలో రష్మిక మందనను కథానాయికగా ఎంచుకున్నట్లు తెలిసింది. దిల్‌రాజు నిర్మించనున్న ఈ చిత్రానికి త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించనున్నారు. ఫిబ్రవరిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానున్నది.

కైరా అద్వానీ

భారత క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా రూపొందిన బాలీవుడ్ చిత్రం 'ధోనీ'తో సక్సెస్‌ను అందుకుంది కైరా అద్వాణీ.



కైరా అద్వానీ

తాజాగా 'భరత్ అను నేను'తో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్నది. మహేష్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా వేసవిలో ప్రేక్షకుల ముందుకురానున్నది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే మరో బంపర్‌ఆఫర్‌ను సొంతం చేసుకున్నది ఈ సొగసరి. రామ్‌చరణ్, బోయపాటి శ్రీను సినిమాలో కథానాయికగా కైరా అద్వాణీ పేరు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

కీర్తి సురేష్...

రామ్ కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రెండేళ్ల క్రితం విడుదలైన 'నేను శైలజ' చిత్రం కీర్తిసురేష్ సినీ జీవితాన్ని మలుపుతిప్పింది. తెలుగులో ఈ సినిమా ఆమెకు చక్కటి శుభారంభాన్ని ఇచ్చింది. చక్కటి నటనతో ఆకట్టుకున్న ఆమెను తెలుగులో పలు అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి. పవన్‌కల్యాణ్ సరసన 'అజ్ఞాతవాసి' సినిమాలో నటించింది. తాజాగా అలనాటి మేటి నటి సావిత్రి జీవితం ఆధారంగా రూపొందుతున్న 'మహానటి' సినిమాలో టైటిల్ పాత్రలో నటిస్తున్నది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ సినిమాకు నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే తమిళంలో సూర్య, విక్రమ్, విశాల్‌లతో సినిమాలు చేస్తున్నది.

మెహరీన్

తొలి సినిమా 'కృష్ణగాడివీరప్రేమగాథ'లో నటనకు ప్రాధాన్యమున్న పాత్రలో కనిపించిన మెహరీన్ ఆపై తన పంథాను మార్చి గ్లామర్ బాటను పట్టింది. గత ఏడాది నాలుగు చిత్రాల్లో నటించి ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది. కొన్ని పరాజయాలు ఎదురైనా మెహరీన్ క్రేజ్ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం గోపీచంద్‌తో ఓ సినిమా చేస్తున్నది. వరుణ్‌తేజ్‌తో మరో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



కీర్తి సురేష్

అను ఇమ్మాన్యుయెల్

ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరో సినిమా మొదలవుతుందంటే అందులో కథానాయికగా తొలుత వినిపిస్తున్న పేరు అను ఇమ్మాన్యుయెల్. 'మజ్ను' సినిమాతో తెలుగులో అరంగేట్రం చేసిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ పట్టిందల్లా బంగారం అయిపోతున్నది. తొలి సినిమా నుంచే గ్లామర్ తళుకులతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న ఆమె కెరీర్‌లో నాలుగో సినిమా 'అజ్ఞాతవాసి' ద్వారా పవన్‌కల్యాణ్‌తో జోడీ కట్టింది. ప్రస్తుతం అను ఇమ్మాన్యుయెల్ అల్లు అర్జున్ సరసన 'నా పేరు సూర్య- నా ఇల్లు ఇండియా', నాగచైతన్య, మారుతి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాల్లో నటిస్తున్నది. వీటితో పాటు రామ్‌చరణ్, బోయపాటి శ్రీను కలయికలో తెరకెక్కుతున్న సినిమాలో అను ఇమ్మాన్యుయెల్‌ను కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

వీరితో పాటు షాలినిపాండే(అర్జున్‌రెడ్డి ఫేమ్), శ్రద్ధాశ్రీనాథ్, నివేతా పేతురాజ్(మెంటల్‌మదిలో) తమ నటనాప్రతిభతో తెలుగులో చక్కటి అవకాశాల్ని అందుకుంటున్నారు. రాబోయే రోజుల్లో తెలుగు చిత్రసీమలో అగ్రపథంలో దూసుకెళ్లే తారామణులు వీరేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
(భారత ప్రభుత్వం)

బహిరంగ ప్రకటన

(జాతీయ రహదారుల చట్టము 1956లోని సెక్షన్ 3-జి(3) క్రింద నోటీసు, ఎన్.హెచ్.161పై సంగారెడ్డి - నాందేడ్-అకోల సెక్షన్‌లోని కి.మీ. **39.980** నుండి కి.మీ. **66.210** వరకు రహదారి విస్తరణ కొరకు)

No. NH/161/C/2342/2016 తేది : **16-01-2018**

తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా, మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 161 నెంబరు జాతీయ రహదారి కి.మీ. **39.980** నుండి **కి.మీ. 66.210** వరకు విస్తరణ చేయు నిమిత్తం భారత ప్రభుత్వ అధికార రాజపత్రంలో అసాధారణ భాగం-II, విభాగం 3, ఉప విభాగం (ii) డిసెంబరు **22, 2017** తేదీలో ప్రచురించబడిన నోటిఫికేషన్. ఎస్.ఓ. 4021 (ఇ)లో పేర్కొనబడిన ప్రకారం జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3డి (2) క్రింద దిగువ షెడ్యూల్‌లో సూచించిన నిర్మాణములు, చెట్లు వగైరాలతో కూడిన భూములు ఎటువంటి వివాదములు లేకుండా భారత ప్రభుత్వానికి సంక్రమించినవి. ఈ భూములందు గల నిర్మాణములపై ఆసక్తి గల వ్యక్తులు స్వయంగా లేదా మధ్యవర్తి ద్వారా లేదా న్యాయ సలహాదారు ద్వారా వారి భూములలో గల నిర్మాణములకు సంబంధించిన అసలు పత్రములు మరియు వాటి నకలు ప్రతులను తీసుకొని సంబంధిత అధీకృత అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, మెదక్ వారి సమక్షంలో, దిగువ పట్టికలో పేర్కొన్న తహశీల్దార్ వారి కార్యాలయములో ఆయా గ్రామాల ఎదురుగా సూచించిన తేదీలలో హాజరయి వారికి గల హక్కును ధృవపరుచుకోవలసిందిగా, తెలియచేయవలసిందిగా కోరడమైనది.

క్ర. సంఖ్య	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారించు స్థలం	తేది మరియు సమయం
1	2	3	4	5	6
1	మెదక్	అల్లాదుర్గ్	చిల్వెర, అల్లాదుర్గ్, ముస్లాపూర్, పెద్దాపూర్	తహశీల్దార్ వారి కార్యాలయం, అల్లాదుర్గ్	తేది: 03-02-2018 సమయం: ఉ. 11.00 గం.లకు
2		టేక్మాల్	బొడ్మట్‌పల్లి	తహశీల్దార్ వారి కార్యాలయం, టేక్మాల్	తేది: 06-02-2018 సమయం: ఉ. 11.00 గం.లకు
3		శంకరంపేట (ఎ)	వెంకటాపూర్ (కట్టెల), కొల్లపల్లి, తిరుమలాపూర్, కమలాపూర్, సీహెచ్. అక్కన్నపేట్ (డి.పి), జంబికుంట	తహశీల్దార్ వారి కార్యాలయం శంకరంపేట (ఎ)	తేది: 08-02-2018 సమయం: ఉ. 11.00 గం.లకు

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో జాతీయ రహదారి నెంబరు.161 యొక్క **కి.మీ. 39.980 నుండి కి.మీ. 66.210** వరకు (సంగారెడ్డి - నాందేడ్ - అకోలా సెక్షన్) గల భూభాగంలో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూముల వివరణ.

సర్వే నం.	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం	భూమి యజమాని / ప్రయోజనం గల వ్యక్తుల పేరు మరియు అనుబంధంగా ఉన్నవి/కట్టడాలు
1	2	3	4	5
తాలూకా/ మండలం: 1. అల్లాదుర్గ్				గ్రామం: (1) చిల్వెర
150	ప్రైవేట్	మెట్ట	1619	1) శ్రీమతి అమీనా బేగం భర్త మహబూబ్ పాషా 2) ఎండి. జహంగీర్ తండ్రి మహబూబ్ సాబ్ 3) ఎండి. యూసుఫ్ తండ్రి మహబూబ్ సాబ్ 4) చీకటి సురేష్ తండ్రి గోవింద్
151	ప్రైవేట్	మెట్ట	2327	1) మందపురం చిన కిష్టయ్య తండ్రి లక్ష్మయ్య 2) మందపురం రామయ్య తండ్రి లక్ష్మయ్య
152	ప్రైవేట్	మెట్ట	1619	[illegible]
247	ప్రైవేట్	మాగాణి	1922	[illegible]
248	ప్రైవేట్	మాగాణి	1315	[illegible]
249	ప్రైవేట్	మాగాణి	405	[illegible]
251	ప్రైవేట్	మాగాణి	1922	[illegible]
253	ప్రైవేట్	మాగాణి	1557.78	[illegible]
279	ప్రైవేట్	మాగాణి	178.58	[illegible]
280	ప్రైవేట్	మాగాణి	3844	[illegible]
284	ప్రైవేట్	మాగాణి	708	[illegible]
285	ప్రైవేట్	మాగాణి	506	[illegible]
291	ప్రైవేట్	మాగాణి	607	[illegible]
292	ప్రైవేట్	మాగాణి	152	[illegible]
293	ప్రైవేట్	మాగాణి	202	[illegible]
330	ప్రైవేట్	మెట్ట	51	[illegible]
332	ప్రైవేట్	మాగాణి	3153.02	[illegible]
333	ప్రైవేట్	మాగాణి	439.98	[illegible]
334	ప్రైవేట్	మాగాణి	405	[illegible]
335	ప్రైవేట్	మాగాణి	741.57	[illegible]
336	ప్రైవేట్	మాగాణి	607	[illegible]
337	ప్రైవేట్	మాగాణి	202	[illegible]
338	ప్రైవేట్	మాగాణి	506	[illegible]
340	ప్రైవేట్	మాగాణి	252	[illegible]
342	ప్రైవేట్	మాగాణి	1821	[illegible]
343	ప్రైవేట్	మాగాణి	506	[illegible]
344	ప్రైవేట్	మాగాణి	202	[illegible]
345	ప్రైవేట్	మాగాణి	911	[illegible]
346	పరంపోకు	కెం	4958	ట్యాంక్ (చెరువు)
351	ప్రైవేట్	మెట్ట	2226	[illegible]
352	ప్రైవేట్	మెట్ట	4755	[illegible]
356	ప్రైవేట్	మెట్ట	1670	[illegible]
357	ప్రైవేట్	మెట్ట	1199.90	[illegible]
758	ప్రైవేట్	మెట్ట	2332.40	[illegible]
759/1	ప్రైవేట్	మెట్ట	3037.04	[illegible]
760	ప్రైవేట్	మెట్ట	2023	[illegible]
761	ప్రైవేట్	మెట్ట	1316	[illegible]
762	ప్రైవేట్	మెట్ట	1068.94	[illegible]
763	ప్రైవేట్	మెట్ట	1518	[illegible]
764	ప్రైవేట్	మెట్ట	2630	[illegible]
782	ప్రైవేట్	మెట్ట	2833	[illegible]
783	ప్రైవేట్	మెట్ట	708	[illegible]
789			10724	[illegible]
790	ప్రైవేట్	మెట్ట	2226	[illegible]
791			3440	[illegible]
792	ప్రైవేట్	మెట్ట	343.02	[illegible]
793	ప్రైవేట్	మెట్ట	1214	[illegible]
794, 794/1, 794/2, 794/3, 794/7	ప్రైవేట్	మెట్ట	1113	[illegible]
తాలూకా/ మండలం: 1. అల్లాదుర్గ్				గ్రామం: (2) అల్లాదుర్గ్
261	ప్రైవేట్	మెట్ట	995.70	[illegible]
262			2830.80	[illegible]
263	ఇనాం	మెట్ట	1619	[illegible]
264	ప్రైవేట్	మెట్ట	10855.91	[illegible]
281	ఇనాం	మెట్ట	9642.49	[illegible]
283	ప్రైవేట్	మెట్ట	3642	[illegible]
393	ప్రైవేట్	మెట్ట	11984.53	[illegible]
394	ప్రైవేట్	మెట్ట	7071.19	[illegible]
402	ఇనాం	మెట్ట	252.74	[illegible]
తాలూకా/ మండలం: 1. అల్లాదుర్గ్				గ్రామం: (3) ముస్లాపూర్
161	ప్రైవేట్	మెట్ట	1315	[illegible]
162	ప్రైవేట్	మెట్ట	2226	[illegible]
164	ప్రైవేట్	మెట్ట	4654	[illegible]
165	ప్రైవేట్	మెట్ట	5417.76	[illegible]
168	ప్రైవేట్	మెట్ట	3695.52	[illegible]
169	ప్రైవేట్	మెట్ట	2428	[illegible]
170	ప్రైవేట్	మెట్ట	6172	[illegible]
196	ప్రైవేట్	మెట్ట	13840.78	[illegible]
197	ప్రైవేట్	మెట్ట	1035.33	[illegible]
198	ప్రైవేట్	మెట్ట	6475	[illegible]
208	ప్రైవేట్	మెట్ట	24.01	[illegible]
209	ప్రైవేట్	మెట్ట	404.88	[illegible]
210	ప్రైవేట్	మెట్ట	1751.47	[illegible]
211	ప్రైవేట్	మెట్ట	1012	[illegible]
212	ప్రైవేట్		506	[illegible]
213	ప్రైవేట్	మెట్ట	1619	[illegible]
214/1, 214/2	ప్రభుత్వ	మెట్ట	11230	[illegible]
తాలూకా/ మండలం: 1. అల్లాదుర్గ్				గ్రామం: (4) పెద్దాపూర్
311	ఇనాం	మెట్ట	4845.26	[illegible]
315	ఇనాం	మెట్ట	294.50	[illegible]
316	ప్రైవేట్	మెట్ట	220.60	[illegible]
317	ప్రైవేట్	మెట్ట	1138.18	[illegible]
318	ప్రైవేట్	మెట్ట	8654.32	[illegible]
357	ప్రైవేట్	మెట్ట	3339	[illegible]
358	ప్రైవేట్	మెట్ట	14062	[illegible]
తాలూకా/ మండలం: 2. శంకరంపేట(A)				గ్రామం: (1) వెంకటాపూర్ (కట్టెల)
85	ప్రైవేట్	మెట్ట	108	[illegible]
84	ప్రైవేట్	మెట్ట	5564	[illegible]
54	ప్రైవేట్	మెట్ట	1530	[illegible]
55	ప్రైవేట్	మెట్ట	6677	[illegible]
91/1, 91/21	ప్రభుత్వ	మెట్ట	7736	[illegible]
తాలూకా/ మండలం: 2. శంకరంపేట(A)				గ్రామం: (2) కొల్లపల్లి
65	ప్రభుత్వ	మెట్ట	3642	[illegible]
184	ప్రైవేట్	మెట్ట	6533.44	[illegible]
185/17, 185/21, 185/23, 185/24, 185/25, 185/26, 185/27, 185/41, 185/42	ప్రభుత్వ	మెట్ట	10692.18	[illegible]
191	ప్రైవేట్	మెట్ట	10697.48	[illegible]
193	ప్రైవేట్	మెట్ట	2420.02	[illegible]
206	ప్రైవేట్	మెట్ట	2186.00	[illegible]
207	ప్రైవేట్	మెట్ట	911	[illegible]
212	ప్రైవేట్	మెట్ట	1355.97	[illegible]
219	ప్రైవేట్	మెట్ట	405	[illegible]
243	ప్రైవేట్	మెట్ట	1113	[illegible]
244	ప్రైవేట్	మాగాణి	655.70	[illegible]
246	ప్రైవేట్	మాగాణి	304	[illegible]
249	ప్రైవేట్	మాగాణి	888.54	[illegible]
250	ప్రైవేట్	మాగాణి	406.45	[illegible]
251	ప్రైవేట్	మాగాణి	1012	[illegible]
252	ప్రైవేట్	మాగాణి	90.13	[illegible]
253	ప్రైవేట్	మాగాణి	607	[illegible]
254	ప్రైవేట్	మాగాణి	424.45	[illegible]
తాలూకా / మండలం : శంకరంపేట (ఎ)				గ్రామం : (3) తిరుమలాపూర్
203	ప్రైవేట్	మెట్ట	4300	[illegible]
236	ప్రైవేట్	మెట్ట	213.97	[illegible]
235	ఇనాం	మాగాణి	1355.07	[illegible]
233	ప్రభుత్వం	మెట్ట	2093.90	పరంపోకు
232	ప్రైవేట్	మెట్ట	2588.72	[illegible]
231, 231/1, 231/5, 231/4, 231/2, 231/7	ప్రైవేట్	మాగాణి	3844	[illegible]
166	ప్రైవేట్	మాగాణి	1821	[illegible]
163	ప్రైవేట్	మాగాణి	4416.28	[illegible]
161	ప్రైవేట్	మాగాణి	1432.12	[illegible]
137	ప్రైవేట్	మాగాణి	1214	[illegible]
139	ప్రైవేట్	మాగాణి	66.01	[illegible]
131	ఇనాం	మాగాణి	2023	[illegible]
138	ప్రైవేట్	మాగాణి	1169.32	[illegible]
147	ప్రైవేట్	మాగాణి	745.75	[illegible]
128	ప్రైవేట్	మాగాణి	2495.91	[illegible]
126	ప్రైవేట్	మాగాణి	253	[illegible]
261	ప్రైవేట్	మెట్ట	2859.56	[illegible]
5	ప్రైవేట్	మెట్ట	2226	[illegible]
16	ప్రైవేట్	మెట్ట	3035	[illegible]
12	ప్రైవేట్	మెట్ట	1872	[illegible]
30	ప్రైవేట్	మెట్ట	1126.69	[illegible]
29	ప్రైవేట్	మెట్ట	4885.60	[illegible]
26	ప్రైవేట్	మెట్ట	574.02	[illegible]
27	ప్రైవేట్	మెట్ట	3015.54	[illegible]
234	ప్రైవేట్	మెట్ట	36.73	[illegible]
160	ప్రైవేట్	మాగాణి	187.48	[illegible]
140	ప్రైవేట్	మాగాణి	320.95	[illegible]
164	ప్రైవేట్	మాగాణి	708	[illegible]
తాలూకా / మండలం : 2. శంకరంపేట్ (ఎ)				గ్రామం : (5) కమలాపూర్
1	ప్రైవేట్	మెట్ట	2626.44	[illegible]
11	ప్రైవేట్	మెట్ట	151.09	[illegible]
15	ప్రైవేట్	మెట్ట	2806.23	[illegible]
16	ప్రైవేట్	మెట్ట	3846.56	[illegible]
125	ప్రైవేట్	మెట్ట	416.55	[illegible]
126	ప్రైవేట్	మెట్ట	643.85	[illegible]
తాలూకా / మండలం : 2. శంకరంపేట్ (ఎ)				గ్రామం : (6) సీహెచ్. అక్కన్నపేట్ (డిపి)
1	ప్రైవేట్	మెట్ట	253	[illegible]
2	ప్రైవేట్	మెట్ట	26	[illegible]
6	ప్రైవేట్	మెట్ట	2035.59	[illegible]
15	ప్రైవేట్	మెట్ట	172.47	[illegible]
49/1	ప్రైవేట్	మెట్ట	3429.21	[illegible]
82/1, 82/2	ప్రైవేట్	మెట్ట	3592	[illegible]
83/1, 83/2	ప్రైవేట్	మెట్ట	4351	[illegible]
91	ప్రైవేట్	మెట్ట	101	[illegible]
93/1, 93/2	ఇనాం	మెట్ట	7234	[illegible]
తాలూకా / మండలం : 2. శంకరంపేట్ (ఎ)				గ్రామం : (7) జంబికుంట
279	ప్రభుత్వ	మెట్ట	5362	[illegible]
341	ప్రైవేట్	మెట్ట	5643.66	[illegible]
351	ప్రభుత్వ	మెట్ట	1771	[illegible]
తాలూకా / మండలం : 3. టేక్మాల్				గ్రామం : (1) బొడ్మట్‌పల్లి
113/1	ప్రైవేట్	మెట్ట	3678.10	[illegible]
115, 115/2	ప్రైవేట్	మెట్ట	8296	[illegible]
130, 130/2, 130	ప్రైవేట్	మెట్ట	6120.89	[illegible]
146, 146/2	ప్రైవేట్	మెట్ట	5922.60	[illegible]
201/1	ప్రైవేట్	మెట్ట	4950.36	[illegible]
208, 209	ప్రైవేట్	మాగాణి	2934	[illegible]
219	ప్రైవేట్	మాగాణి	3385.66	[illegible]
225	ప్రభుత్వ(PP)	మెట్ట	2023	[illegible]
239	ప్రభుత్వ	మెట్ట	2023	[illegible]
247	ప్రైవేట్	మాగాణి	2917.65	[illegible]
కాలవ	ప్రభుత్వ	మాగాణి	5059	కాలవ

[F.No.NHAI/PIU-HYD/NH-161/S-N-A/GC/1/2016]

సం/-
ఎం.సరిక
(రాజీవ్ గుప్తా)
డిప్యూటీ సెక్రటరీ, భారత ప్రభుత్వం
రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ / సమర్థ ప్రాధికార యంత్రాంగం (N.H.161), NHAI, మెదక్ కొరకు

గర్భిణులకు భరోసా అమ్మఒడి

- 102 పేరుతో వాహన సేవలు
- తక్షణ సేవలకోసం టువీలర్ 108 అంబులెన్సు
- నేడు ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సర్కారు వైద్యాన్ని పేదలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నది. గర్భిణులకు వైద్యసేవలు అందించేందుకు 'అమ్మఒడి' పేరిట 102 వాహనాలను అందుబాటులోకి తెస్తున్నది. గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణులను ప్రసవానికి ముందు దవాఖానకు చేర్చడం, తర్వాత పుట్టిన బిడ్డతోపాటు కుటుంబ సభ్యులను కూడా సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు అమ్మఒడి వాహనాలను ప్రవేశపెడుతున్నారు. అదే విధంగా హైదరాబాద్‌లోని మురికివాడల్లో అత్యవసర వైద్య సేవలందించేందుకు ప్రయోగాత్మకంగా 'ఫస్ట్ రెస్పాండర్ అంబులెన్స్'పేరిట 108 టువీలర్ అంబులెన్సులను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెడుతున్న 102 అమ్మఒడి వాహనాలను, 108 టువీలర్ అంబులెన్సులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభించనున్నారు.



41 అమ్మఒడి వాహనాలు

గర్భిణులకు ఉచిత సేవలు అందించే ఉద్దేశంతో 41 అమ్మఒడి వాహనాలను (రిఫరల్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్) రాష్ట్రంలో అందుబాటులోకి తెస్తున్నారు. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ వాహనాలను 200 వరకు పెంచేందుకు వైద్యారోగ్యశాఖ ప్రణాళికలు రూపొందించింది. జీవీకే ఈఎంఆర్‌ఐ సంస్థ సహకారంతో అమ్మఒడి వాహన సేవలను అందించనున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గిరిజన ఆవాస ప్రాంతాల్లో 102 సేవలను ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నారు. కాగా, జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రయోగాత్మకంగా 50 టువీలర్ 108 వాహనాలను సిద్ధం చేశారు.

పోలవరం అవినీతిపై వివరణ ఇవ్వండి: కేంద్రం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పోలవరం ప్రాజెక్టు పనుల్లో భారీగా అవినీతి చోటుచేసుకున్నదని వచ్చిన ఫిర్యాదుపై వివరణ ఇవ్వాలని ఏపీకి కేంద్రం లేఖరాసింది. పోలవరం పనుల్లో అవినీతి జరిగిందని ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ జే చౌదరయ్య ప్రధాన మంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. దీనిపై కేంద్రజలవనరుల శాఖ స్పందించింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సభ్య కార్యదర్శి డాక్టర్ ఆర్కే గుప్తా ఫిర్యాదు కాపీని ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీకి పంపారు.



మంగళవారం చంచల్‌గూడ జైలును సందర్శించిన బీపీఆర్‌అండ్‌డీ డిప్యూటీ డైరెక్టర్ కేబీ వందన

తెలంగాణ జైళ్ల శాఖ సంస్కరణలు భేష్

చంచల్‌గూడ జైలును సందర్శించిన బీపీఆర్‌అండ్‌డీ డిప్యూటీ డైరెక్టర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర జైళ్లశాఖ చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బీపీఆర్‌అండ్‌డీ) ఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ కేబీ వందన ప్రశంసించారు. రాష్ట్రంలో జైళ్లశాఖ తీసుకొచ్చిన సంస్కరణలు, సంక్షేమ పథకాల అమలుపై గతంలో సమర్పించిన నివేదిక అధ్యయనంలో భాగంగా మంగళవారం ఆమె చంచల్‌గూడ కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. జైలులో ఏర్పాటుచేసిన పరిశ్రమలు, పెట్రోల్‌బంక్ పని తీరు, ఖైదీలకు ఉపాధి అవకాశం, విద్యాదానం, ఖైదీల ఆరోగ్యం, యువకుల కోసం ఆనందాశ్రమం గురించి ఐజీ ఆకుల నరసింహ, డీఐజీ సైదయ్య వివరించారు. జైళ్లలో అమలుచేస్తున్న సంస్కరణలు, సంక్షేమ పథకాలు, ఫలితాలు, ఖైదీల మానసిక పరివర్తనలో మార్పు కోసం తీసుకుంటున్న యోగా కార్యక్రమాలను చంచల్‌గూడ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ సమ్మయ్య వివరించారు.

గ్రామస్థాయిలో విత్తనోత్పత్తి పథకం: పార్థసారథి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: విత్తనోత్పత్తి పథకాన్ని గ్రామస్థాయిలో పటిష్ఠంగా అమలుచేయాలని వ్యవసాయశాఖ కార్యదర్శి సీ పార్థసారథి అధికారులను సూచించారు. విత్తనోత్పత్తి పథకం విధివిధానాలను త్వరలో జీవో ద్వారా తెలియజేస్తామని వెల్లడించారు. నోడల్ ఏజెన్సీగా హాకా, తెలంగాణ సీడ్ కార్పొరేషన్, జాతీయ విత్తన కార్పొరేషన్, మార్క్‌ఫెడ్ ద్వారా డిమాండ్ కలిగిన పంట రకాల ఫౌండేషన్ సీడ్‌ను రైతులకు సకాలంలో సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన ధ్రువీకరణ సంస్థ, సీడ్స్ కార్పొరేషన్ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో పార్థసారథి మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విత్తనోత్పత్తి పథకం కింద రైతులు ఉత్పత్తి చేసే విత్తనాల్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి, పంటకాలంలో వ్యవసాయశాఖ ద్వారా సరఫరా చేసే విధంగా విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. విత్తనోత్పత్తి పథకంపై రైతులకు వివిధ పంట దశలలో శిక్షణ, అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కే కేశవులు తెలిపారు. సమావేశంలో ఎస్ఆర్టీసీ డైరెక్టర్‌నాగేశ్, వివిధ జిల్లాల వ్యవసాయాధికారులు, జాతీయ విత్తన కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ వర్సిటీలో అగ్రి ఇంక్యుబేషన్ కేంద్రం!

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: వ్యవసాయ పట్టభద్రులలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలు పెంచేందుకు అగ్రి ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటుపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం దృష్టి సారించింది. ఇందుకు సంబంధించి న్యూఢిల్లీకి చెందిన ఇండిగ్రామ్ ల్యాబ్స్ ఫౌండేషన్, ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రి బిజినెస్ ప్రొఫెషనల్స్ సంస్థల సహకారం తీసుకోవాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అగ్రి ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు, అగ్రి స్టార్టప్‌లపై వీసీ డాక్టర్ వీ ప్రవీణ్‌రావు, ఇండిగ్రామ్ ల్యాబ్స్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ మనీషా ఆచార్యతో మంగళవారం పరిపాలనాభవనంలో చర్చించారు. వ్యవసాయ పట్టభద్రులకు వ్యవసాయరంగంలో వ్యాపారం చేయడంపై ఆసక్తి పెంపొందించేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించారు. విద్యార్థుల్లో వ్యాపార ఆసక్తి పెంచడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకోసం విశ్వవిద్యాలయంలో అగ్రి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్‌ను ఏర్పాటు చేయాలని మనీషా ఆచార్య సూచించారు. అగ్రిస్టార్టప్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన సూచనలు, సలహాలు తీసుకునేందుకు ఇండిగ్రామ్ ల్యాబ్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి ఏర్పాట్లు చేయాలని అంతర్జాతీయ వ్యవహారాల డైరెక్టర్ జీవన్‌రావుకు ప్రవీణ్‌రావు సూచించారు.

మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కృషి

పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాజధాని హైదరాబాద్‌తోపాటు, రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కృషిచేస్తానని పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ తెలిపారు. సచివాలయంలోని కార్యాలయంలో మంగళవారం తొలిసారిగా విధులకు హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా పట్టణాల్లో ప్రధాన రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, ఎల్ఈడీ బల్బులు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటు వంటివి యుద్ధప్రాతిపదికన చేపడతామన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో పర్యటిస్తానని తెలిపారు. పురపాలకశాఖ అధికారులు, సిబ్బందితో ఎప్పటికప్పుడు ప్రాంతీయ సమావేశాలను నిర్వహిస్తానని చెప్పారు. ప్రతి మున్సిపాలిటీలో అభివృద్ధి అనేది ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ నిర్మాణ సంస్థల సంఘమైన 'క్రెడాయ్ హైదరాబాద్' ప్రతినిధి బృందం పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. వారిలో రామకృష్ణారావు, ఆనంద్‌రెడ్డి, ఆదిత్యాగౌరా తదితరులున్నారు.

'ఏఈలను డిప్యూటీ ఇంజినీర్ పరిధిలోకి మార్చాలి'

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మండలస్థాయిలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్లను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పరిధి నుంచి తొలిగించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ పంచాయతీరాజ్ సివిల్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు కోదాటి శ్యాంసుందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. నూతన పంచాయతీరాజ్ చట్టంలో ఈ విషయాన్ని పొందుపరుచాలని కోరారు.

ఎన్బీడబ్ల్యూల అమలుపై దృష్టి సారించండి

దిగువ న్యాయస్థానాలకు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: క్రిమినల్ కేసుల్లో నిందితులపై జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ల (ఎన్బీడబ్ల్యూ) అమలును పర్యవేక్షించాలని ఉమ్మడి హైకోర్టు దిగువ న్యాయస్థానాలను ఆదేశించింది. ఎన్బీడబ్ల్యూల అమలు సరిగా లేకపోవడంతో పెండింగ్ కేసుల పరిష్కారంలో అవరోధాలు ఏర్పడుతున్నాయని అభిప్రాయపడింది. పోలీస్ అధికారులు, ప్రాసిక్యూటింగ్ ఏజెన్సీలతో సంప్రదింపులు జరిపి వాటిని వెంటనే అమలుచేసేలా చర్యలు చేపట్టాలని హైకోర్టు రిజిస్ట్రార్ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. అమలు సాధ్యపడకపోయిన కేసులు ఉంటే వాటిని దీర్ఘకాలిక పెండింగ్ కేసుల జాబితాలో చేర్చాలని సూచించారు.

భారత్‌లో స్టార్టప్‌ల కేంద్రంగా హైదరాబాద్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భారత్‌లో స్టార్టప్‌ల కేంద్రంగా హైదరాబాద్ నిలుస్తున్నదని టీహబ్ సీఈవో జే కృష్ణన్ చెప్పారు. నేటి ఆవిష్కరణలే భవిష్యత్ తరాల జీవితాన్ని ప్రభావితం చేస్తాయని తెలంగాణ ప్రభుత్వం, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ విశ్వసిస్తున్నారు. అందుకే టీ హబ్‌కు శ్రీకారం చుట్టారని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఇండియా ఇజ్రాయిల్ ఇన్నోవేషన్ బ్రిడ్జ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ సాంకేతికత అండతో సామాన్యుడి జీవితాన్ని ప్రభావితం చేసే ఆవిష్కరణలకు టీ హబ్ వేదికగా నిలుస్తున్నదని తెలిపారు.

సెన్సెక్స్	నిఫ్టీ
34,771	10,700
↘ 72	↘ 41

ముడి చమురు (బ్రెంట్) ↘ 69.14 డాలర్లు

బంగారం ధరలు

ముంబై (రూ.లలో)	
24 క్యారెట్లు	30,210
22 క్యారెట్లు	30,060
వెండి (కిలో)	38,890

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	57.88	67.12
బహ్రెయిన్ దినార్	156.76	179.64
కువైట్ దినార్	174.87	217.90
సౌదీ రియాల్	15.39	18.25
యూఏఈ దిర్హామ్	15.75	18.42

చికెన్ ధరలు (రూ.లలో)

ఫారం ధర	90.00
లైవ్ రిటైల్	112.00
డ్రెస్డ్	162.00
స్కిన్‌లెస్	185.00

నెక్ (వంద గుడ్లకు) (రూ.లలో)

హైదరాబాద్	402-00
రంగారెడ్డి	402-00
మెదక్	402-00
కరీంనగర్	404-00
వరంగల్	404-00
రిటైల్ ప్రైస్	4-60

టెలికం రంగం కళావిహీనం

- 9 నెలల్లో మరో 50 వేల ఉద్యోగాల కోత
- మార్కెట్లో తీవ్రమైన గడ్డు పరిస్థితులు
- ఆపరేటర్ల మధ్య పోటీ పెరుగడమే కారణం
- తాజా నివేదికలో సీఐఈఎల్ స్పష్టీకరణ



ముంబై, జనవరి 16: దేశీయ టెలికం రంగం క్రమంగా ప్రాభావన్ని కోల్పోతున్నది. గతంలో ఒక వెలుగు వెలిగిన ఈ రంగంలో ప్రస్తుతం తీవ్రమైన అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో గత ఏడాది నుంచి దాదాపు 40 వేల ఉద్యోగాలను కోల్పోవాల్సి వచ్చింది. వచ్చే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో మరో 50 వేల వరకు ఉద్యోగాలు తగ్గి ఈ సంఖ్య 80 వేల నుంచి 90 వేలకు చేరడం ఖాయమని ఒక నివేదిక స్పష్టం చేసింది. మార్కెట్లో టెలికం ఆపరేటర్ల మధ్య పోటీ విపరీతంగా పెరిగి లాభాలు తగ్గడంతో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈ రంగంలో ప్రస్తుతం చాలా మంది ఉద్యోగులను తొలగిస్తుండటంతో గందరగోళం ఏర్పడిందని సీఐఈఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ తన తాజా సర్వే నివేదికలో పేర్కొన్నది. 65 టెల్కోలు, టెలికం కంపెనీలకు చెందిన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సర్వీస్ ప్రొవైడర్లలో పని చేస్తున్న దాదాపు 100 మంది సీనియర్, మధ్య స్థాయి ఉద్యోగులపై సర్వే నిర్వహించి సీఐఈఎల్ ఈ నివేదికను రూపొందించింది. గత ఏడాది నుంచి ఇప్పటివరకూ దాదాపు 40 వేల ఉద్యోగాలను కుదించుకున్న దేశీయ టెలికం రంగం మరికొంత కాలం పాటు ఇదే ధోరణిని కొనసాగిస్తుందని, దీంతో రానున్న ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఈ మొత్తం సంఖ్య 80 వేల నుంచి 90 వేల వరకూ చేరుకునే అవకాశం ఉందని సీఐఈఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆదిత్య నారాయణ్ మిశ్రా పీటీఐ వార్తా సంస్థకు వివరించారు. దీంతో ఈ రంగంలోని ఉద్యోగులు తమ భవిష్యత్తు గురించి తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని, ఈ భయాందోళనలు ఊహాగానాలకు దారితీస్తున్నాయని ఆయన అన్నారు.



ముంబైలో పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా చేతుల మీదుగా ఉత్తమ సీఈవో అవార్డును అందుకుంటున్న ఐడీబీఐ బ్యాంక్ ఎండీ, సీఈవో మహేశ్ కుమార్ జైన. పీఎస్‌యూ-బీఎఫ్‌ఎస్‌ఐ కేటగిరీలో ఆయనకు ఈ అవార్డు లభించింది.

దడపుట్టిస్తున్న ఇంధన ధరలు

ఆల్‌టైమ్ హైకి చేరిన డీజిల్ రేటు
మూడేండ్ల గరిష్ఠానికి ఎగబాకిన పెట్రోల్ ధర



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశంలో ఇంధన ధరలు మండిపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం మన దేశంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. దీంతో డీజిల్ ధరలు గతంలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి దూసుకెళ్లగా, పెట్రోల్ ధరలు మూడేండ్ల గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో మంగళవారం లీటర్ డీజిల్ రేటు 61.88 రూపాయలకు చేరగా, పెట్రోల్ ధర 71.27 రూపాయలకు పెరిగింది. అలాగే హైదరాబాద్‌లో డీజిల్ ధర 67.08 రూపాయలకు, పెట్రోల్ ధర 75.37 రూపాయలకు చేరి వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పెట్రోల్ ధర ఇంత తారాస్థాయికి చేరడం 2014 ఆగస్టు తర్వాత ఇదే తొలిసారి. దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో మంగళవారం పెట్రోల ధరలు లీటర్‌కు 9 పైసలు, డీజిల్ ధరలు లీటర్‌కు 14 నుంచి 16 పైసల వరకూ పెరిగాయి. దీంతో ముంబైలో లీటర్ పెట్రోల్ ధర అత్యధికంగా 79.15 రూపాయలకు దూసుకెళ్లింది. 2014 డిసెంబర్ తర్వాత బ్రెంట్ క్రూడాయిల్ ధర తొలిసారి 70 డాలర్లు దాటింది.

దేశంలోని మహా నగరాల్లో ఇంధన ధరలు (రూపాయల్లో)

	పెట్రోల్ లీటర్ ధర	డీజిల్ లీటర్ ధర
ఢిల్లీ	71.27	61.88
కోల్‌కతా	74	64.09
ముంబై	9.15	65.09
చెన్నై	73.89	65.23

ఇంధన అవసరాల కోసం మన దేశం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతుండటంతో అంతర్జాతీయ ధరలు తీవ్రమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. ఒపెక్ దేశాల (ఆర్గనైజేషన్ ఆఫ్ పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్)తో పాటు రష్యా, ఇతర ఉత్పత్తి దేశాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ముడి చమురు ఉత్పత్తి ధరలు భారీగా తగ్గడంతో రిటైల్ మార్కెట్లో ఇంధన అమ్మకం ధరలు రోజురోజుకూ మండిపోతున్నాయి. అలాగే అమెరికా మారకమైన డాలర్ విలువ బలహీనపడటం, అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి బలంగా ఉండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం గత ఏడాది ఎక్సైజ్ సుంకాన్ని లీటర్‌కు రూ.2 చొప్పున తగ్గించిన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వానికి వార్షికంగా రూ.26 వేల కోట్ల ఆదాయం తగ్గనున్నది.

రాష్ట్రంలో రోజుకు 10 వేల కిలోలీటర్ల పెట్రోల్

రాష్ట్రంలో రోజువారీగా పెట్రోల్ వినియోగం 10 వేల కిలోలీటర్లు, డీజిల్ 20 వేల కిలోలీటర్లు వినియోగమవుతున్నది. డీజిల్ వినియోగదారుల్లో అధిక శాతం సామాన్యులున్నారు. ఇందులో వ్యవసాయ ఆధారిత రైతులు ఉపయోగించే ట్రాక్టర్లలో అధిక శాతం డీజిల్‌నే ఉపయోగిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 2,600 పెట్రోల్ పంపుల ద్వారా ఈ మొత్తం పెట్రో ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 560 పెట్రోల్ పంపులున్నాయి. పక్కన ఉన్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో తెలంగాణ కంటే తక్కువ ధరకే పెట్రోలియం ఉత్పత్తులు లభిస్తున్నాయి. కర్ణాటకలో లీటరు పెట్రోల్ రూ.5, తమిళనాడులో రూ.2.40 చొప్పున తక్కువగా ఉన్నది. దీంతో తెలంగాణ సరిహద్దులో కొంత తక్కువ మొత్తంలో వ్యాపారం జరుగుతున్నట్టు తెలంగాణ పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రజీవ్ అమరం తెలిపారు. పెట్రోల్‌పై 35 శాతం లోకల్ టాక్స్‌లు, డీజిల్‌పై 27 శాతం లోకల్ టాక్స్‌లు అమలుచేయడం వల్ల కొంత వ్యాపారం దెబ్బతింటున్నదని పేర్కొన్నారు.

రాష్ట్రంలో కోటి పైచిలుకు వాహనాలు

రాష్ట్రంలో కోటి మూడు లక్షల 24 వేల 137 వాహనాలున్నాయి. రోజువారీ పెట్రో ఉత్పత్తుల ధరలు తారాస్థాయికి చేరడానికి పెరుగుతున్న వాహనాలు కూడా ఒక కారణం. ఇందులో ముఖ్యంగా వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్లు 3,90,856, మోటర్ సైకిళ్లు 76,73,688, వ్యక్తిగత కార్లు 12,28,180 ఉన్నాయి. మిగతా వాహనాలు అనేక వ్యాపారాలకు సంబంధించినవి.

హైదరాబాద్‌లో పెట్రోల్ ధరలు ఎలా పెరుగుతున్నాయంటే..

2017		లీటరుకు
01	డిసెంబర్	రూ.67.71
16	డిసెంబర్	రూ.70.59
31	డిసెంబర్	రూ.71.66

2018		లీటరుకు
01	జనవరి	రూ.71.78
02	జనవరి	రూ.71.95
03	జనవరి	రూ.72.20
04	జనవరి	రూ.72.34
05	జనవరి	రూ.72.44
06	జనవరి	రూ.72.58
07	జనవరి	రూ.72.73
08	జనవరి	రూ.73.01
09	జనవరి	రూ.73.34
10	జనవరి	రూ.73.44
11	జనవరి	రూ.73.48
12	జనవరి	రూ.73.54
13	జనవరి	రూ.73.74
14	జనవరి	రూ.73.88
15	జనవరి	రూ.74.20
16	జనవరి	రూ.75.47

మ్యాట్ నిబంధనల సడలింపు?

దేశీయ పరిశ్రమకు గొప్ప ఊరట



న్యూఢిల్లీ, జనవరి 16: దేశీయ వ్యాపార, పారిశ్రామిక రంగాలకు మోదీ సర్కారు గొప్ప ఊరటనివ్వనున్నది. రాబోయే బడ్జెట్‌లో కనీస ప్రత్యామ్నాయ పన్ను (మ్యాట్) నిబంధనలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సడలించే అవకాశాలు కనిపిస్తున్నాయి మరి. అమెరికా పన్ను సంస్కరణల ప్రభావం నుంచి భారతీయ పరిశ్రమను గట్టెక్కించడానికిది ఎంతగానో దోహదపడనున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పారిశ్రామిక విభాగాలైన సిఐఐ, ఫిక్కీలు స్పందిస్తూ ప్రస్తుతం 18.5 శాతంగా ఉన్న మ్యాట్‌ను 10 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. విదేశీ సంస్థల నుంచి అందుకునే డివిడెండ్లను మ్యాట్ నుంచి మినహాయించాలని ఆర్థిక శాఖకు సమర్పించిన మెమరాండంలో పేర్కొన్నాయి. అమెరికాలో కార్పొరేట్ పన్నును తగ్గించిన నేపథ్యంలో భారత్‌లోనూ కార్పొరేట్ పన్నును తగ్గించే దిశగా వచ్చే బడ్జెట్‌లో నిర్ణయాలుండాలని పన్ను నిపుణుడు అమిత్ సింఘానియా ఆకాంక్షించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి(2018-19)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే.

మ్యాట్ అంటే?

వివిధ మినహాయింపులను చూపుతూ ఆదాయ పన్ను చెల్లింపులను ఆయా సంస్థలు తప్పించుకుంటున్నాయి. అయితే ఈ సంస్థల నుంచి కూడా కనీస ఆదాయ పన్నును వసూలు చేయాలనే లక్ష్యంతో ఆదాయ పన్ను చట్టంలో ప్రవేశపెట్టినదే మ్యాట్.

కెమికల్ పల్ప్‌పై దిగుమతి సుంకం వేయాలి

దేశీయ పల్ప్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు హార్డ్‌వుడ్ కెమికల్ పల్ప్, బ్లీచ్డ్ కెమీ-థర్మో మెకానికల్ పల్ప్ దిగుమతిపై 10 శాతం కస్టమ్స్ సుంకాన్ని విధించాలని పారిశ్రామిక సంఘం అసోచామ్ కేంద్రాన్ని కోరింది. దీనివల్ల ఉద్యోగాలు పెరుగుతాయని, దేశ ఆర్థికాభివృద్ధికీ ఊతమిచ్చినట్లు అవుతుందని, ముఖ్యంగా పల్ప్, పేపర్ పరిశ్రమ అభివృద్ధికి కారణమవుతుందని ఓ ప్రకటనలో అభిప్రాయపడింది.

సిగరెట్ స్మగ్లింగ్‌కు చెక్ పెట్టాలి

భారతీయ పొగాకు ఉత్పత్తిదారుల ఆదాయానికి గండి కొడుతున్న సిగరెట్ స్మగ్లింగ్‌కు చెక్ పెట్టేలా బడ్జెట్‌లో పన్ను విధానాన్ని సవరించాలని అఖిల భారత రైతు సంఘాల సమాఖ్య (ఎఫ్ఏఐఎఫ్ఏ) ప్రధాన కార్యదర్శి మురళీ బాబు డిమాండ్ చేశారు. తెలంగాణ, ఏపీ, కర్నాటక, గుజరాత్ తదితర రాష్ట్రాల రైతులు ఈ సమాఖ్యలో సభ్యులుగా ఉన్నారు. అక్రమ విదేశీ సిగరెట్ల దిగుమతులు ఇబ్బందికరంగా మారాయన్నారు.

బంగారంపై దిగుమతి సుంకం తగ్గించాలి

వచ్చే బడ్జెట్‌లో బంగారంపై దిగుమతి సుంకం తగ్గించాలని ఆర్థిక శాఖను వాణిజ్య మంత్రిత్వ శాఖ కోరింది. బంగారు ఆభరణాల ఎగుమతులను ప్రోత్సహించేందుకు ఇది అవసరమని ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి అన్నారు. ప్రస్తుతం 10 శాతంగా ఉన్న సుంకాన్ని 4 శాతానికి తగ్గించాలని రత్నాలు, ఆభరణాల ఎగుమతి ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) డిమాండ్ చేస్తున్నది.

పెరుగనున్న ఆహార సబ్సిడీ బిల్లు

మరోవైపు వచ్చే బడ్జెట్‌లో ఆహార రాయితీ బిల్లు 10 శాతం పెరిగే వీలున్నది. ఈ ఆర్థిక సంవత్సరం ఆహార సబ్సిడీ కోసం రూ.1,45,338 కోట్లు కేటాయించిన కేంద్రం.. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను 1.60 లక్షల కోట్లను కేటాయించే అవకాశాలున్నాయని సంబంధిత వర్గాల సమాచారం.

ఇందుకే పెంచాలనుకుంటున్నారా?

దేశంలో అత్యధిక మందిని ప్రభావితం చేసే ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రాబోయే బడ్జెట్‌లో కేంద్రం పెంచే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రూ.2.50 లక్షలుగా ఉన్న ఈ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాలని మోదీ సర్కారు చూస్తున్నట్లు తెలుస్తున్నది. పన్ను రేటును 10 శాతం నుంచి 5 శాతానికి దించి మధ్యతరగతి వర్గాలకు భారీ ఊరట నిచ్చే వీలున్నది. అయితే ఇందుకు ప్రధానంగా ఐదు కారణాలు కనిపిస్తున్నాయి. ఎగబాకుతున్న రిటైల్ ద్రవ్యోల్బణం, పెరిగిన జీవన వ్యయం, పాత పెద్ద నోట్ల రద్దు, పన్ను చెల్లింపుదారులకు మరింత నగదును అందించాలనే లక్ష్యం, ఈసారికి ఇదే తమ చివరి పూర్తికాల బడ్జెట్ కావడం వల్లే ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని కేంద్రం చూస్తున్నది.

ఆన్‌లైన్‌లోకి పతంజలి ఉత్పత్తులు

- ఎనిమిది ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు
- ఈ ఏడాది వ్యాపార లక్ష్యం రూ.1000 కోట్లు



న్యూఢిల్లీ, జనవరి 16: ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ నేతృత్వంలోని పతంజలి ఆయుర్వేద సంస్థ ఇకమీదట తమ ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో కూడా విక్రయించనున్నది. ఇందు కోసం ఎనిమిది ఈ-కామర్స్ సంస్థల (అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, గ్రోఫర్స్, షాప్‌క్లూస్, బిగ్ బాస్కెట్, 1ఎంజీ, పేటీఎం మాల్స్, నెట్‌మెడ్స్)తో భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకున్న పతంజలి.. ఈ ఏడాది ఆన్‌లైన్‌లో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా విలువైన ఉత్పత్తులను అమ్మాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు మంగళవారం ప్రకటించింది. మార్కెట్లో ఇప్పటికే అనేక రకాల స్వదేశీ ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులను అమ్ముతున్న పతంజలి.. ఈ ఏడాది తమ ఉత్పత్తుల శ్రేణిని మరింతగా విస్తరించబోతున్నామని, 'దివ్య జల్' బ్రాండ్ పేరుతో బాటిల్డ్ వాటర్‌ను, 'పరిధన్' బ్రాండ్ పేరుతో దుస్తులు, పాదరక్షలను మార్కెట్లో ప్రవేశపెట్టబోతున్నామని వెల్లడించింది. హరిద్వార్ కేంద్రంగా పనిచేస్తున్న పతంజలి ఇకమీదట తమ ఉత్పత్తులను ఈ-కామర్స్ పోర్టళ్ల సాయంతో ప్రతి ఇంటికీ చేరవేస్తుందని బాబా రామ్‌దేవ్ ఈ సందర్భంగా చెప్పారు. ఇప్పటికే సొంత పోర్టల్ (పతంజలిఆయుర్వేద్.నెట్) ద్వారా కొన్ని రకాల ఉత్పత్తులను అమ్ముతున్న పతంజలి ఆన్‌లైన్‌లో ఈ ఏడాది డిసెంబర్‌లో రూ.10 కోట్ల వ్యాపారాన్ని అధిగమించిందని ఆయన తెలిపారు.

ముక్కలవుతున్న ఎయిర్ ఇండియా

నాలుగు సంస్థలుగా చీల్చి అమ్మనున్న ప్రభుత్వం

న్యూఢిల్లీ, జనవరి 16: ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి దేశానికే గర్వకారణంగా నిలిచిన ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా త్వరలో ముక్కలు కాబోతున్నది. వేలాది కోట్ల రూపాయల మేరకు అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఈ సంస్థ నుంచి పెట్టుబడులను ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి ముందే ఎయిర్ ఇండియాను నాలుగు వేర్వేరు కంపెనీలుగా విడగొట్టి, వీటిలో ప్రతిదాని నుంచి కనీసం 51 శాతం వాటాను అమ్మాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కారు యోచిస్తున్నది. ఈ విమానయాన సంస్థ వ్యాపారంలో ఎక్కువ వాటాను కలిగివున్న ఎయిర్ ఇండియా, దాని విదేశీ విభాగమైన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లను కలగలిపి ఒకే కంపెనీగా అమ్మడం జరుగుతుందని, ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా సోమవారం ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. అలాగే ఎయిర్ ఇండియా ప్రాంతీయ విభాగంతో పాటు గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఇంజనీరింగ్ విభాగాలను విడివిడిగా అమ్మడం జరుగుతుందని ఆయన తెలిపారు. దాదాపు రూ.52 వేల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఎయిర్ ఇండియాకు ఐదు అనుబంధ సంస్థలు, మరో జాయింట్ వెంచర్ ఉన్నాయి.

జోరుగా ఎగుమతులు

- డిసెంబర్‌లో 12.36 శాతం వృద్ధి
- 72 శాతం ఎగిసిన పుత్తడి దిగుమతులు



న్యూఢిల్లీ, జనవరి 16: దేశీయ ఎగుమతులు డిసెంబర్‌లో జోరుగా సాగాయి. 12.36 శాతం వృద్ధితో 27.03 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ముడి చమురు, బంగారం దిగుమతులతో వాణిజ్య లోటు మూడేండ్ల గరిష్ఠానికి చేరినా.. ఇంజినీరింగ్, పెట్రో ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులు దన్నుగా నిలిచాయి. 25 శాతానికిపైగా ఈ రెండింటి ఎగుమతులు పెరిగాయి. మరోవైపు ముడి చమురు, బంగారం దిగుమతులు పెరుగడంతో మొత్తం దేశీయ స్థూల దిగుమతుల విలువ 21.12 శాతం పెరిగి 41.91 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఫలితంగా గతేడాదితో పోల్చితే వాణిజ్య లోటు దాదాపు 41 శాతం ఎగబాకి 14.88 బిలియన్ డాలర్లకు చేరినట్లు సోమవారం వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఇక అక్టోబర్‌లో పతనమైనా.. నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎగుమతులు పెరుగడంపట్ల ఎగుమతిదారుల సంఘం ఎఫ్ఐఈవో సంతోషం వ్యక్తం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం (2017-18) తొలి తొమ్మిది నెలల్లో (ఏప్రిల్-డిసెంబర్) దేశీయ ఎగుమతులు 224 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని, ఈ మార్చికల్లా 300 బిలియన్ డాలర్ల మార్కుకు చేరుతాయన్న ఆశాభావాన్ని ఎఫ్ఐఈవో అధ్యక్షుడు గణేశ్ కుమార్ గుప్తా వెలిబుచ్చారు. 2016-17లో 274.64 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయన్న ఆయన 2015-16లో 262.29 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపారు. 2017-18 ఏప్రిల్-డిసెంబర్ దిగుమతుల విలువ 338.369 బిలియన్ డాలర్లకు చేరగా, వాణిజ్య లోటు 114.85 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

14 బిలియన్ డాలర్లకు క్రూడ్, పసిడి దిగుమతులు

దేశీయ దిగుమతుల్లో ముడి చమురు, బంగారం విలువే గత నెలలో సుమారు 14 బిలియన్ డాలర్లుగా నమోదైంది. 2016 డిసెంబర్‌లో 1.97 బిలియన్ డాలర్లుగానే ఉన్న పసిడి దిగుమతులు.. 2017 డిసెంబర్‌లో 71.5 శాతం ఎగిసి 3.39 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ పెట్రో ఉత్పత్తుల దిగుమతుల విలువ 35 శాతం ఎగబాకి 10.34 బిలియన్ డాలర్లకు చేరాయి. 2016 డిసెంబర్‌లో ఇవి 7.66 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

మరో 1.20 లక్షల కంపెనీలపై వేటు

న్యూఢిల్లీ, జనవరి 16: నల్లధనంపై పోరాటంలో భాగంగా మరో 1.20 లక్షలకు పైగా కంపెనీల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయించింది. ఇప్పటికే సుమారు 2.26 లక్షల సంస్థలను అధికారిక రికార్డుల నుంచి తొలగించిన మోదీ సర్కారు.. దాదాపు 3.09 లక్షల డైరెక్టర్లపై అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గత వారం కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పీపీ చౌదరి నేతృత్వంలో జరిగిన సమీక్షా సమావేశంలో అక్రమాలకు పాల్పడిన, నిబంధనలను ఉల్లంఘించిన మరో 1.20 లక్షలకుపైగా కంపెనీలపై వేటు వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఓ ప్రకటనలో సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

ఒక్కరోజే 55పైసలు క్షీణించిన రూపాయి

న్యూఢిల్లీ, జనవరి 16: రూపాయి విలువ మంగళవారం ఒక్కరోజే 55 పైసలు క్షీణించింది. గడిచిన ఎనిమిది నెలల్లో కేవలం ఒక్కరోజే ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. మంగళవారం ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 64.04 వద్ద స్థిరపడింది. సోమవారం 63.49 వద్ద ముగిసింది. ఇక ఒకానొక దశలోనైతే 64.15 స్థాయికి దిగజారింది. వాణిజ్య లోటు భయాల నడుమే రూపాయి విలువ ఇంతగా నష్టపోయినట్లు ఫారెక్స్ మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

దిగొచ్చిన టోకు ద్రవ్యోల్బణం

డిసెంబర్‌లో మూడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.58 శాతంగా నమోదు



న్యూఢిల్లీ, జనవరి 16: టోకు ధరల సూచీ (డబ్ల్యుపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం డిసెంబర్‌లో మూడు నెలల కనిష్ఠానికి దిగివచ్చింది. ఆహార ధరలు తగ్గుముఖం పట్టడంతో గత నెల 3.58 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తుల ధరల సూచీ 4.72 శాతానికి తగ్గింది. అంతకుముందు నెల టోకు ద్రవ్యోల్బణం 3.93 శాతంగా ఉండగా, ఆహార ద్రవ్యోల్బణం 6.06 శాతంగా ఉంది. ఉల్లిగడ్డ ధరలు 197.05 శాతానికి, పండ్ల ధరలు 11.99 శాతానికి పెరిగినా.. కొన్ని కూరగాయల ధరలు 56.46 శాతానికి, గుడ్లు, మాంసం, చేపల ధరలు 1.67 శాతానికి తగ్గడం కలిసొచ్చింది. ఇక 2016 డిసెంబర్‌లో టోకు ధరలు 2.10 శాతంగా ఉన్నాయి. సోమవారం కేంద్ర గణాంకాల కార్యాలయం(సీఎస్‌వో) విడుదల చేసిన వివరాల ప్రకారం ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం.. గతేడాది నవంబర్‌తో పోల్చితే డిసెంబర్‌లో 8.82 శాతం నుంచి 9.16 శాతానికి పెరిగింది. కాగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆమోదయోగ్య స్థాయిని మించి గత నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.21 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. దీంతో వచ్చే నెల ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ పెంచుతుందన్న అంచనాలు వ్యక్తమవగా, ఇప్పుడు టోకు ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం కొంత ఉపశమనాన్ని కలిగించినట్లైంది.

బీఎస్ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

A P Paper 375.65(402.1)53118
Ace Software Exp 25.5(26.8)1650
Aci Infocom 8.3(8.73)1
Aditya Ispat 7.8(8.0)3400
Aditya Spin 10.5(10.88)4510
Agro Tech Foods 761.6(749.0)16958
Aishwarya Telcom 11.2(12.44)117408
Alphageo 942.9(976.7)5925
Alufluoride 132.55(135.9)17564
Amara Raja 854.85(863.3)45831
Andhra Bank 55.15(57.35)217626
Andhra Cements 13.77(14.41)161044
Andhra Petroch 60.1(62.95)91772
Andhra Sugars 639.05(636.25)18376
Anjani Portl 251.45(252.85)3301
Astra Micro 121.75(123.5)458348
Aurobindo Phar 641.95(657.95)143997
Avantel 526.5(554.2)12069
Avanti Feeds 2506.95(2545.85)12984
Avon Organics 18.7(19.68)4617
B N Rathi Securities 48.75(47.55)7759
B2b Software 15.95(16.0)101
Balaji Amines 714.35(740.9)14268
Bambino Agro 323.6(332.25)2688
Bartronics India 14.93(15.47)29334
Bgr Energy Systems 143.7(151.15)43076
Bhagiradha Chem 345.05(346.35)1628
Bhagyaind 47.55(49.5)22448
Bhagyanagar W. 29.4(30.0)1725
Bnr Udyog 31.2(30.6)606
Brilliant Securities 18.72(18.0)8433030
Cambridge Tech int 98.95(97.05)3895
Cat Tech 1.36(1.36)5000
Ccl Products 297.35(302.2)8939
Celestial Labs 19.8(20.9)122455
Cil Securities 36.95(37.95)1475
Coastal Trawlers 88.3(88.3)401
Color Chips 43.4(46.65)16931
Combat Drugs 27.4(27.4)1953
Coromandel Fert 560.5(573.75)49769
Country Club 17.25(18.1)80432
Cubex Tubings 28.2(29.35)2591
Cybermate Inf. 3.97(3.96)102539
Danlaw Tech. 89.1(88.8)8512
Deccan Cements 619.7(630.2)4864
Denisons Hyd 1172.1(1230.0)192
Dhan Roto Sp 39.65(38.9)10912
Diamond Power Infra 20.75(21.85)60600
Divi's Lab 1093.55(1079.75)107737
Divyashakti Gr 111.8(117.55)89
Dolphin Med 1.88(1.91)6214
Dr Reddy`s 2461.7(2433.25)34158
Emed.com Tech 6.65(7.0)198
Empee Sugars 5.28(5.37)5912
Everest Org 161.15(163.9)1690
Facor Alloys 3.99(3.93)510708
Fenoplast 82.65(84.6)2430
Firstobj 15.7(15.4)2175
Fortune Info 107.25(110.35)12105
Four Soft 104.0(105.35)10354
Fourth Gen Info 1.96(1.87)20
Galada Power 6.18(5.89)1110
Gati 148.95(143.65)1371042
Gayatri 10.68(11.01)112137
Gayatri Proj 212.75(218.25)89254
Gayatribi 8.97(8.55)2464
Gennex 5.54(5.71)216576
Gmr Infra 22.5(22.1)11602749
Godavari Drugs 40.0(40.75)4611
Goldinfra 214.0(233.05)63692
Goldstone Tech 18.65(18.75)54811
Gowra Leasing & Fin 23.75(25.0)500
Granules Ind 139.6(144.75)255337
Gss America Info34.45(36.45)20197
Gulf Oil Corp 657.4(661.3)3855
Gvk Pwr 25.55(26.85)778302
Hbl Power 68.45(71.5)284404
Heritage Food 821.85(830.9)8772
Hifco Marwel 44.1(43.8)200
Hind Fluro 14.05(13.39)6617
Hindustan Bio Sci0.5(0.48)2160
Hyderabad Ind 1628.1(1690.8)1913
I V R Cons 6.44(6.77)399006
I.c.s.a. 6.43(6.57)256046
Incap 113.0(116.95)1346
Infotech Ent 582.35(590.2)5476
Innocorp 1.3(1.36)1000
Intensive Air Sys 0.46(0.44)90500
Invinex Lab 104.35(102.35)100
Ivrcl Infrastruc 6.44(6.77)399006
K C P 150.6(158.25)79379
Kabsons Ind 10.14(9.95)300
Kakatiya Cem401.95(403.7)30460
Kallam Spinning 23.8(24.15)24800
Karan Woosin 1.38(1.32)100
Kaveri Seed 514.45(519.55)57367
Kernex Mic. 60.2(57.35)200829
Knr Constr 313.2(317.0)16258
Krebsbio 147.3(154.0)72
Lanco Ind 407.4(428.45)39922
Lanco Infratech 2.34(2.24)9583264
Livewell Home Fin 76.55(79.5)2268
Lokesh Mach 73.1(75.75)65434
Lotus Chocolate 34.65(28.9)11925
Madhucon Projects 35.5(37.3)50836
Maytas Infra 50.1(51.55)19748
Mhril 376.75(382.25)6993
Mic Electronics 9.44(9.33)245030
Moldtek 73.85(74.65)2400
Moschip Semi 41.25(44.4)463182
Msr India Ltd 39.2(39.6)174295
N C L Ind 270.0(271.75)13511
Nagarjuna Agri 58.1(60.9)78646
Nagarjuna Agri Tech 8.37(7.98)2845
Nagarjuna Con 126.9(133.7)815624
Natco Pharma 1018.1(1036.25)11070
National Min 148.35(154.25)480467
Nbventure 171.35(181.35)212234
Ncc Finance 1.33(1.4)2400
Neha International 8.99(9.79)96106
Neha Int.Ltd. 8.99(9.79)96106
Neocure Thera 4.24(4.04)99300
Nettlinx 96.25(94.35)9720
Neuland Lab 892.05(890.8)5946
Niharinf 13.8(14.21)1950
Nile 948.7(980.9)6022
Oil Country 58.75(63.85)49892
P L Enterprise 3.01(3.07)10
P.m. Telelinnks 2.33(2.4)100
Padmalaya Tel 6.2(6.18)78104
Pankaj Polymers 19.45(20.45)2100
Panyam Cem 63.65(64.15)52686
Peeti Securities 11.4(12.0)86
Pennar Ind 68.35(71.75)139924
Pflinfotc 12.97(12.36)34301
Phaarmasia 27.55(27.5)167
Pharmaids Pharma 2.71(2.85)1285
Phyto Chem 72.35(73.7)13502
Pitti Lamin 99.6(105.1)32991
Pokarna 231.4(250.3)50397
Prajay Eng 16.78(17.66)118241
Premier Expl 450.75(472.25)4601
Prism Cement 148.3(139.0)1639634
Rain 419.85(439.0)410880
Raj Packaging 41.25(41.0)1558
Ram Informatics 40.2(40.25)527
Regency Ceramic 8.45(8.89)7666
Restile Ceramics 8.94(9.8)16317
Roopa Industries 14.16(14.9)1821
Rubra Medicaments 5.15(5.42)125
S S Organics 7.0(7.03)400
Sagar Cem 1059.6(1061.55)4726
Sai Wires India 2.09(2.13)2903
Salguti Plast 14.58(13.89)58
Samkrg Pistons 356.8(370.65)8537
Sampre Nutritions 82.45(86.3)18965
Sanghi Ind 130.15(132.9)124844
Sanjeevni Indus27.45(28.85)31458
Sark Sys 65.2(66.4)29440
Sathavahana Ispat 32.75(33.85)9725
Saven Tech Ltd 23.45(23.75)8925
Sibar Auto 12.65(12.05)99
Sks Microfina1003.65(1021.1)28833
Sms Pharma 101.65(105.1)9543
Softpro Sys 5.88(6.18)2005
Softsol India 43.45(45.65)100
Southern Mg & Chem 35.75(34.5)1500
Southern Online Bio 4.75(5.27)158780
Sowbhagya Exports 2.17(2.07)650
Sr Ray Alkalies 75.35(80.2)732610
Sree Rayalaseema 227.35(234.3)8296
Srinivasa Shipp 90.7(95.55)8968
Starchik Sp 23.75(24.2)1650
Steel Exchange 36.2(38.05)157546
Sujana 1.27(1.21)283633
Sujana Towers 5.15(5.41)21180
Sujanametal 1.83(1.92)79132
Surana Telecom 6.38(6.71)59945
Suryaamba 73.0(75.0)890
Suryachakra Power 1.68(1.7)250993
Suryalak Cott 102.1(106.9)10283
Suryalata Spin 185.55(192.85)4530
Suryavanshi Spin 8.11(8.44)5313
Suvarna Cem 175.4(177.2)1334
Suven 199.35(207.5)52480
Taj Gvk 176.8(177.45)19374
Tanla Solutions 40.9(43.35)310145
Tci Fin 29.15(30.95)25014
Transcorp Int46.2(45.95)18124
Transgene Biotek 2.6(2.59)77833
Transport Co 283.55(287.25)3299
Trendy Knitwear 0.26(0.27)156575
Tyche 138.65(143.25)14920
Unisocks 3.28(3.28)5800
Usher 8.7(8.82)14490
V & K Softech 4.5(4.55)5
V B C Ferro 46.55(48.0)852
V S T Ind 3185.0(3159.4)9
Vamshi Rubber 52.45(54.0)3300
Viceroy Hotels 19.95(20.55)229508
Vijay Growth Fin 13.54(14.25)600
Vijay Textiles 55.15(56.35)28474
Vimta Labs 174.65(182.55)20026
Virat Crane 43.35(45.1)26969
Virnichiq 136.65(143.55)141512
Visaka Ind 788.0(813.7)30179
Vista Pharma 45.4(47.05)31281
Vivmed Labs 101.9(104.95)155981
Vivo Bio Tech 51.35(52.15)3485
Vjil Consulting 17.95(17.1)600
Vmf Softech 111.45(115.45)12621
Vsfproj 8.0(8.0)709
Waterbase 342.55(360.55)228319
Xl Energy Ltd 4.93(4.78)89947
Ybrant Digital 7.14(7.93)1527082
Zen Tech 135.6(137.45)88841
Zenotech 49.7(51.0)12200



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెల్ల గ్రామ శివారులోని సింగరాయగుట్టల్లో వెలసిన లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకునేందుకు లక్షన్నర మందికిపైగా భక్తులు తరలివచ్చారు. ఏటా పుష్య బహుళ అమావాస్యనాడు ఈ జాతర నిర్వహించటం సంప్రదాయం. - హుస్నాబాద్, నమస్తే తెలంగాణ



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత ఆలయ ప్రాంగణం జనసంద్రమైంది. మౌని అమావాస్య సందర్భంగా మంగళవారం వేకువజాము నుంచే భక్తులు ఏడుపాయలకు చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. -మెదక్ ప్రతినిధి/నమస్తే తెలంగాణ




మకర సంక్రాంతిని పురస్కరించుకొని భద్రాచల శ్రీసీతారాముల రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో రథాంగ హోమం చేశారు. అష్టదిక్పాలకు బలి ప్రసాదం నిర్వహించారు. పురవీధుల్లో రథాన్ని ఊరేగించారు. అనంతరం ఆలయ గాలి గోపురం వద్ద శ్రీకృష్ణదాయబారం వేడుక కనుల పండువగా నిర్వహించారు. -భద్రాచలం, నమస్తేతెలంగాణ

మేడారంలో ఆధునిక గుడారాలు!



లగ్జరీ టెంట్లతో నిర్మించే ఆధునిక గుడారాల నమూనా



గత ఏడాది ఏర్పాటు చేసిన గుడారాలు

జయశంకర్ జిల్లా ప్రతినిధి/నమస్తే తెలంగాణ: పర్యాటక శాఖ మేడారంలో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. భక్తులు విడిది చేయడానికి ఆధునిక గుడారాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం మేడారంలో 46 ఆధునిక గుడారాల కోసం ప్లాట్‌ఫారాల నిర్మాణాన్ని చేపట్టింది. కుటుంబాలతో మేడారం చేరుకునే భక్తులు చాలామంది ఇక్కడ క్లాత్ టెంట్లు, ప్లాస్టిక్ కవర్లతో తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేసుకుంటారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్న తర్వాత మేడారం నుంచి తిరుగుముఖం పడుతారు. తాము విడిది చేయడానికి మేడారంలో సరైన వసతులు లేవని సంపన్నులు అంటున్నారు. సంపన్నుల ప్రతిపాదనలను పర్యాటక శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో మేడారంలో ఓపెన్ ఎయిర్ థియేటర్‌తోపాటు ఆధునిక గుడారాల నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం రూ.80లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ఓపెన్ ఎయిర్ థియేటర్‌తోపాటు ఆధునిక గుడారాల కోసం 46 ప్లాట్‌ఫామ్స్ నిర్మించే బాధ్యతలను పర్యాటక శాఖ అధికారులు గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగానికి అప్పగించారు. ట్రైబల్ మ్యూజియం పక్కన ఓపెన్ ఎయిర్ థియేటర్‌తో ఆధునిక గుడారాలను ఏర్పాటు చేస్తున్నారు. రెండు బెడ్లు, టాయిలెట్ ఉండేలా 16x16 సైజుతో 46 ప్లాట్‌ఫామ్స్ నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు వీటిలో 38 ప్లాట్‌ఫామ్స్ పనులు పూర్తయినట్టు గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఏటూరునాగారం ఈఈ కోటిరెడ్డి చెప్పారు. ఈనెల 20నుంచి 38 ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. వీటిపై లగ్జరీ టెంట్లు, బెడ్స్, ఫర్నిచర్ వేసి భక్తులకు అద్దె ప్రాతిపదికన కేటాయించే బాధ్యతలను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నట్టు కోటిరెడ్డి వెల్లడించారు. నిర్వహణ చేపట్టిన సంస్థ ఈ ఆధునిక గుడారాల అద్దె ఖరారు చేయనుంది. గంటలు, రోజుల లెక్కన అద్దె పద్ధతిపై కేటాయించనుంది. పర్యాటక శాఖ పర్యవేక్షణలో ప్రైవేట్ సంస్థ ఈ లగ్జరీ గుడారాలు నిర్వహించనుంది. తమకు ఎన్ని గంటలు అవసరమనుకుంటే ఆ మేరకు భక్తులు ముందుగానే ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే అవకాశాన్ని పర్యాటక శాఖ కల్పించనుంది. మేడారంలో ఆధునిక గుడారాల నిర్మాణం చేపట్టడం సమ్మక్కసారలమ్మ జాతర చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.

పక్కాగా ప్లాట్‌ఫామ్స్
ఈ సారి సరికొత్త ప్రయోగం







ఆలయ శుద్ధి కోసం కోనేటి నుంచి నీటిని తీసుకొస్తున్న మహిళలు.. నాగోబాకు పూజలు చేస్తున్న మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్

పులకించిన కేస్లాపూర్

నాగోబాకు మహాపూజలు.. కొత్తకోడళ్లకు భేటింగ్

ఇంద్రవెల్లి: కేస్లాపూర్ పులకించింది.. వనం జన సంద్రమైంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవ నాగోబాకు మెస్రం వంశీయులు మంగళవారం అర్ధరాత్రి నిర్వహించిన సంప్రదాయ పూజలతో మహాజాతర ప్రారంభమైంది. మెస్రం వంశీయులు ఉదయం 11గంటల నుంచి మహాపూజలకు శ్రీకారం చుట్టారు. ముందుగా నాగోబా ఆలయం వెనుక ఉంచిన మట్టి కుండలను 22మంది మహిళలకు మెస్రం వంశీయుల పెద్దలు పంపిణీ చేశారు. మహిళలు కోనేటి వద్ద నుంచి నీటిని తీసుకొచ్చారు. ఆ నీటిని మట్టిలో కలిపి పాముల పుట్టలను, మరికొంత బౌల దేవతల విగ్రహాలను తయారు చేసి ప్రత్యేకంగా పూజించారు. మెస్రం వంశీయుల సంప్రదాయం ప్రకారం మహాపూజలకు అరగంట ముందు నాగోబా ఆలయాన్ని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం గోదావరిలోని హస్తినమడుగు నుంచి తెచ్చిన పవిత్ర జలాలతో శుద్ధి చేశారు. రాత్రి 10 గంటల తర్వాత మెస్రం వంశీయులు గోవాడ్ నుంచి వెలిగించిన కాగడాలు చేతిలో పట్టుకొని సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ నాగోబా ఆలయానికి చేరుకున్నారు. నాగోబా ఆలయంలో మహాపూజలు నిర్వహించేటప్పుడు ఇతరులను లోనికి రానివ్వకుండా చర్యలు తీసుకున్నారు. 10గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు మెస్రం వంశీయులే నాగోబాకు మహాపూజలు చేశారు. మెస్రం వంశీయుల మహాపూజల అనంతరం అతిథులతోపాటు ఇతరులకు పూజలు చేసేందుకు అవకాశం కల్పించారు. అనంతరం కొత్తకోడళ్లతో భేటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత వారికి నాగోబా దర్శనం చేయించారు.



బాజాభజంత్రీల మధ్య పూజా సామగ్రిని తీసుకొస్తున్న మెస్రం వంశీయులు



వరంగల్ రూరల్ జిల్లా శాయంపేట మండలం రాజుపల్లిలో మహిళలతో కోలాటం ఆడుతున్న స్పీకర్

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

'పల్లె ప్రగతి యాత్ర'లో స్పీకర్ మధుసూదనాచారి

నల్లబెల్లి(దుగ్గొండి): గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకుసాగుతున్నారని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టిన పల్లెప్రగతి యాత్రలో మంగళవారం స్పీకర్ పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట గ్రామాల్లో పెద్ది సుదర్శన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.



వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం ఏదుల గ్రామంలో మాజీ సర్పంచ్ జిల్లెల గోపాల్‌రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అంతర్ రాష్ట్ర ఎద్దుల బండలాగుడు పోటీలను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదన్నారు. - గోపాల్‌పేట

యాసంగి సాగుకు పాకాల నీటి విడుదల

ఖానాపురం : వరంగల్‌రూరల్ ఖానాపురం మండలంలోని ప్రధాన జలాశయమైన పాకాల ఆయకట్టు కింద యాసంగి పంటకు మంగళవారం ఐబీ సిబ్బంది నీటిని విడుదల చేశారు. తుంగబంధం, సంగెం తూముల ద్వారా 3200 ఎకరాలకువిడుదల చేశారు. సరస్సులో 17.11అడుగుల నీరుంది.

పాకాలవాగులో మొసలి

చెన్నారావుపేట: వరంగల్‌రూరల్ చెన్నారావుపేట శివారులోని పాకాల వాగులో సోమవారం సాయంత్రం రైతులకు ఓ మొసలి కనిపించింది. వారు అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి గాలించగా కనిపించలేదు.

మనిగిల్లలో మొసలి సంచారం

పెద్దమందడి: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామంలో సోమవారం రాత్రి రైతులకు మొసలి కనిపించింది. గ్రామస్థులు అక్కడికి చేరుకుని మొసలిని తాళ్లతో కట్టేశారు. మంగళవారం అటవీ అధికారులకు అప్పగించారు.



మనిగిల్లలో లభ్యమైన మొసలి

నేరస్థుల సమగ్ర సర్వేకు కసరత్తు

పోలీసులు బాధ్యతగా పనిచేయాలి: డీజీపీ మహేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పర్యటన

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ/వనపర్తి రూరల్: పోలీసు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా వెంటనే స్పందించి పరిష్కరించాలని డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి ఆదేశించారు. నేరాలను పూర్తి స్థాయిలో అరికట్టాలనే ఉద్దేశంతో నేరస్థుల సమగ్ర సర్వే నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పర్యటించారు. మహబూబ్‌నగర్‌లోని ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. వనపర్తిలో ఎస్పీ కార్యాలయ భవన పనులను పరిశీలించారు. వనపర్తిలో హైదరాబాద్ రీజియన్ ఐజీ స్టీఫెన్ రవీంద్రతోపాటు వనపర్తి, జోగుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్, వనపర్తిలో డీజీపీ విలేకరులతో మాట్లాడారు. రాష్ర్టానికి పెట్టుబడులు అధికంగా రావడంలో ముఖ్యభూమిక పోషిస్తున్న శాంతిభద్రతల విషయంలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ పనితీరు మెరుగ్గా ఉందన్నారు. టెక్నాలజీని వినియోగించి నేరాలను అదుపు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి అక్రమాలకు పాల్పడిన వెంటనే దొరికిపోతారే భయాన్ని నిందితుల్లో కల్పించేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. ఆయా సమావేశాల్లో మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల ఎస్పీలు అనురాధ, రోహిణీ ప్రియదర్శిని, సన్‌ప్రీత్‌సింగ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

కార్యకర్తలను కాపాడుకుంటాం

పాలకుర్తి రూరల్ /కొడకండ్ల: టీఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని జనగామ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం కొడకండ్ల మండలం నర్సింగపురానికి చెందిన వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు పాలకుర్తిలో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ మోహన్‌గాంధీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వచ్చిన వైశ్యులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కరీంనగర్ నగరానికి చెందిన దాదాపు రెండు వేల మంది వైశ్యులు టీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వచ్చారు. వీరంతా మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ గుప్తా, ఎమ్మెల్యే ఎం శ్రీనివాస్‌రెడ్డిలను కలిసి టీఆర్ఎస్‌లో చేరేందుకు సుముఖతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వినోద్‌కుమార్ ఆర్య వైశ్యుల నిర్ణయాన్ని స్వాగతించారు. ఎంపీని కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యాద అంజయ్య, కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు మునీందర్ తదితరులున్నారు.





పాలకుర్తిలో టీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ఎర్రబెల్లి, హైదరాబాద్‌లో ఎంపీ వినోద్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు



పర్యాటకులపై దాడి చేస్తున్న హట్స్ నిర్వాహకులు

పాపికొండల్లో హట్స్ నిర్వాహకుల దౌర్జన్యం

భద్రాచలం, నమస్తేతెలంగాణ: పాపికొండలు హట్స్ నిర్వాహకులు సోమవారం ఖమ్మం పర్యాటకునిపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటన సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా కొల్లూరు హట్స్ వద్ద జరిగింది. ఎట్టకేలకు భద్రాచలం చేరుకున్న బాధితులు మంగళవారం విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. భోజనం బాగోలేదని వేరే ప్రాంతానికి చెందిన యాత్రికుడు ఒకరు హట్స్ నిర్వాహకులను అడగగా పక్కనే ఉన్న తమపై కొంత మంది దాడి చేశారని పేర్కొన్నారు. ఇరువై మందికి పైగా దుండగులు తమపై విరుచుకు పడ్డారన్నారు. చంపి గోదారిలో పడేస్తామంటూ బెదిరించారన్నారు. కాళ్లావేళ్లా పడ్డా వదిలిపెట్టలేదన్నారు. ఎట్టకేలకు వీఆర్‌పురం చేరుకొని ఠాణాలో ఫిర్యాదు చేశామని వారు వెల్లడించారు.

కట్నం కోసం అల్లుడి దుశ్చర్య

అత్త, మామ, భార్యపై కత్తితో దాడి

వేమనపల్లి: అదనపు కట్నం కోసం ఓ అల్లుడు దుశ్చర్యకు పాల్పడ్డాడు. ఏకంగా అత్తామామతోపాటు భార్యపైనా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా వేమనపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. నీల్వాయి ఎస్సై భూమేశ్ కథనం ప్రకారం.. వేమనపల్లికి చెందిన గాండ్ల శంకరయ్య, లక్ష్మి దంపతుల కూతురు సుమలతను మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా బోరి గ్రామానికి చెందిన సూర్ల లక్ష్మణ్‌కు ఇచ్చి 2013లో వివాహం జరిపించారు. వీరికి హర్షిత్, శ్రీవల్లి సంతానం. అదనపు కట్నం కోసం లక్ష్మణ్ ఎనిమిది నెలలుగా వేధిస్తుండటంతో సుమలత తల్లిగారింటికి వచ్చి ఉంటుంది. మంగళవారం ఉదయం అత్తగారింటికి వచ్చిన లక్ష్మణ్ తన మామ శంకరయ్య కడుపులో కత్తితో పొడిచాడు. అడ్డొచ్చిన అత్త లక్ష్మి ఛాతీపై పొడిచాడు. అడ్డుకున్న భార్య సుమలతపైనా కత్తితో దాడి చేశాడు. స్థానికులు లక్ష్మణ్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

కోడిపందేల స్థావరాలపై దాడి

పెంచికల్‌పేట్/ భీమిని(కన్నెపల్లి): కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో కోడి పందేలు ఆడుతున్న 27 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి శివారులో కోడిపందేలపై దాడిచేశారు. రూ.6,210 నగదుతోపాటు ఏడు సెల్‌ఫోన్లు, కోడిపుంజు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. మంచిర్యాల జిల్లా అక్కలపల్లి శివారులో కోడి పందాల స్థావరంపై భీమిని పోలీసులు సోమవారం రాత్రి దాడి చేశారు. 3 కోడి పుంజులతోపాటు నిర్వాహకుల నుంచి రూ.17, 250 నగదు స్వాధీనం చేసుకున్నారు. 12 మందిని అదుపులోకి తీసుకున్నారు.

వాషింగ్ మెషిన్‌ను పట్టుకున్న చిన్నారి.. విద్యుదాఘాతంతో మృతి



కాగజ్‌నగర్, నమస్తే తెలంగాణ: వాషింగ్ మెషిన్ పట్టుకున్న చిన్నారి విద్యుదాఘాతంతో మృతిచెందింది. ఈ ఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)లో చోటుచేసుకుంది. సిర్పూర్(టి) మండల కేంద్రానికి చెందిన షరీఫా భాను, మెహరాజ్ ఉల్ హక్ దంపతుల కూతురు జుబేరా అలియాస్ అంజిమన్ ఫాతిమా (13నెలలు) సోమవారం ఉదయం మృతి చెందింది. గదిలో ఆడుకుంటున్న చిన్నారి వాషింగ్ మెషిన్‌ను పట్టుకోవడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది.

చలి వణుకు

జిల్లా	గరిష్ఠం	కనిష్ఠం
కుమ్రంభీం ఆసిఫాబాద్	34.9	10.4
మహబూబాబాద్	36.0	12.2
ఆదిలాబాద్	34.9	12.3
కామారెడ్డి	32.9	12.4
నిర్మల్	35.0	13.0
జయశంకర్ భూపాలపల్లి	36.1	13.1
సంగారెడ్డి	35.0	13.5
భద్రాద్రి కొత్తగూడెం	35.9	13.5
జగిత్యాల	35.3	13.6
మంచిర్యాల	35.8	13.6
మేడ్చల్	35.8	13.9
నిజామాబాద్	35.8	13.9
రాజన్న సిరిసిల్ల	34.8	14.0
మెదక్	34.9	14.1
మహబూబ్‌నగర్	34.6	14.2
పెద్దపల్లి	35.9	14.2
రంగారెడ్డి	34.9	14.4
వరంగల్ రూరల్	35.2	14.4
సిద్దిపేట	35.2	14.4
వికారాబాద్	34.9	14.5
నాగర్‌కర్నూల్	34.9	14.5
కరీంనగర్	36.1	14.8
వరంగల్ అర్బన్	34.9	15.5
యాదాద్రి భువనగిరి	35.2	15.8
నల్లగొండ	35.5	15.9
జనగామ	35.9	16.1
హైదరాబాద్	35.1	16.7
జోగుళాంబ గద్వాల	35.9	17.1
ఖమ్మం	35.9	17.3
సూర్యాపేట	35.4	17.3
వనపర్తి	35.9	18.0

స్వల్పంగా తగ్గిన ఉష్ణోగ్రతలు

రానున్న రెండు రోజుల్లో పెరుగనున్న చలి తీవ్రత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో స్వల్ప తగ్గుదల కన్పిస్తున్నది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్పంగా 10.4 డిగ్రీలు, మహబూబాబాద్ జిల్లాలో 12.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు తీవ్ర చల్లని గాలులు వీస్తుండటంతో రానున్న రెండు రోజుల్లో చలితీవ్రత పెరుగనున్నదని టీఎస్‌డీపీఎస్ (తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ) అధికారులు తెలిపారు. బుధవారం నుంచి ఈనెల 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రత సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర తగ్గే అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 డిగ్రీల పైనే నమోదైనట్టు టీఎస్‌డీపీఎస్ అధికారులు పేర్కొన్నారు.

ఆట

[హైదరాబాద్]
బుధవారం 17 జనవరి 2018

క్రికెట్ చాంపియన్ తెలంగాణ



మహబూబ్‌నగర్ స్పోర్ట్స్: జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 సూపర్ సెవెన్ క్రికెట్ టోర్నీలో తెలంగాణ జట్టు చాంపియన్‌గా నిలిచింది. జిల్లా కేంద్రంలో జరిగిన బాలుర ఫైనల్లో తెలంగాణ 6 వికెట్ల తేడాతో జమ్ముకశ్మీర్‌పై ఘనవిజయం సాధించింది. కశ్మీర్ నిర్దేశించిన 87 పరుగుల లక్ష్యం కోసం బరిలోకి దిగిన రాష్ట్ర జట్టు 5.5 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 90 పరుగులు చేసింది. జట్టులో గణేశ్(41), హర్షవర్ధన్(22) రాణించారు. అంతకుముందు జమ్ముకశ్మీర్ 8 ఓవర్లలో 86 పరుగులకు ఆలౌటైంది. బౌలింగ్‌లో సుక్షిత్‌రెడ్డి, సునీల్‌రెడ్డి ఆకట్టుకున్నారు. బాలికల ఫైనల్లో డీఏవీ 32 పరుగుల తేడాతో ఉత్తర్‌ప్రదేశ్‌పై గెలిచింది.



జాతీయ రెజ్లింగ్‌లో రెండు రజతాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: 63వ జాతీయ అంతర్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) బెల్ట్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు రెండు రజత, మూడు కాంస్య పతకాలు దక్కాయి. మంగళవారం పల్లవి మోడల్ స్కూల్‌లో జరిగిన అండర్-19 బాలికల 45కిలోల విభాగం ఫైనల్లో శివానీ 10-12తో గీతాంజలి(ఢిల్లీ) చేతిలో ఓడి రజతంతో సంతృప్తి పడింది. బాలుర 45 కిలోల తుది పోరులో రాష్ట్ర రెజ్లర్ మహ్మద్ అబ్దుల్ హకీం రజతం సాధించాడు. విజేతలకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు, దామోదర్, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి రాజేంద్రప్రసాద్ బహుమతులను అందజేశారు.


రాయ్ (5/14)

క్వార్టర్స్‌లో యువభారత్

మౌంట్ మౌన్‌గనుయి: అండర్-19 ప్రపంచకప్‌లో యువ భారత్ వరుస విజయాల జోరు కొనసాగుతూనే ఉన్నది. తమ తొలి మ్యాచ్‌లో మాజీ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించిన భారత్..మంగళవారం పసికూన పపువ న్యూగినియా(పీఎన్‌జీ)పై 10 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. వరుసగా రెండు విజయాలతో గ్రూపు-బి నుంచి టీమ్‌ఇండియా క్వార్టర్‌ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. తమ గ్రూపు ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఈనెల 19న జింబాబ్వేతో భారత్ తలపడుతుంది. తొలుత అనుకూల్ రాయ్(5/14) ధాటికి పీఎన్‌జీ 21.5 ఓవర్లలో 64 పరుగులకే కుప్పకూలింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు అత్యల్ప స్కోరుగా నమోదైంది. పీఎన్‌జీ నిర్దేశించిన 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని యువ భారత్..వికెట్ నష్టపోకుండా 8 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ పృథ్వీషా(57 నాటౌట్) అజేయ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు.

నన్ను లైంగికంగా వేధించారు


సిమోన్ బైల్స్

లాస్‌ఏంజిల్స్: పదిసార్లు ప్రపంచ జిమ్నాస్టిక్స్ చాంపియన్, రియో ఒలింపిక్స్(2016)లో నాలుగు స్వర్ణాలతో మెరిసిన అమెరికా జిమ్నాస్టిక్స్ స్టార్ సిమోన్ బైల్స్ లైంగిక వేధింపులకు గురయ్యానంటూ సోషల్ మీడియాలో బాధను పంచుకోవడం సంచలనం రేపింది. గతంలో అమెరికా జిమ్నాస్టిక్స్ జట్టుకు డాక్టర్‌గా వ్యవహరించి ప్రస్తుతం 60 ఏండ్ల జైలు శిక్ష ఎదుర్కొంటున్న ల్యారీ నస్సార్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని బాధను వ్యక్తపరిచింది.

భారత్, ఆఫ్ఘన్ టెస్ట్ బెంగళూరులో



న్యూఢిల్లీ: భారత్, ఆఫ్ఘనిస్థాన్ చారిత్రక టెస్ట్ మ్యాచ్‌కు బెంగళూరు ఆతిథ్యమివ్వబోతున్నది. వచ్చే జూన్ 14 నుంచి 18 వరకు ఇరు జట్ల మధ్య ఏకైక టెస్ట్ మ్యాచ్ చిన్నస్వామి స్టేడియంలో జరుగనుంది. మంగళవారం భారత్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల క్రికెట్ బోర్డుల ప్రతినిధులు సమావేశం అనంతరం ఈ నిర్ణయానికి వచ్చారు. 'జూన్ నెలలో సాధారణంగా వర్షాలు ఎక్కువగా పడుతాయి. చారిత్రక సందర్భానికి బెంగళూరు సరైన వేదికగా భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం' అని బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి అన్నారు.

ఓటమి అంచుల్లో...

- తీరుమారని టీమ్‌ఇండియా
- లక్ష్య ఛేదనలో టాపార్డర్ వైఫల్యం
- విజయ లక్ష్యం 287, ప్రస్తుతం 35/3

287 పరుగుల విజయ లక్ష్యం...కష్టసాధ్యం కాని ఈ లక్ష్యాన్ని చూసి ఓపెనర్లు తేలిపోయిన వేళ....దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ఓపిక కనబరిచిన చోట భారత్ బ్యాట్స్‌మెన్ తత్తరపాటుకు గురయ్యారు..వెరిసి మరో ఓటమి దిశగా ప్రయాణం.. దక్షిణాఫ్రికా గడ్డపై సిరీస్‌ను గెలువడం ఇంకా అందని ద్రాక్షనేగా మిగలనున్నది..చరిత్రను తిరుగరాయడం దేవుడెరుగు..పరువు పోగొట్టుకోకుండా పర్యటనను ముగించడమే మేలు..మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 0-1తో వెనుకంజలో ఉన్న విరాట్ సేన...అద్భుతమో.. మహాద్భుతమో జరిగితే తప్ప ఓటమిని అధిగమించడం కష్టమే అనిపిస్తున్నది. ఐదో రోజు ఆటలో తొలి సెషన్‌లోనే ముగిస్తారా..? కాసింత పోరాటమైనా కనబరుస్తారా..? వేచి చూడాల్సిందే.

సెంచూరియన్:

తొలి టెస్టు తరహాలోనే రెండో టెస్టులోనూ భారత్ పరాజయం దిశగా ఇన్నింగ్స్ సాగిస్తున్నది. దక్షిణాఫ్రికా విసిరిన 287 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 23 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 35 పరుగులు చేసింది. పుజార (11 బ్యాటింగ్), పార్థివ్ (4 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగ్డీ రెండు వికెట్లు పడగొట్టగా..రబాడకు వికెట్ దక్కింది. భారత్ విజయానికి మరో 252 పరుగులు అవసరం ఉండగా..చేతిలో 7 వికెట్లు ఉన్నాయి. అయితే ఇప్పటికే కీలకమైన వికెట్లు కోల్పోవడంతో ఐదో రోజు ఆటలో భారత్ పరాజయం నుంచి తప్పించుకోవడం కష్టసాధ్యంగా మారనున్నది.

అంతకు ముందు 90/2తో నాలుగో రోజు ఆటను కొనసాగించిన దక్షిణాఫ్రికాకు డివిలియర్స్ (80) వెన్నెముకలా నిలువగా..కెప్టెన్ డుప్లెసిస్ (48) కాసేపు పోరాడాడు. మిగతా బ్యాట్స్‌మెన్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరడంతో దక్షిణాఫ్రికా 91.1 ఓవర్లలో 258 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగో రోజు ఆటను ఎల్గర్ , డివిలియర్స్ తమదైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 141 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో దక్షిణాఫ్రికా కోలుకున్నది. ఆ తర్వాత స్వల్ప తేడాతో ఎల్గర్ (61), డివిలియర్స్ (80) పెవిలియన్‌కు చేరారు. ఆ తర్వాత డికాక్ (12)ను షమీ పెవిలియన్‌కు పంపాడు. అయితే డుప్లెసిస్ (48), ఫిలాండర్ (26) భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. చివర్లో మహరాజ్ (6) రబాడ (4) ఎంగ్డీ (1)ను భారత బౌలర్లు వెంట వెంటనే ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ముగిసింది.భారత బౌలర్లలో షమీ (4/49) ఆకట్టుకోగా...బుమ్రా (3/70) ఇషాంత్ (2/40) ఫరవాలేదనిపించారు.


కోహ్లీ (5)
ఎంగ్డీ (2/14)

ఇక 287 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఆరంభం నుంచే తడబడింది. ఇన్నింగ్స్ తొలి బంతికి సింగిల్ తీసి భారత్ పరుగుల ఖాతాను తెరిచిన విజయ్..రబాడ బౌలింగ్‌లో ఫోర్ కొట్టి స్కోరు బోర్డును కదిలించాడు. ఆ తర్వాత విజయ్(9) ..రబాడ వేసిన బంతిని వికెట్ల మీదకి ఆడుకుని తొలి వికెట్‌గా పెవిలియన్ చేరాడు. కొద్ది సేపటికే రాహుల్ (4) కూడా పెవిలియన్ చేరి భారత్‌ను నిరాశపరిచాడు. ఎంగ్డీ ఆఫ్ స్టంప్ అవతలకి వేసిన బంతిని.. రాహుల్ బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా ఆడి మహారాజ్ చేతికి చిక్కాడు. 16 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో కోహ్లీ, పుజార జోడీ ఆదుకుంటుందని అంతా అనుకున్నారు. అయితే బౌండరీతోపరుగుల ఖాతాను తెరిచిన భారత కెప్టెన్‌ను ఎంగ్డీ ఇబ్బంది పెట్టాడు. ఇదే క్రమంలో ఎంగ్డీ తక్కువ ఎత్తులో విసిరిన బంతికి విరాట్ ఎల్బీగా పెవిలియన్ చేరాడు. అయితే రివ్యూకు వెళ్లినప్పటికీ లాభం లేకపోయింది. పుజారకు జత కలిసిన పార్థివ్ ఆట ముగిసే వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు.

స్కోర్ బోర్డు:

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 335 ఆలౌట్ , భారత్ తొలి ఇన్నింగ్స్: 307 ఆలౌట్; **దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్:** మార్క్‌రామ్ ఎల్బీ (బి) బుమ్రా 1, ఎల్గర్ (సి) రాహుల్ (బి) షమీ 61, ఆమ్లా ఎల్బీ (బి) బుమ్రా 1, డివిలియర్స్ (సి) పటేల్ (బి) షమీ 80, డుప్లెసిస్ (సి)&(బి) బుమ్రా48, డికాక్ (సి) పటేల్ (బి) షమీ 12, ఫిలాండర్ (సి) విజయ్ (బి) ఇషాంత్ 26, మహారాజ్ (సి) పటేల్ (బి) ఇషాంత్ 6, రబాడ (సి) కోహ్లీ (బి) షమీ 4, మోర్కెల్ నాటౌట్ 10, ఎంగ్డీ (సి) విజయ్ (బి) అశ్విన్ 1. ఎక్స్‌ట్రాలు 8, మొత్తం 91.3 ఓవర్లలో 258 ఆలౌట్. **వికెట్ల పతనం:** 1-1, 2-3, 3-144, 4-151, 5-163, 6-209, 7-215, 8-245, 9-245, 10-258; **బౌలింగ్:** అశ్విన్ 29.3-6-78-1, బుమ్రా 20-3-70-3, ఇషాంత్ 17-3-40-2, షమీ 16-3-49-4, హార్దిక్ 9-1-14-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: విజయ్ (బి) రబాడ 9, రాహుల్ (సి) మహారాజ్ (బి) ఎంగ్డీ 4, పుజార 11 నాటౌట్, కోహ్లీ ఎల్బీ (బి) ఎంగ్డీ 5, పార్థివ్ పటేల్ 5 నాటౌట్. **ఎక్స్‌ట్రాలు** 1, మొత్తం 23 ఓవర్లలో 35/3. **వికెట్ల పతనం:** 1-11, 2-16, 3-26; **బౌలింగ్:** ఫిలాండర్ 6-3-6-0, రబాడ 5-2-9-1, ఎంగ్డీ 6-2-14-2, మోర్కెల్ 5-3-4-0, మహారాజ్ 1-0-1-0.

కోహ్లీపై జరిమానా

సెంచూరియన్: దూకుడు తత్వానికి భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అంపైర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన కారణంగా కోహ్లీ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్ విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. దక్షిణాఫ్రికాతో మూడో రోజు ఆటలో వర్షం కారణంగా మైదానం తడిగా మారింది. దీంతో బంతి గమనంపై ప్రభావం పడుతుందని ఫీల్డ్ అంపైర్ మిచెల్ గాఫ్ దృష్టికి కోహ్లీ పలుమార్లు తీసుకెళ్లాడు. ఎన్నిమార్లు చెప్పినా అంపైర్ పట్టించుకోకపోవడంతో విసుగెత్తిన విరాట్..బంతిని నెలకేసి కొట్టాడు. దీన్ని సీరియస్‌గా పరిగణలోకి తీసుకున్న ఐసీసీ లెవల్-1 తప్పిదం కింద జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్ విధించింది.

సాహా ఔట్.. కార్తీక్‌కు పిలుపు



సెంచూరియన్: భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో ఇప్పటికే 0-1తో వెనుకంజలో ఉన్న టీమ్ ఇండియా..వికెట్‌కీపర్, బ్యాట్స్‌మన్ వృద్ధిమాన్ సాహా సేవలను కోల్పోయింది. కండరాల గాయానికి గురి కావడంతో దక్షిణాఫ్రికాతో ఈనెల 24న మొదలయ్యే మూడో టెస్ట్‌కు అతను పూర్తిగా దూరమయ్యాడు. దీంతో సాహాకు బదులుగా సీనియర్ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్‌ను సీనియర్ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది.

వీనస్‌కు షాక్...ఫెదరర్ ముందంజ

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తొలిరోజే సంచలనం నమోదైంది. గతేడాది రన్నరప్ వీనస్ విలియమ్స్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టగా..రెండో రోజు ఆటలో ఫెదరర్, జొకోవిచ్, షరపోవా రెండోరౌండ్‌కు దూసుకుపోయారు. తొలి రోజు మహిళల సింగిల్స్‌లో బెలిండా బెన్సిక్ (స్విట్జర్లాండ్) 3-6, 5-7తో వీనస్ (యూఎస్)ను చిత్తు చేసింది. ఇక రెండో రోజు ఆటలో పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) 6-3, 6-4, 6-3తో బెదెనే (స్లొవేనియా)పై, జొకోవిచ్ (సెర్బియా) 6-1, 6-2, 6-4తో యంగ్ (యూఎస్)పై, వావ్రింకా (స్విట్జర్లాండ్) 6-3, 6-4, 2-6, 7(7)- 6(2)తో బెరాంకిస్ (లుథియానా)పై గెలిచి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. ఇక మహిళల సింగిల్స్‌లో హలెప్, షరపోవా, ప్లిస్కోవా తొలి రౌండ్‌లో విజయం సాధించారు.

విద్య, ఉద్యోగ సమాచారం

ఈసీఐఎల్‌లో ఇంజినీర్ ట్రెయినీలు

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐఎల్) వివిధ జోనల్ /బ్రాంచీల్లో ఖాళీగా ఉన్న గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ భర్తీకి అర్హులైన ఇంజినీరింగ్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

- **బీఈ/బీటెక్ అభ్యర్థులకు అవకాశం**
- **ఉద్యోగ భద్రత, మంచి జీతభత్యాలు.**
- **గేట్ స్కోర్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక**
- **చివరితేదీ: ఫిబ్రవరి 15**



వివరాలు:

ఈసీఐఎల్ అనేది డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ పరిధిలో పనిచేస్తున్న సంస్థ. దీన్ని 1967 ఏప్రిల్ 11న ఏర్పాటు చేశారు.

- పని చేసే ప్రదేశం: హెడ్ క్వార్టర్ (హైదరాబాద్)తో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ఈసీఐఎల్ ఆఫీసుల్లో
- మొత్తం పోస్టుల సంఖ్య: 84
- విభాగాలవారీగా ఖాళీలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్-50, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్-20, మెకానికల్-14
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఈసీఈ, సీఎస్ఈ, మెకానికల్ ఇంజినీరింగ్‌లో 65 శాతం (ఎస్సీ, ఎస్టీలకు 55 శాతం) మార్కులతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత. గేట్-2018లో వ్యాలిడ్ స్కోర్ సాధించాలి.
- **వయస్సు:** 2017 డిసెంబర్ 31 నాటికి 25 ఏండ్లకు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీహెచ్‌సీ అభ్యర్థులకు పదేండ్లు వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పే స్కేల్:** ట్రెయినింగ్ పీరియడ్‌లో రూ. 38,430/- స్టయిపండ్ చెల్లిస్తారు. సంస్థ నింబంధన ప్రకారం ప్రావిడెంట్ ఫండ్, లీవ్ తదితర సౌకర్యాలు ఉంటాయి. శిక్షణ పూర్తయిన తర్వాత ఇంజినీర్ హోదాలో మొదటి ఏడాదికి రూ. 47,780/-, రెండో ఏడాదికి రూ. 49, 210/-, మూడో ఏడాదికి రూ. 50, 690/- చెల్లిస్తారు. కాంట్రాక్టు నియమాకాన్ని విజయవంతంగా మూడేండ్లపాటు పూర్తిచేసిన తర్వాత టెక్నికల్ ఆఫీసర్ హోదాలో సుమారుగా నెలకు రూ. 52, 210/- చెల్లిస్తారు.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 500/- ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **ఎంపిక:** గేట్-2018 స్కోర్, ఇంటర్వ్యూ
- ఇంటర్వ్యూకు 1:5 నిష్పత్తిలో ఎంపికచేస్తారు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- నిర్ణీత నమూనాలో ఫొటో, సంతకాన్ని అప్‌లోడ్ చేయాలి. వినియోగంలో ఉన్న ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్ ఎంటర్‌చేయాలి. హాల్ టికెట్, ఇంటర్వ్యూకు సంబంధించిన వివరాలను ఈ-మెయిల్ ఐడీ ద్వారా తెలియజేస్తారు.
- **చివరితేదీ:** ఫిబ్రవరి 15
- **వెబ్‌సైట్:** http://careers.ecil.co.in
- **ట్రెయినింగ్ పీరియడ్:** ఏడాది
- ప్రొబేషనరీ పీరియడ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా దేశంలో ఏక్కడైనా పోస్టింగ్ ఇస్తారు.

ఆర్‌ఐఈలో ఖాళీలు

మైసూర్‌లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఆర్‌ఐఈ)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.



వివరాలు:

ఆర్‌ఐఈ అనేది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ పరిధిలో పనిచేస్తుంది.

- పీఎస్ టూ డైరెక్టర్ - 1, సిస్టమ్ అనలిస్ట్ -1
- పై రెండు పోస్టులకు ఫిబ్రవరి 7న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.
- ఎల్‌డీసీ/టైపిస్ట్ - 4, టెక్నీషియన్ - 3
- ఈ రెండు పోస్టులకు ఫిబ్రవరి 8న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.
- సెంటర్ డైరెక్టర్ - 1, కన్సల్టెంట్ (ప్రొఫెసర్) - 2, కన్సల్టెంట్ (అసోసియేట్ ప్రొఫెసర్) - 3, కన్సల్టెంట్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) - 4, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ - 1, అకౌంట్స్ ఆఫీసర్ - 1, డిప్యూటీ లైబ్రేరియన్ - 1 ఖాళీ ఉన్నాయి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 29
- **వెబ్‌సైట్:** www.riemysore.ac.in

హిందీ సంస్థాన్‌లో టీచర్ కోర్సులు



ఆగ్రాలోని కేంద్రీయ హిందీ సంస్థన్ 2018-20 విద్యా సంవత్సరానికిగాను ఎంఈడీ, బీఈడీ, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ టీచింగ్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది.

- హిందీ శిక్షాణ్ నిష్ణాత్ (ఎంఈడీకి సమానం)- 50 సీట్లు
- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో బీఏ (హిందీ), బీఏ, బీఎస్సీ, బీకాం, బీఈడీ/లాంగ్వేజ్ టీచింగ్ (హిందీ) లేదా 55 శాతం మార్కులతో హిందీ శిక్షణ్ పరంగత్ ఉత్తీర్ణులై ఉండాలి.
- హిందీ శిక్షణ్ పరంగత్ (బీఈడీకి సమానం)-50 సీట్లు
- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో బీఏ (హిందీ), బీఏ, బీఎస్సీ, బీకాంలో ఉత్తీర్ణత. ఇంటర్ స్థాయిలో హిందీ సబ్జెక్టును చదివి ఉండాలి లేదా బీఏ డిప్లొమా (విద్వాన్, రత్న, సంస్కృతం) ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీ స్థాయిలో హిస్టరీ/జాగ్రఫీ, పొలిటికల్ సైన్స్, సోషల్ సైన్స్ అండ్ ఎకనామిక్స్ సబ్జెక్ట్‌లను చదివి ఉండాలి.
- హిందీ శిక్షణ్ ప్రవీణ్ (టీటీసీ, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సమానం)-50 సీట్లు
- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత. ఇంటర్ స్థాయిలో హిందీ సబ్జెక్ట్‌ను చదివి ఉండాలి లేదా ఇంటర్ (విద్వాన్, రత్న, సంస్కృతం) ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్ స్థాయిలో హిస్టరీ, జాగ్రఫీ, పొలిటికల్ సైన్స్, సోషల్ సైన్స్ అండ్ ఎకనామిక్స్ సబ్జెక్ట్‌ను చదివి ఉండాలి.
- **స్టయిఫండ్:** ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 4,000/- లను చెల్లిస్తారు
- **గమనిక:** ఈ కోర్సులు నాన్ హిందీ రాష్ట్రాల అభ్యర్థులకు మాత్రమే.
- **అప్లికేషన్ ఫీజు :** రూ. 200/-
- **ఎంపిక:** ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా
- **ఎంట్రెన్స్ పరీక్ష తేదీ :** 2018 మే 20
- **కేంద్రాలు:** హైదరాబాద్, గువాహటి, మైసూర్
- **దరఖాస్తు :** ఆఫ్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ :** ఏప్రిల్ 2
- **వెబ్‌సైట్ :** www.khsindia.org

అగ్రికల్చర్ పీజీ డిప్లొమా

హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఎన్ఏఏఆర్ఎం) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

వివరాలు:

ఎన్ఏఏఆర్ఎం అనేది ఏసీఏఆర్ పరిధిలో పనిచేసే సంస్థ. ఇది రాజేంద్రనగర్‌లో ఉంది.



- **కోర్సు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఇన్ అగ్రికల్చర్ (పీజీడీ - టీఎంఏ)
- ఈ కోర్సును ఎన్ఏఏఆర్ఎం, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.
- ఈ కోర్సు కాలపరిమితి ఏడాది. దీన్ని దూరవిద్యా విధానంలో అందిస్తారు.
- **అర్హతలు:** అగ్రికల్చర్/సోషల్ సైన్సెస్ లేదా ఫిజికల్ సైన్సెస్ లేదా మేనేజ్‌మెంట్ లేదా లైఫ్ సైన్సెస్/ఇంజినీరింగ్/లా కోర్సుల్లో పీజీ ఉత్తీర్ణత.
- లేదా అగ్రికల్చరల్ సైన్సెస్/సోషల్ సైన్సెస్ లేదా ఫిజికల్ సైన్సెస్ లేదా ఇంజినీరింగ్ సైన్సెస్/లా డిగ్రీలో ఉత్తీర్ణతతోపాటు రెండేండ్ల పని అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 28
- **వెబ్‌సైట్:** www.naarm.org.in

రాయ్‌పూర్ ఎయిమ్స్‌లో

రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:



రాయ్‌పూర్ ఎయిమ్స్ అనేది మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇండియా పరిధిలో పనిచేస్తుంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 31
- విభాగాలవారీగా ఖాళీలు
- అకౌంట్స్ ఆఫీసర్-2, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్-20, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ -4, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్-1, సీనియర్ డైటీషియన్-1, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ ఆఫీసర్-1, ఏఎన్ మెడికల్ ఆఫీసర్ -1, లా ఆఫీసర్-1
- **అర్హతలు:** సంస్థ నిబంధనల ప్రకారం
- **ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 20
- **వెబ్‌సైట్:** www.aiimsraipur.edu.in

ఎన్‌సీఈఆర్‌టీలో సీనియర్ అకౌంటెంట్లు

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ)లో ఖాళీగా ఉన్న సీనియర్ అకౌంటెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.


వివరాలు:

ఎన్‌సీఈఆర్‌టీ అనేది ఎడ్యుకేషనల్ రీసెర్చ్, టీచర్స్ ట్రెయినింగ్ అండ్ కరికులం అభివృద్ధి చేయడంలో ఒక శిఖరాగ్ర సంస్థ. దీన్ని 1961లో ఏర్పాటు చేశారు.

- **పోస్టు పేరు:** సీనియర్ అకౌంటెంట్-3
- **అర్హత:** గుర్తింపు పొందిన సంస్థ నుంచి కామర్స్/ఎకనామిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత.
- వయస్సు: 30 ఏండ్లకు మించరాదు.
- **పే స్కేల్:** రూ. 9,300-34,800+ గ్రేడ్ పే రూ. 4,200/-
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 200/-
- **ఎంపిక:** రాతపరీక్ష
- **చివరితేదీ:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ (జనవరి 13-19)లో వెలువడిన తేదీ నుంచి 21 రోజుల్లోగా దరఖాస్తులను పంపాలి.
- **వెబ్‌సైట్:** www.ncert.nic.in

ఎన్ఎండీసీలో 44 ట్రెయినీలు

హైదరాబాద్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) మెకానికల్ విభాగంలో ఖాళీగా ఉన్న మెయింటెనెన్స్ అసిస్టెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



వివరాలు:

ఎన్ఎండీసీ లిమిటెడ్ అనేది మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ పరిధిలో పనిచేస్తున్న నవరత్న హోదా కలిగిన సంస్థ

- మొత్తం పోస్టుల సంఖ్య: 44 (జనరల్-22, ఓబీసీ-3, ఎస్సీ-5, ఎస్టీ-14)
- **పోస్టు పేరు:** మెయింటేనెన్స్ అసిస్టెంట్ ట్రెయినీ
- **అర్హతలు:** వెల్డింగ్/మెషినిస్ట్, మోటారు/డీజిల్ మెకానిక్, ఆటో ఎలక్ట్రీషియన్ ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణత.
- వయస్సు: 18 నుంచి 30 ఏండ్లకు మించరాదు.
- **స్టయిఫండ్:** మొదటి 12 నెలలకు రూ. 11,000/-, ఆ తర్వాత 6 నెలలకు రూ. 11,500/- శిక్షణ సమయంలో చెల్లిస్తారు. ప్రొబేషనరీ పీరియడ్ తర్వాత పే స్కేల్ రూ. 11,330-3%-20,000/- ఉంటుంది.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 150/-, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **ఎంపిక:** రాతపరీక్ష, ట్రేడ్ పరీక్ష
- రాతపరీక్షలో 100 మార్కులకు ఉంటుంది.
- దీనిలో సంబంధిత సబెక్టు -30, జనరల్ నాలెడ్జ్-50, న్యూమరికల్ అండ్ రీజనింగ్ ఎబిలిటీ -20 మార్కులకు ప్రశ్నపత్రం ఇస్తారు.
- రాతపరీక్షలో జనరల్-40 శాతం, ఓబీసీ-35 శాతం, ఎస్సీ/ఎస్టీ-33 శాతం కనీస అర్హత మార్కులను సాధించాలి.
- ట్రేడ్ పరీక్ష అనేది కేవలం అర్హత పరీక్ష మాత్రమే
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో.
- **చిరునామా:** Post Box No.1353, Post Office, Humayun Nagar, Hyderabad, Telangana State, Pin-500028
- **చివరితేదీ:** ఫిబ్రవరి 12
- **వెబ్‌సైట్:** www.nmdc.co.in.



తల్లిదండ్రులతో పిల్లలు (ఫైల్ ఫొటో)

తల్లితండ్రుల చెరలో 13 మంది పిల్లలు

చీకటి గదుల్లో గొలుసులతో బంధించారు

ఆహారం పెట్టకుండా మలమలమాడ్చారు

కాలిఫోర్నియాలో దారుణం

కాలిఫోర్నియా, జనవరి 16: అమెరికాలోని కాలిఫోర్నియాలో కనీవిని ఎరుగని రాక్షసత్వం. తల్లితండ్రులే 13 మంది పిల్లలను, తమ సొంత ఇంట్లోనే బంధించి హింసించారు. తిండిపెట్టకుండా మలమలమాడ్చారు. బాధితులైనవారిలో రెండేండ్ల చిన్నారి నుంచి 29 ఏండ్ల యువతి వరకు ఉన్నారు. వీరిలో 17 ఏండ్ల అమ్మాయి తప్పించుకొని పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఈ దారుణం బయటపడింది. పెర్రిస్‌లో ఆ ఇంటికి వెళ్లిన పోలీసులు ఆ దృశ్యాలు చూసి షాకయ్యారు. కొంతమంది పిల్లలను చీకటి గదిలో మంచాలకు కట్టేసి ఉంచారు. వారి చుట్టూ బాగా మురికిపేరుకొపోయింది. ఆకలితో అలమటించినపోతున్న వారికి వెంటనే ఆహారం అందించి, చికిత్స కోసం దవాఖానలకు తరలించారు. వీరిని బంధించిన డేవిడ్ అలెస్‌టర్పిన్ (57), లూయిస్ అన్నాటర్పిన్ (49)ను ఆదివారం పోలీసులు అరెస్టుచేశారు. 2010 నుంచి వీరు పెర్రిస్‌లోని అదే ఇంట్లో నివసిస్తున్నట్టు అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి.

కొలంబియాలో సైనిక హెలికాప్టర్ కూలి ఏడుగురి మృతి

బొగోటా: దక్షిణ అమెరికా వాయువ్య కొలంబియాలో మంగళవారం అర్ధరాత్రి ఓ సైనిక హెలికాప్టర్ కూలి ఏడుగురు మృతిచెందారు. మొత్తం పదిమంది (నలుగురు సిబ్బంది కూడా ఉన్నారు)తో వెళ్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైనట్టు సైన్యం ఓ ప్రకటనలో తెలిపింది. దురదృష్టవశాత్తు హెలికాప్టర్‌లోని ఏడుగురు మృతిచెందారని, మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని సైనిక అధికారులు చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

నాలుగోవంతు విద్యార్థులు

మాతృభాషనూ చదువలేరు!

21శాతంమంది పిల్లలకు తమ రాష్ట్రమేదో తెలియదు.. 36శాతం మంది విద్యార్థులు.. దేశ రాజధాని అడిగితే చెప్పలేరు

14-16 ఏండ్ల గ్రామీణ విద్యార్థుల దుస్థితి ఇదీ.. విస్మయపరిచే విషయాల్ని వెల్లడించిన 'ఏఎస్ఈఆర్' సర్వే



న్యూఢిల్లీ, జనవరి 16:

చిన్న చిన్న లెక్కలను వాళ్లు చేయలేరు. దేశ రాజధాని ఏదని అడిగితే చెప్పలేరు. కనీసం మాతృభాషలోనైనా తప్పుల్లేకుండా చదువలేరు. గ్రామీణ భారతంలోని పిల్లలపై 'యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్' (ఏఎస్ఈఆర్) చేసిన సర్వేలో ఇలాంటి విస్తుపోయే విషయాలెన్నో వెల్లడయ్యాయి. 24 రాష్ట్రాల్లోని 1641 గ్రామాల్లో 14-16 ఏండ్ల మధ్యవయస్కులైన 30వేలమంది పిల్లలనుంచి సేకరించిన వివరాలతో ఈ నివేదికను రూపొందించారు. 35 సంస్థలకు చెందిన రెండువేలమంది ఈ సర్వే జరిపారు. నానాటికీ దిగజారుతున్న విద్యాప్రమాణాల దుస్థితిని ఈ నివేదిక బయటపెట్టింది.

ఒక వ్యక్తి రాత్రి 9:30 గంటలకు నిద్రపోయి ఉదయం 6:30 గంటలకు మేల్కొంటే ఆ వ్యక్తి ఎన్ని గంటలు నిద్రపోయాడు?, ఒక చొక్కా ధర రూ.300, పదిశాతం డిస్కౌంట్ ఇస్తే దాన్ని కొనేందుకు ఎంత డబ్బు కావాలి? ఇలాంటి ప్రశ్నలకూ 14-18 ఏండ్ల పిల్లల్లో సగానికి సగం మంది సమాధానం చెప్పలేకపోయారు. 57శాతం మంది విద్యార్థులు చిన్న కూడికను చేసేందుకు కూడా తంటాలు పడుతున్నారు. ప్రతీ నలుగురు విద్యార్థుల్లో ఒకరు మాతృభాషలో తప్పుల్లేకుండా చదువలేకపోతున్నారు. భారతదేశ పటాన్ని చూపిస్తే, 14శాతం మంది విద్యార్థులు దానిని గుర్తుపట్టలేకపోయారంటే గ్రామీణ చదువుల దుస్థితిని అర్థంచేసుకోవచ్చు. ఇక 36శాతం మంది విద్యార్థులకు మనదేశ రాజధాని ఏదో తెలియదు. ఏ రాష్ట్రంలో నివసిస్తున్నారో కూడా తెలియని వారు 21శాతం వరకూ ఉన్నారు. తాము భవిష్యత్‌లో అడుగుపెట్టాలనుకుంటున్న రంగాల్లో తమకు ఎలాంటి రోల్‌మోడల్ లేరని 40శాతంమంది యువత పేర్కొన్నది. రోజువారీ పనుల్లోనూ విద్యార్థులను పరిశీలించారు. నాలుగోవంతుమంది పిల్లలు చిల్లరను సరిగా లెక్కపెట్టలేకపోయారు. 40శాతం మంది గడియారంలో సమయాన్ని చెప్పలేకపోయారు. ఇక తూనికలతో బరువును కిలో గ్రాముల్లో లెక్కించడం కూడా 44శాతం మందికి సాధ్యంకాలేదు. మరి కొన్నేండ్లలో చదువు పూర్తిచేయనున్నవారు, కొన్నేండ్లలో వయోజనులుగా మారనున్నవారు.. ఇలాంటి దుస్థితిలో ఉండటం ఆందోళన కలిగించే అంశం.

ఏసీఈఆర్-2017 నివేదికను మంగళవారం ఢిల్లీలో విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థికసలహాదారు అరవింద్ సుబ్రమణ్యం, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి కేపీ కృష్ణన్ విడుదల చేశారు. 'ఈ సర్వే వాస్తవమైన ప్రాథమిక విషయాలను ఎన్నింటినో వెల్లడించింది. అసలు మన వ్యవస్థలో ఏం జరుగుతున్నది? మనం ఎక్కడున్నాం? ఏం సాధించాలి? అనే విషయాలను ఈ నివేదిక స్పష్టంగా చెబుతుంది' అని అరవింద్ సుబ్రమణ్యం అభిప్రాయపడ్డారు.

సర్వేలోని మరిన్ని అంశాలు

- 14 ఏండ్ల విద్యార్థుల్లో 53శాతంమంది మాత్రమే సాధారణ ఆంగ్లవాక్యాల్ని చదువగలుగుతున్నారు. 18 ఏండ్లవారిలో ఈ సంఖ్య 60శాతం వరకు ఉండగా, 79శాతం మంది ఆ వాక్యాల అర్థం చెబుతున్నారు.
- 8ఏండ్ల పాఠశాల విద్యను పూర్తిచేసినప్పటికీ 14-18 ఏండ్ల మధ్య వయస్కులు కనీసం పాఠాలను చదువలేకపోతున్నారు. చిన్న చిన్న లెక్కలూ చేయలేకపోతున్నారు.
- ఈ వయసులోని పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లను వాడుతున్నారు. 73శాతం మంది విద్యార్థులు వారంలో ఒక్కసారైనా మొబైల్‌ఫోన్ వాడుతున్నవారే. వయసుని బట్టి కూడా ఫోన్ వాడకం పెరుగుతున్నది. 14 ఏండ్లవారిలో 64శాతం మంది, 18ఏండ్ల వయసు వారిలో 81శాతం మంది కనీసం వారినికోసారి ఫోన్ వాడుతున్నారు.
- 14-18 ఏండ్ల వయసున్న ఈ పిల్లల్లో కంప్యూటర్ల, ఇంటర్నెట్ వాడకం చాలా తక్కువ. వారానికోసారి 28శాతం మంది ఇంటర్నెట్‌ను వాడుతుంటే, 26శాతం మంది కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నారు.

డిజిటల్ వినియోగంలో నిజామాబాద్ యువత టాప్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశవ్యాప్తంగా నిర్వహించిన ఏఎస్ఈఆర్ సర్వేలో డిజిటల్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా యువత ముందన్నట్టు వెల్లడైంది. నిజామాబాద్ జిల్లాలో 70.3 శాతం యువత డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్టు తేలింది. నిజామాబాద్ జిల్లాలో60 గ్రామాల్లో 945 కుటుంబాలకు చెందిన 1,035 మంది యువతపై సర్వే నిర్వహించారు. సర్వే నివేదిక ప్రకారం.. జిల్లాలో చదువడం వచ్చిన యువత 76 శాతం ఉండగా.. వారిలో బాలురు 73.4 శాతం, 78.2 శాతం బాలికలు ఉన్నట్టు సర్వేలో వెల్లడైంది. ఇది దేశ సగటుతో సమానంగా ఉండటం విశేషం. జిల్లాలో ఇంగ్లీష్ చదువడం తెలిసిన వారు 70.4 శాతం నమోదైంది. చదువడం, అర్థం చేసుకోవడంలో 57.6 శాతం యువత ఉన్నారు. ఆర్థిక సంబంధ లెక్కలు తెలిసిన వారు 67.7 శాతం ఉన్నారు. 96.2 శాతం భారతదేశ పటాన్ని గుర్తించగా.. 54.2 శాతం రాజధాని పేరు చెప్పారు.

దేశ సగటుకు దగ్గరగా నిజామాబాద్ జిల్లా

అసర్ నివేదిక ప్రకారం చదువడం నేర్చిన వారిలో దేశ సగటు 76.6 శాతం ఉండగా.. నిజామాబాద్ జిల్లాలో 76 శాతం ఉన్నది. ఇంగ్లీష్ చదువడంలో నిజామాబాద్ జిల్లా దేశసగటు కంటేపై స్థాయిలో ఉన్నది. డబ్బులు లెక్కపెట్టడం తెలిసిన వారిలో దేశ సగటు 75.7 శాతం ఉంటే నిజామాబాద్ జిల్లాలో 78.4 శాతంతో పైస్థాయిలో ఉన్నది.

భారతీయునిగా చనిపోవాలని ఉంది

80 ఏండ్ల వృద్ధుని ఆవేదన



రుద్రపూర్, జనవరి 16: భారత్-పాక్ విడిపోకముందు కరాచీకి వెళ్లి.. దశాబ్దాల కిందటే భారత్‌కు వచ్చినా నంద కిశోర్ అనే వృద్ధున్ని ప్రభుత్వం భారతీయునిగా గుర్తించడం లేదు. ప్రస్తుతం 80 ఏండ్ల వయసులో ఉన్న నంద కిశోర్.. తాను భారతీయునిగా చనిపోవాలని కోరుకుంటున్నానని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రపూర్ పట్టణ సమీపంలో ఉన్న నారాయణ్‌పూర్ గ్రామానికి చెందిన నంద కిశోర్.. భారత్-పాక్ విడిపోక ముందు (1946లో) 8 ఏండ్ల బాలునిగా ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న కరాచీకి వెళ్లాడు. పాకిస్థాన్‌లో నంద కిశోర్ యజమాని.. అతనికి హస్మత్ అలీగా పేరు మార్చారు. 19 ఏండ్ల తర్వాత (1965లో) నందకిశోర్ హస్మత్ అలీ పేరుతో పాకిస్థాన్ పాస్‌పోర్ట్‌పై భారత్‌లోని తన స్వగ్రామానికి చేరుకున్నారు. 1974-1998 వరకు ఆయన వీసాను ఏడాది చొప్పున పొడిగించుకుంటూ వచ్చారు. 2000 సంవత్సరంలో మానవతా దృక్పథంతో ఆయనను వెనుకకు పంపే ప్రక్రియను నిలిపేశారు. 'ఎన్నో ఏండ్ల నుంచీ ఇక్కడే ఉంటున్నా. భారతీయునిగా చనిపోవాలనేదే నా ఆకాంక్ష' అని నందకిశోర్ తెలిపారు.

సన్యాసిగా మారనున్న ఐఐటీ ఇంజినీర్



ముంబై, జనవరి 16: దేవుడిని నమ్మని వ్యక్తి 24 గంటలు భగవంతుడి సేవలో నిమగ్నమవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఐఐటీ బాంబేలో కెమికల్ ఇంజినీరింగ్ చదివిన సంకత్‌ప్రకాశ్(29) మంచి ఉద్యోగం చేస్తున్నాడు. భవిష్యత్‌లో ఇంకా మంచి స్థానాలకు ఎదుగాలని, అమెరికాలో పీజీ చేయాలని కలలు కన్నాడు. కానీ, ఓ స్నేహితుడి ద్వారా అతడి జీవితం మారిపోయింది. నాస్తికుడైన అతడు ఆధ్యాత్మికం వైపు మళ్లాడు. ఈనెల 22న ముంబైలో జరుగనున్న ఓ కార్యక్రమంలో అతడు జైనమత సన్యాసం పుచ్చుకోనున్నాడు. వాస్తవానికి సంకత్‌ప్రకాశ్ వైష్ణవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. అయితే ఐఐటీలో తన సీనియర్, జైనమత సన్యాసి అయిన భవిక్ షాతో స్నేహం అతడి జీవితాన్ని మార్చివేసింది. దీంతో సంకత్‌ప్రకాశ్ జైనమతం స్వీకరించాడు. అంతేగాక తన జీవితాన్ని జైనమత వ్యాప్తికి అంకితం చేయాలని నిర్ణయించుకున్నాడు. సంకత్‌ప్రకాశ్ మాట్లాడుతూ 'మొదట నేను నాస్తికుడిని. సీనియర్‌తో స్నేహం నా జీవితాన్నే మార్చేసింది. నా జీవితాన్ని జైనమతానికి అంకితం చేస్తున్నాను. జైనమత సన్యాసిగా మారబోతున్నా' అని తెలిపాడు.

